# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 6 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 16

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక బహుళ పాడ్యమి సా.4.51 వరకు, భరణి ఉ.8.40, వర్జ్యం రా.7.49 నుంచి 9.18 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## భారత్‌కు రష్యా బంపర్ ఆఫర్



6 లో

- శత్రు దేశాల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు..!
- "కెహెచ్ -69 స్టెల్త్ ఎయిర్-లాంచ్డ్ క్రూయిజ్" క్షిపణి టెక్నాలజీకి భారత్‌కు బదిలీ
- సుఖోయ్-30 ఎంకెఎల్ ఫైటర్ జెట్లలో ఉపయోగించేందుకు రష్యా అనుమతి

## భారత్‌కు సాయం చేస్తాం




6 లో

- చైనా కీలక ప్రకటన
- దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యంనె తగ్గించేలా సాయం
- ఎక్స్‌లో పోస్టు చేసిన భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి

### కాంగ్రెస్ అంటేనే కరెంట్...

# కరెంట్ అంటేనే కాంగ్రెస్

- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదన్న వారు ముట్టుకుంటే తెలుస్తుంది
- పరిగి నియోజకవర్గంలో వెయ్యి కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు
- రాష్ట్రంలో 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు
- తెలంగాణ రైజింగ్‌ను ఏ ప్రతిపక్షం ఆపలేదు
- విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వారానికి 3 రోజులు ప్రజా బాట
- గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయి
- పరిగిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2 లో

కాంగ్రెస్ అంటేనే కరెంటు అని, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదన్న వారు కరెంటుతో పాటు కాంగ్రెస్ ను ముట్టుకుంటే తెలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. బుధవారం పరిగి నియోజకవర్గం లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు 53 లక్షల కుటుంబాలకు అందజేస్తున్నామన్నారు. వికారాబాద్ జిల్లాలో 2 లక్షల 47 వేల 777 కుటుంబాలకు గాను నిరుపేదలైన 1 లక్ష 43 వేల 190 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు . ఒక్క పరిగి నియోజకవర్గంలోనే 44,500 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు అందిస్తున్నామన్నారు. వికారాబాద్ జిల్లాలో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును నిరుపేదలకు అందిస్తున్నామని దీనికి సంబంధించి 42 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ శాఖకు చెల్లిస్తుందన్నారు. ఈ విధంగా ప్రతి నెల గృహ జ్యోతి పథకం కోసం రాష్ట్ర నిరుపేద ప్రజల కోసం 2830 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని తెలిపారు. పరిగి నియోజకవర్గం లో 1000 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు.

### కిషన్ రెడ్డీ జూబ్లీహిల్స్‌లో

# డిపాజిట్ తెచ్చుకో

- బీజేపిలో బీఆర్ఎస్ విలీనం తథ్యం
- మైనార్టీలపై నా మాటలు వక్రీకరించారు
- నేను మొదటి నుంచి సెక్యులర్‌నే
- మైనార్టీలకు కాంగ్రెస్ అనేక అవకాశాలు ఇచ్చింది
- ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



2 లో

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం నాడు షేక్ పేట డివిజన్ పారా మౌంట్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి దమ్ముంటే జూబ్లీ హిల్స్ లో డిపాజిట్ తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. భారతీయ జనతా పార్టీలో బీఆర్ యస్ ను విలీనం చేయడానికి కేసీఆర్ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో అసలు బీజేపీ నే లేదన్నారు. నేను మొదటినుంచి సెక్యులర్ నే. కాంగ్రెస్ అధికారం లో ఉన్నపుడు మైనార్టీ లకు అనేక అవకాశాలు కల్పించిందన్నారు. మైనార్టీ లకు కాంగ్రెస్ అనేక పెద్ద పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. రెహమత్ నగర్ లో నేను మాట్లాడిన మాటలను కొన్ని పార్టీలు వక్రీకరించాయన్నారు.

### అంతర్జాతీయ వేదికపై

# మంత్రి సీతక్క

- ప్రతికూలతల నుండి మహిళా సాధికారత వైపు అంశంపై గ్లోబల్ వేదికను ఆకట్టుకున్న సీతక్క ప్రసంగం
- ప్రతిష్ఠాత్మక వివిజిఎఫ్ గ్లోబల్ సమ్మిట్'లో ప్రసంగించిన మంత్రి సీతక్క



2 లో

తెలంగాణ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అంతర్జాతీయ వేదికపై తెలంగాణ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు. నెదర్లాండ్స్‌లో జరిగిన మహిళా నాయకత్వ సదస్సు 'వైటల్ వాయిసెస్ గ్లోబల్ ఫెలోషిప్ (వివిజిఎఫ్) గ్లోబల్ సమ్మిట్' లో ఆమె "ప్రతికూలతల నుండి మహిళా సాధికారత వైపు అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. "ప్రతికూలతల నుండి సాధికారతవైపు దేశాలను మారుస్తున్న మహిళల శక్తి" అనే సీతక్క ప్రసంగం అక్కడి శ్రోతలందరినీ ఆకట్టుకుంది. తన చిన్ననాటి ఆదివాసీ బాలిక జీవితం నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన ప్రేరణాత్మక ప్రయాణాన్ని, ఆ మార్గంలో సమాజానికి అందించిన సేవలను, ప్రజాస్వామ్య పోరాటాలను, కరోనా కాలంలో చేసిన సహాయ కార్యక్రమాలను సీతక్క వివరించారు.

# భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు

### రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్

### ట్రిలియన్ డాలర్ల

# ఎగుమతి

- లక్ష్యానికి కీలకంగా ప్యాకేజింగ్ పరిశ్రమ
- నేడు ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్



2 లో

భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సీ.ఐ.ఐ. తెలంగాణా టి.జి.-ప్యాక్‌కాన్ 2025 విజన్ ఎడిషన్ నవంబర్ 6, 7 తేదీల్లో హైదరాబాద్ సోమజిగూడలోని పార్క్ హెటల్‌లో జరగనుంది. ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దూడిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఐఏఎస్‌తో కలిసి ప్రారంభించనున్నారు.

### అభివృద్ధి, సంక్షేమ

# పథకాలే అమలు

- ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డితోనే సాధ్యం
- జూబ్లీహిల్స్‌ఉప ఎన్నికలోనూ.. బీఆర్ఎస్‌కు ప్రజలు మరోసారి బుద్ది చెప్పుతారు
- బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మె పరిస్థితి లేదు
- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి



2 లో

ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించిన జూపల్లి... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఫ్రీ బస్సు హామీ అంటే గెలుపు పక్కా!

# ప్రభుత్వం విఫలం

- నూతన విద్యా విధానం అంటే కాలేజీలు బందా..?
- ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- కాలేజీల సమ్మెకు పూర్తి మద్దతు..కాలయాపనకే కమిటీ
- సమస్య పరిష్కారానికి అఖిలపక్షం ఏర్పాటు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



2 లో

తెలంగాణలో నూతన విద్యా విధానం తీసుకువస్తామని, చదువుకు పెద్దపీఠ వేస్తామన్న ప్రభుత్వం..కాలేజీలు బంద్ అయినా..ఎందుకు స్పందించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఫీజు రీయంబర్స్ మెంటు బకాయిలు చెల్లించాలని గత మూడు రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న కాలేజీల సమ్మెకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమస్య పరిష్కారంతో బడ్జెటు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైంది.

### తెలుగు రాష్ట్రాల్లోకి

## మరో జాతీయ పార్టీ



2 లో

- నేషనల్ పీపుల్స్ పార్టీ రెండు రాష్ట్రాల కో-ఆర్డినేటర్‌గా గవ్వల భరత్
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేమ్స్ సంగ్మా చేతుల మీదుగా నియామక పత్రం
- గిరిజనులకు 100 శాతం అక్షరాస్యతే లక్ష్యం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న గవ్వల భరత్ కుమార్

### ప్రమాదాలను నివారించే

# దిశగ చర్యలు

- రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేల ఆర్టీఏ మెంబర్స్‌కి శిక్షణ
- రవాణా శాఖ గౌరవాన్ని పెంచాలి
- ఆర్టీఏ మెంబర్స్‌కి యూనిసెఫ్ శిక్షణ కార్యక్రమంలో మంత్రి పొన్నం



2 లో

ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండడం మరణాల సంఖ్య కూడా రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా జరుగుతుండడంతో రవాణా శాఖ అప్రమత్తమైంది.. రవాణా శాఖ చేస్తున్న కార్యక్రమాలు రవాణా శాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ గ్రామీణ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించేలా యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ కి హెటల్ మెర్క్యూరీ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



"గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడమే."
- స్టీవ్ జాబ్స్



"ప్రతి కష్టం మధ్యలో అవకాశం ఉంటుంది."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"ఆనందం అనేది రెడీమేడ్ కాదు. అది మీ స్వంత చర్యల నుండి వస్తుంది."
- దలైలామా

# కాంగ్రెస్ అంటేనే కరెంట్... కరెంట్ అంటేనే కాంగ్రెస్

● కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదన్న వారు ముట్టుకుంటే తెలుస్తుంది ● పరిగి నియోజకవర్గంలో వెయ్యి కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు ● రాష్ట్రంలో 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ● తెలంగాణ రైజింగ్‌ను ఏ ప్రతిపక్షం ఆపలేదు ● విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వారానికి 3 రోజులు ప్రజాబాట ● గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయి ● పరిగిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 05) : కాంగ్రెస్ అంటేనే కరెంటు అని, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదన్న వారు కరెంటుతో పాటు కాంగ్రెస్ ను ముట్టుకుంటే తెలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. బుధవారం పరిగి నియోజకవర్గం లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు 53 లక్షల కుటుంబాలకు అందజేస్తున్నామన్నారు. వికారాబాద్ జిల్లాలో 2 లక్షల 47 వేల 777 కుటుంబాలకు గాను నిరుపేదలైన 1 లక్ష 43 వేల 190 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు . ఒక్క పరికి నియోజకవర్గంలోనే 44,500 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు అందిస్తున్నామన్నారు. వికారాబాద్ జిల్లాలో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును నిరుపేదలకు అందిస్తున్నామని దీనికి సంబంధించి 42 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ శాఖకు చెల్లిస్తుందన్నారు. ఈ విధంగా ప్రతి నెల గృహ జ్యోతి పథకం కోసం రాష్ట్ర నిరుపేద ప్రజల కోసం 2830 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని తెలిపారు. పరిగి నియోజకవర్గం లో 1000 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. వారికి నియోజకవర్గానికి 9 సబ్ స్టేషన్ లతోపాటు 33/11 కెవి, 400%ఎజ% సబ్ స్టేషన్ తో పాటు 220 కెవి సబ్ స్టేషన్ ను మంజూరు చేశామన్నారు పరిగి నియోజకవర్గం అభివృద్ధి కోసం రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నాడు అన్నారు. నా వెల్ ప్రాజెక్టుకు సంబంధించిన మూడు వేల కోట్ల సాధన కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, అయితే గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు పట్టించుకోలేదన్నారు. డిఫెన్స్ కు సంబంధించి 3000 కోట్లు రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో పరిగి నియోజకవర్గం లో పారిశ్రామిక రంగం అభివృద్ధి కోసం విద్యుత్తు సబ్ స్టేషన్ లు పెద్ద ఎత్తున మంజూరు చేశామని వాటికి భూమి పూజ కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆయా కుటుంబాలు అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మన్నెగూడ నుంచి బీజాపూర్ వరకు రోడ్డు మంజూరు అయిందని, అయితే గతం పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్జీటీ 2లో ఉన్న కేసును గత నెల 30న తొలగించడం కోసం కృషి చేయడం వల్ల నాలుగు లైన్ల రహదారి పనులు వడివడిగా నడుస్తున్నాయన్నారు. కొద్దిమంది ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ వల్ల పేదలకు నష్టం జరిగింది అని అంటున్నారని, పదేళ్లలో అప్పటి ప్రభుత్వం చేసిన పనుల గురించి చెబితే, ఏ ఒక్క పని కాలేదు అన్నది స్పష్టమవుతుందన్నారు. గత ప్రభుత్వ మూడెక రాల భూమి ఇంటికో ఉద్యోగం, బంగారు తెలంగాణ చేస్తామని చెప్పిందని అందులో ఒక్కటైనా అమలైందా అని ప్రశ్నించారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు కడతామని చెప్పి మోసం చేసిందని, కృష్ణ నదిపై ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని, గోదావరిపై లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు సంగతి ఏమైందో ప్రజలందరికి తెలుసు అన్నారు . యూపీఏ ప్రభుత్వ హయాంలో వంద రోజులు ఉపాధి పనులను మాత్రమే గత ప్రభుత్వం గ్రామాలలో చేపట్టినప్పుడు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు కొబ్బరికాయలు కొట్టి ఫోటోలు దిగారని, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు చేసే పనిని వాళ్ళు చేశారని ఎద్దేవా చేశారు.



**రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం....**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పి ఏ ఒక్క నిరుపేదకు ఇల్లు కట్టించి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసి ప్రతి ఇంటికి 5 లక్షల చొప్పున కేటాయించామని, రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను నిర్మిస్తున్నామన్నారు. ఈ విషయంపై ప్రతిపక్షాలకు తాను చాలెంజ్ విసురు తున్నానని ఏ నియోజకవర్గానికి వచ్చిన ఇండ్ల నిర్మాణం చూపిస్తానని తెలిపారు. 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 93 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షలతో ఈ ఆసుపత్రికి వెళ్లిన వైద్యం చేస్తున్నామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న అప్పటి ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించలేదని, రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులకు వయసు మీరిపోతున్న వారికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను కల్పించిందని, కొందరు గ్రూప్ 1 అడ్డుకోవాలని చూస్తే, కోర్టుకు వెళ్లి వారికి నియామక పత్రాలను అందజేశామన్నారు. తెలంగాణలో కేవలం సంక్షేమం కోసమే 1 ఒక లక్ష 600 వేల 310 కోట్ల ను ఖర్చు చేశామన్నారు. రైతు భరోసా, రుణమాఫీ బోనస్ సన్నబియ్యం తో పాటు అనేక సంక్షేమ పథకాల కోసం కోసం ఖర్చు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేశామని ఒక్కొక్క స్కూలు 25 ఎకరాలలో 200 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. వారికి నియోజకవర్గంలో కూడా 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు అయిందన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో చదువు ఉండేలా ప్రపంచంతో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విద్య ఉండబోతుందని చెప్పారు.

**విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట**

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు ప్రజాబాట నిర్వహించ బోతుందని తెలిపారు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులే ప్రజల వద్దకు వెళ్తారని అంబులెన్స్ లాగా ఒక వాహనం కూడా ఉంటుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచబోతున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ ను ఎవరు ఆపలేరని ఏ ఒక్క ప్రతిపక్షం కూడా ఆపలేదని స్పష్టం చేశారు. ప్రజలను మభ్య పెట్టే విధంగా కాంగ్రెస్ పాలన చేయదని , ప్రతిక్షణం ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని అన్నారు.

# కిషన్ రెడ్డి .. దమ్ముంటే జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ తెచ్చుకో

● బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యం ● మైనార్టీలపై నా మాటలు వక్రీకరించారు ● నేను మొదటినుంచి సెక్యులర్‌నే.. ● మైనార్టీలకు కాంగ్రెస్ అనేక అవకాశాలు ఇచ్చింది ● ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం నాడు షేక్ పేట డివిజన్ పారా మౌంట్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి దమ్ముంటే జూబ్లీ హిల్స్ లో డిపాజిట్ తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. భారతీయ జనతా పార్టీలో బీఆర్ యస్ ను విలీనం చేయడానికి కేసీఆర్ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో అసలు బీజేపీ నే లేదన్నారు. నేను మొదటినుంచి సెక్యులర్ నే. కాంగ్రెస్ అధికారం లో ఉన్నపుడు మైనార్టీ లకు అనేక అవకాశాలు కల్పించిందన్నారు.

మైనార్టీ లకు కాంగ్రెస్ అనేక పెద్ద పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. రెహమత్ నగర్ లో నేను మాట్లాడిన మాటలను కొన్ని పార్టీలు వక్రీకరించాయన్నారు. కాంగ్రెస్ అంటే ముస్లిం..ముస్లిం అంటే కాంగ్రెస్ అన్నది ఎవరిని అడిగినా చెబుతారన్నారు. కొడంగల్ లో నేను మూడు సార్లు గెలవడానికి మైనార్టీ ల సహకారం ఎంతో ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీ లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామన్నారు. క్రీడాకారుడు మహ్మద్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్ రెడ్డి అడుగుతున్నాడని, కిషన్ రెడ్డి..ఎందుకు అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వొద్దో చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే నీకు ఏం ఇబ్బందని కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో నరేంద్ర మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒక్కటే నన్నారు. జూబ్లీ హిల్స్ లో కేసీఆర్, మోదీ ఒక వైపు..రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి మరో వైపు అని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ ప్రతి సారి కేంద్రం లో మోదీ కి మద్దతు ఇచ్చాడని , ఇలాంటి సన్నాసులతో ఎం ప్రయోజనం అన్నారు. జూబ్లీ హిల్స్ లో బీఆర్ ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. బీ ఆర్ ఎస్ ముస్లిం లను మోసం చేస్తుందని గుర్తు చేసుకోవాలన్నారు. ఇరిగేషన్ లో కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్ పైన సీబీఐ విచారణ అడిగితే మోడీ పట్టించుకోవడం లేదన్నారు. మరో వైపు ఈ - కార్ రేస్ కేసు లో కేటీఆర్ అరెస్ట్ కోసం గవర్నర్ అనుమతించడం లేదన్నారు. 2 నెలల నుంచి కాగితం గవర్నర్ దగ్గర ఉందంటే అర్థం చేసుకోవాలన్నారు. దేశం లో ఈడి, ఇన్కమ్ టాక్స్, సీబీఐ పేరు తో వేదిస్తున్న మోదీ కేసీఆర్,కేటిఆర్ విషయంలో మాత్రం పర్మిషన్ ఇవ్వడం లేదన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు

● రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేల ఆర్టీఏ మెంబెర్స్‌కి శిక్షణ
● రవాణా శాఖ గౌరవాన్ని పెంపొందించాలి ● ఆర్టీఏ మెంబెర్స్‌కి యూనిసెఫ్ శిక్షణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండడం మరణాల సంఖ్య కూడా రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా జరుగుతుండడంతో రవాణా శాఖ అప్రమత్తమైంది.. రవాణా శాఖ చేస్తున్న కార్యక్రమాలు రవాణా శాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ గ్రామీణ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించేలా యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ కి హోటల్ మెర్క్యూరీ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కర్నూలు బస్సు ప్రమాదం ,చేవెళ్ల బస్సు ప్రమాదాలు జరిగిన తీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి స్కూల్ లు కాలేజీలు ,విద్యా సంస్థల్లో రోడ్డు నిబంధనల పై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలి. కరపత్రాలు పంపిణీ చేయాలి. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలి. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని మరణాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారికి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలు చేస్తుందని వెల్లడించారు లక్షా 50 వేల రూపాయలు 8 రోజుల్లో చికిత్స కు అందిస్తారని సూచించారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీస్ రిపోర్ట్ ప్రకారం 10-19 సంవత్సరాల్లో మరణిస్తున్న వారు ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు కారణమని తెలిపారు .రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యూనిసెఫ్ మూడు దేశాల్లో అవగాహన కల్పించడానికి ఎంపిక చేయగా మన దేశం నుండి అహ్మదాబాద్ , ముంబై , హైదరాబాద్ పట్టణాలను ఎంపిక చేసినట్టు తెలిపారు.దేశంలో సగటున 1317 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ,దేశంలో 477 మరణాలు ప్రతి రోజూ సగటున రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారనీ పేర్కొన్నారు. ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలపై స్కూల్ లు , కాలేజీల్లో అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు బద్రత నిబంధనలు తెలవాలంటే విద్యార్థి దశ నుండి ప్రవర్తన ముఖ్యమైందని అందులో భాగంగా ఆక్టివ్, బ్లీడింగ్, కంట్రోల్ ప్రోగ్రాం అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ , ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ స్కూల్ , రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి హాజరైన రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ ( ఆర్టీఏ మెంబర్) పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యం
● జూబ్లీహిల్స్‌ఉప ఎన్నికలోనూ.. బీఆర్ఎస్‌కు ప్రజలు మరోసారి బుద్ది చెప్పుతారు ● బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారు ● బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
● జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించిన జూపల్లి... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎర్రగడ్డ డివిజన్ లో బోరబండలోని సాయిబాబా నగర్ లో బుధవారం నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వృద్దులను, మహిళలను అప్యాయంగా పలుకరిస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, కేటీఆర్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని, అడ్డగోలుగా రాష్ట్రాన్ని నిలువునా దోచుకుని బాకీ కార్డు పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబమే రౌడీ కుటుంబమని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తే.. పునీతులా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో ఉంటే రౌడీ షీటర్లు అంటారా అని నిలదీశారు. దోచుకున్న డబ్బుతో విచ్చలవిడిగా ఎ న్నికల్లో ఖర్చు చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా వ్యతిరేఖ బీఆర్ఎస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ వేదికపై తెలంగాణ స్ఫూర్తిని చాటిన మంత్రి సీతక్క

● ప్రతికూలతల నుండి మహిళా సాధికారత వైపు అంశంపై
గ్లోబల్ వేదికను ఆకట్టుకున్న సీతక్క ప్రసంగం ● ప్రతిష్ఠాత్మక వివిజిఐఫ్ గ్లోబల్ సమ్మిట్'లో ప్రసంగించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అంతర్జాతీయ వేదికపై తెలంగాణ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు. నెదర్లాండ్స్‌లో జరిగిన మహిళా నాయకత్వ సదస్సు 'వైటల్ వాయిసెస్ గ్లోబల్ ఫెలోషిప్ (వివిజిఐఫ్) గ్లోబల్ సమ్మిట్' లో ఆమె "ప్రతికూలతల నుండి మహిళా సాధికారత వైపు అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. "ప్రతికూలతల నుండి సాధికారతవైపు %-% దేశాలను మారుస్తున్న మహిళల శక్తి" అనే సీతక్క ప్రసంగం అక్కడి శ్రోతలందరినీ ఆకట్టుకుంది. తన చిన్ననాటి ఆదివాసీ బాలిక జీవితం నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన ప్రేరణాత్మక ప్రయాణాన్ని, ఆ మార్గంలో సమాజానికి అందించిన సేవలను, ప్రజాస్వామ్య పోరాటాలను, కరోనా కాలంలో చేసిన సహాయ కార్యక్రమాలను సీతక్క వివరించారు. పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ "నేను తెలంగాణలోని చిన్న ఆదివాసీ గిరిజన గ్రామంలో పుట్టాను. పేదరికం, అసమానతలు నా బాల్యాన్ని మలిచాయి. 16 ఏళ్ల వయసులో న్యాయం కోసం అడవుల్లోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరాను. కానీ అసలైన మార్పు తుపాకీతో కాదు, విద్య, అనుభూతి, సాధికారతతో సాధ్యమవుతుందని తెలుసుకున్నాను " అని తెలిపారు. తాను జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత తిరిగి విద్యను ప్రారంభించి, ఎం.ఏ., ఎల్.ఎల్.బి., ఎల్.ఎల్.ఎం., మరియు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్.డి పూర్తి చేసినట్లు చెప్పారు. "అడవుల నుండి ప్రజాస్వామ్య సభల వరకు నా ప్రయాణం సాక్ష్యం. ప్రజల కోసం ప్రజాస్వామ్యంలోనే నిజమైన విప్లవం ఉంటుంది," అన్నారు. సీతక్క తెలంగాణలో మహిళల సాధికారతపై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. "ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దుతున్నాం. మహిళలు క్యాంటీన్లు నడుపుతున్నారు, సోలార్ ప్లాంట్లు నిర్వహిస్తున్నారు, ఆర్టీసీకి బస్సులు అద్దె కు ఇస్తున్నారు, పెట్రోల్ బంకులు నడుపుతున్నారు. ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఉచిత ప్రయాణికులు ఇప్పుడు ఆర్టీసి అద్దె బస్సులకు యాజమానులుగా ఎదిగారు" అని ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు సాధించిన విజయాలను గ్లోబల్ వేదికపై ఆవిష్కరించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళల భాగస్వామ్యం 40 శాతం కాగా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అది 20 శాతం లోపే ఉందని తెలిపారు. స్థూల జాతి ఉత్పత్తిలో మహిళలకు భాగస్వామ్యం పెంచేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే సంకల్పంతో మా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి సంవత్సరం కనీసం రూ.25 వేల కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు మహిళా సంఘాలకు అందిస్తున్నాం," అని తెలిపారు.

'వడ్డీ లేని రుణాలు' పథకం కింద ఏటా రూ. వేయి కోట్ల కు పైగా మహిళా సంఘాలకు వడ్డీలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. 63 లక్షల మంది మహిళల సంఘటిత శక్తిగా "ఇందిరా మహిళా శక్తి" పనిచేస్తోందని, ప్రతి ఆడబిడ్డ ఆర్థికంగా స్వావలంబిగా మారడం తమ లక్ష్యమని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడుతూ, "ఆరోగ్యలక్ష్మి, బాలమృతం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లక్షలాది తల్లులు, పిల్లలకు పోషకాహారం అందిస్తున్నాం. అడవుల్లోని దూరప్రాంత గ్రామాల్లో కూడా డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేస్తున్నాం," అని వివరించారు. పర్యావరణ పరిరక్షణతోపాటు గిరిజనుల హక్కులను కాపాడడమే తెలంగాణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని సీతక్క పేర్కొన్నారు. సవాళ్లను అధిగమిస్తూ ములుగు అడవుల్లో కంటేయినర్లలో పాఠశాలు, వైద్య కేంద్రాలను నిర్వహిస్తున్న విషయాన్ని ప్రపంచ దేశాల ముందు ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల సాధికారత లక్ష్యంగా మారిందని ఆమె పేర్కొన్నారు. "ఆఫ్రికాలో కోడింగ్ నేర్చుకుంటున్న అమ్మాయి, లాటిన్ అమెరికాలో వ్యాపారం ప్రారంభించిన తల్లి, భారతదేశంలోని గిరిజన స్త్రీ... మన అందరికి ఒకే గమ్యం. మహిళ అభివృద్ధి చెందితే, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది. మహిళల సాధికారతే దేశ సాధికారత," అని ఆమె హితవు పలికారు."నా ప్రయాణం అడవుల నుండి గ్లోబల్ వేదికల వరకూ సాగింది. సాధికారత ఎవరో ఇస్తే కాదు. మనమే సాధించేది, పంచేది. ప్రపంచానికి మహిళల శక్తి చూపించాల్సిన సమయం వచ్చింది" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.మంత్రి సీతక్క ప్రసంగం సదస్సులో పాల్గొన్న అనేకమంది మహిళలకు ప్రేరణగా నిలిచింది. ఆమె ప్రసంగం ముగిసిన వెంటనే వేదిక మొత్తం చప్పట్లతో మారుమోగింది. చిత్తశుద్ధి, నిబద్ధత, పట్టుదలకి కృషిని జోడిస్తే ు ఎక్కడో ఆదివాసీ గిరిజన ప్రాంతంలో పుట్టిన సీతక్కలాంటి సాధారణ మహిళలు కూడా ప్రపంచ వేదికలపై తమ ముద్ర వేయగలరని చెప్పడానికి ఆమె విజయగాథ ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

ఈ అంతర్జాతీయ సదస్సులో పెరూ దేశపు మొట్టమొదటి మహిళ ప్రధాని బెట్రిజ్ మెరినో, వివిధ దేశాలకు చెందిన మహిళా ఎంపీలు, మహిళా ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఆయా దేశాల్లో నెలకొన్న పరిస్థితులు, మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, సాధించాల్సిన లక్ష్యాలపై తమ అనుభవాలను వివరించారు.

# ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా పి. సుదర్శన్ రెడ్డి

అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు, మంత్రులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా మాజీ ఎంఎల్ఏ పి. సుదర్శన్ రెడ్డి బుధవారం ఉదయం తెలంగాణ సచివాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి కి పలువురు మంత్రులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి ని సచివాలయంలోని వారి కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి, , పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి , కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ సహా పలువురు ప్రముఖులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యానికి కీలకంగా ప్యాకేజింగ్ పరిశ్రమ

నేడు ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సీ.ఐ.ఐ. తెలంగాణా టి.జి.-ప్యాక్‌కాన్ 2025 %-% విజన్ ఎడిషన్ నవంబర్ 6 , 7 తేదీల్లో హైదరాబాద్ సోమజిగూడ లోని పార్క్ హోటల్‌లో జరగనుంది. ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దూడిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా , రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఐఏఎస్ తో కలిసి ప్రారంభించనున్నారు. ఇది పరిశ్రమ, పాలసీ, మరియు అకాడమిక్ వర్గాల మధ్య అనుసంధానాన్ని పెంపొందిస్తూ ప్యాకేజింగ్ రంగంలోని ఇన్నోవేషన్ భారత ఆర్థిక వృద్ధి, ఎగుమతులు, సస్టైనబిలిటీ మరియు గ్లోబల్ పోటీదారిత్వాన్ని ఎలా వేగవంతం చేస్తుందో చర్చించడానికి రూపొందించిన రెండు రోజుల జాతీయ సదస్సుగా ఏర్పాటు కానుంది. "సమ్మిట్ ఫర్ ఎకనామిక్ గ్రోత్"గా స్థానపరచబడిన ఈ కార్యక్రమం ఇన్నోవేట్ యాక్సిలరేట్ ఎలివేట్ అనే మూడు స్థంభాలపై నిర్మించబడింది. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మూడు ప్రధాన రంగాలపై సదస్సు దృష్టి సారిస్తుంది ు ఆహారం వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న రంగంబీ ఔషధ జీవశాస్త్రాలు ఆర్థిక ప్రగతికి ప్రధాన ఇంజిన్‌బీ మరియు టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, సర్వీసులు, ఇన్నోవేషన్, విలువ సృష్టి, మరియు గ్లోబల్ పోటీ సామర్థ్యానికి ప్రేరణా శక్తులుగా నిలువనున్నాయి. ఈ సమ్మిట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న సి.ఎక్స్.ఓలు, పాలసీ మేకర్లు, ఎగుమతిదారులు, అకాడమిక్ నిపుణులు, మరియు ఇన్నోవేటర్లు పాల్గొననున్నారు. ప్యాకేజింగ్ రంగం ద్వారా భారత ఆర్థిక నాయకత్వాన్ని బలపరచడం, సస్టైనబుల్ మాన్యుఫ్యాక్చరింగ్‌ను సాధించడం, మరియు ఎగుమతులను పెంపొందించడం పై దృష్టి సారిస్తూ, విజనరీ లీడర్షిప్ టాక్స్, ఇన్నోవేషన్ షోకేసులు, మరియు వ్యూహాత్మక సెషన్లు జరుగుతాయి. భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి డా. విష్ణు వర్ధన్ రెడ్డి, ఐఎఫ్ఎస్‌బీ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల కమిషనరేట్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఐఎ ఏఎస్‌బీ భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్య సంయుక్త డైరెక్టర్ జనరల్ అక్షయ్ ఎస్.సి., ఐటీఎస్‌బీ సీడీఎస్‌సీఓ అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ డా. వినయ్ కుమార్ గుప్తాబీ తెలంగాణ లైఫ్‌సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ (మెడికల్ డివైసెస్ పాలసీ ఇన్వెస్ట్మెంట్స్) వేణుగోపాలరావు సంకినేనిబీ బ్రిటిష్ హై కమిషన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ పాల్గొంటున్నారు. ఇండస్ట్రీ వర్గాల నుండి కూడా ప్రముఖులు పాల్గొననున్నారు సీ.ఐ.ఐ. టి.జి.-ప్యాక్‌కాన్ 2025 చైర్మన్ ఎకోబ్లిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి ఏ.వి.పి.ఎస్.బీ సిలికెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మని ష్ జైన్‌బీ సీ.ఐ.ఐ. తెలంగాణ వైస్ చైర్మన్ రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎం. గౌతమ్ రెడ్డిబీ సీ.ఐ.ఐ. తెలంగాణ చైర్మన్ మరియు రాచమళ్ళు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.ఎస్. రెడ్డి ప్రధాన ప్రసంగించనున్నారు. "విజన్ ఎడిషన్" లో భాగంగా ప్యాక్‌కాన్ 2025 భారత్‌లోని ప్యాకేజింగ్ విలువశృంఖలాన్ని సర్క్యులర్ మరియు పోటీ తత్వం కలిగిన ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశగా దృష్టి సారిస్తుంది. ఇందులో డిజైన్, మెటీరియల్స్, మరియు టెక్నాలజీ ద్వారా సామర్థ్యం, సస్టైనబిలిటీ, మరియు ఎగుమతి సిద్ధతను ఎలా పెంపొందించవచ్చో ప్రదర్శించబడుతుంది. రెండు రోజుల ఈ ఈవెంట్‌లో ఇన్నోవేషన్ కార్నర్ మరియు పిచ్ అరినాలో ఆధునిక ప్యాకేజింగ్ టెక్నాలజీలు, సస్టైనబుల్ సొల్యూషన్లు మరియు స్టార్టప్ ఇన్నోవేషన్లు ప్రదర్శించబడతాయి. టి.జి.-ప్యాక్‌కాన్ 2025 %-% విజన్ ఎడిషన్ ప్యాకేజింగ్ మరియు తయారీ రంగాలకు ఒక మైలురాయి ఈవెంట్‌గా నిలవనుంది. భారత ఆర్థిక భవిష్యత్తును తీర్చిదిద్దే సహకారం మరియు ఇన్నోవేషన్‌కు ఇది వేదిక కానుంది.



"విజయం అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు: కొనసాగించాలనే ధైర్యమే ముఖ్యం."
- విన్స్టన్ చర్చిల్



"మీరు ఉన్నదానితో, మీరు ఉన్న చోట మీరు చేయగలిగినది చేయండి."
- థియోడర్ రూజ్‌వెల్ట్



"అది పూర్తయ్యే వరకు అది ఎల్లప్పుడూ అసాధ్యం అనిపిస్తుంది."
- నెల్సన్ మండేలా



# ప్రభుత్వం విఫలం

- నూతన విద్యా విధానం అంటే కాలేజీలు బందా..?
- ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- కాలేజీల సమ్మెకు పూర్తి మద్దతు..కాలయాపనకే కమిటీ
- సమస్య పరిష్కారానికి అఖిలపక్షం ఏర్పాటు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో నూతన విద్యా విధానం తీసుకువస్తామని, చదువుకు పెద్దపీట వేస్తామన్న ప్రభుత్వం..కాలేజీలు బంద్ అయినా..ఎందుకు స్పందించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఫీజు రీయంబర్స్ మెంటు బకాయిలు చెల్లించాలని గత మూడు రోజులుగా నిరవదికంగా సమ్మె చేస్తున్న కాలేజీల సమ్మెకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమస్య పరిష్కారంతో బడ్జెటు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. బడ్జెటు విడుదల చేయకుండా కాలయాపనకే కమిటి ఏర్పాటు చేసారని సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయకుండా కాలయాపన చేస్తూ బలహినవర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. బడ్జెటు విడుదల చేయకుండా సమస్యను పక్కదారి పట్టించడానికి విజిలెన్స్ దాడులు జరుపుతున్నారని విమర్శించారు. కాలేజిలు అవకతవకులకు పాల్పడితే %గాజదీ% ఇతర అనేక విచారణ సంస్థలు యున్నవి. అన్ని సంవత్సరాల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. అనేక కాలేజిలు అప్పుల పాలై మూసివేశారు.ఫీజుల బకాయిలు చెల్లిందాలని మొన్నటి నుంచి రాష్ట్రంలో 8వేల కాలేజీలు నిరవధికంగా మూసివేసి సమ్మె జరుగుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. బీసీలు ఎస్సీ, ఎస్టీ పేద వర్గాలు ఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఈ స్కీము అమలుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. బడ్జెటు లేకపోతే మూసి సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు. వీటికి ఎలా వస్తాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 24 నెలలు గడుస్తున్న 6 వేల కోట్లు ఫీజులు చెల్లించడానికి మనసు ఒప్పుకోవడం లేదు. గత రెండు సంవత్సరాల కాలంలో 2 లక్షల 50వేల కోట్లు అప్పులు తెచ్చారు. అలాగే ప్రభుత్వానికి పన్నులు ఇతర ఆదాయ రూపంలో 5 లక్షల కోట్లు వచ్చాయి. ఇంత బడ్జెట్ ఇచ్చిన 6వేల కోట్లు ఇవ్వడానికి మనసు ఒప్పడం లేదు. కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 6వేల కోట్ల నుంచి 7వేల కోట్ల వరకు కమిషన్లు తీసుకుని బడ్జెటు ఇచ్చారు. ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు. ఈ పీజ బకాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ పీజులు కట్టాలని కాలేజీ. విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన ఫీజులు లేక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తీసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా ఫీజులు రాక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విదేశా లకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు.

**అఖిల పక్షం ఏర్పాటు చేయండిః** ఫీజుల సమస్యలు చర్చించడానికి అఖిల పక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమస్య పై విస్తృతంగా చర్చ జరపాలి. ఈ స్కీము గొప్ప స్కీము దీనివలన సమాజంలో పెద్ద మార్పు వచ్చింది. అందుకే బి.సి సంఘాలు, అఖిల పక్ష రాజకీయ పార్టీలతో చర్చలు జరపాలి. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో యుందని ఇతర స్కీములకు 2 లక్షల 50వేల కోట్ల అప్పు తెచ్చారు. ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిపై ప్రజలు సంతోషంగా ఉన్నారు..
- స్థానికుడు, విద్యావంతుడుకి జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు
- యూసుఫ్ గూడా డివిజన్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రచారం హోరెత్తుతోంది.మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ వైపు డోర్ టు డోర్ ప్రచారం చేస్తూనే సామాజిక వర్గాల సమావేశాలు నిర్వహిస్తున్నారు. స్థానికుడు విద్యావంతుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల సమావేశంలో పాల్గొన్నారు. క్రైస్తవులు ముందు నుండి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వస్తున్నారని నవీన్ యాదవ్ విజయంలో క్రైస్తవులు కీలక పాత్ర పోషిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజా పాలన ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సన్న బియ్యం పథకం అమలు చేస్తుంది. శ్రీ కృష్ణ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పిల్లి పద్మ అంజనేయులు యాదవ్ నివాసంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు. ప్రభుత్వం నుండి అందిస్తున్న సన్న బియ్యం వస్తున్నాయా గతంలో ఉన్న దానికి ప్రస్తుతం ఇస్తున్న దానికి ఎలా ఉన్నాయని లబ్ధిదారులతో మాట్లాడారు. గతంలో రేషన్ ద్వారా వచ్చే బియ్యం తినలేకుండా ఉండేవని.. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం చాలా బాగుంటున్నాయని పిల్లి పద్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తాము చాలా సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నామని ప్రభుత్వం రాగానే రేషన్ కార్డు మంజూరు చేసినందుకు సంతోషాన్ని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని నగరంలో ఇప్పటి వరకు 55 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని,నగరంలో కూడా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ మహిళలు ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రత్యేక పథకాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం యూసుఫ్ గూడ డివిజన్ లో వెంకటగిరి వాటర్ ట్యాంక్ నుంచి, కృష్ణ నగర్ బి - బ్లాక్ , యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ ,ఇతర కాలనీల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. హోటల్ లో పని చేసే వారు ,వ్యాపారస్తులు , చికెన్ సెంటర్ల తదితర వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. ప్రతి బూత్ లో స్థానిక నాయకులతో డివిజన్ ఇంచార్జి లుగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి, జయవీర్ రెడ్డి, ఈర్లపల్లి శంకరయ్య,శివసేన రెడ్డి ,బెల్లయ్య నాయక్,గిరిధర్ రెడ్డి,ఎంపీ కడియం కావ్య లతో సమన్వయం చేసుకుంటూ యూసుఫ్ గూడా నుండి నవీన్ యాదవ్ కు భారీ మెజారిటీ వచ్చేలా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు పోతున్నారు.

## కుల భోజనాలుగా వన భోజనాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం వనభోజనాలు కులభోజనాలుగా మారాయని తెలుగు సారస్వత పరిషత్ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు కేసిరాజు రాంప్రసాద్ అన్నారు. గీతా ఫౌండేషన్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వశిష్యంపై బుధవారం రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కవి సమ్మేళనం సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి రామకృష్ణ చంద్రమౌళి సభాధ్యక్షుగా వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్, తెలంగాణ విభాగం జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు విశ్వనాధ్ రాజు కలిదిండి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డాక్టర్ ఓలేటి పార్వతీశం దూరదర్శన్ మాజీ డైరెక్టర్, డాక్టర్ బాలా చారి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి, ప్రముఖ సామాజికవేత్త నక్క శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ కవి గంటా మనోహర్ రెడ్డి, ఈ కార్యక్రమం అతిథులుగా హాజరు కాగా ఈ కార్యక్రమాన్ని " బడే సాబ్" నిర్వహించారు. డాక్టర్ రాధా కుసుమ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా కేశిరాజు రాంప్రసాద్ మరియు ఇతర అతిథులు మాట్లాడుతూ కార్తీక్ మాసం యొక్క విశిష్టత, కార్తీక్ దామోదర వ్రతం యొక్క గొప్పతనం, జ్వాలా తోరణం యొక్క విశిష్టత, త్రిపుర పురాలను నాశనం చేసిన పరమేశ్వరుడు యొక్క కథని, విశిష్ట అద్వైతంలో కార్తిక మాస విశిష్టత, పెద్ద ఆళ్వార్లు కార్తీక్ మాసం లో భగవంతున్ని ఏ విధంగా ఆరాధించారు, కార్తీక మాసం యొక్క 30 రోజులు విశిష్టతని, గోవర్ధనగిరి కథని వనభోజనం యొక్క ప్రాధాన్యతని, ప్రస్తుత రోజుల్లో వనభోజనాలు ఏ విధంగా "కుల భోజనాలుగా" మారిపోయాయి అనే విషయాన్ని అతిథులు వివరించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న గంట మనోహర్ రెడ్డి గారు, పాలడుగు సరోజినీ దేవి, అంజనీ కుమార్, చంద్రప్రకాశ్ రెడ్డి, గజపల్లి సత్యనారాయణ స్వామి, గంట మనోహర్, నిశ్చల మొదలగు కవులకు కవి సమ్మేళన సందర్భంగా ప్రశంసా పత్రాలు, సత్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజ్ఞ రాజు, బడే సాబ్ నిర్వహించారు. ఎంతోమంది కవులు ఈ కార్యక్రమానికి హాజరై కార్తీక మాస విశిష్టతను తమ కవితల రూపంలో వివరించారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025. Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 28-11-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**SANGAREDDY DISTRICT-BEERAMGUDA:** 4431000768, 4431000833, 4431000864, 4431000918, 4431000919, 4431000936, 4431000946, 4431000952, 4431000959, 4431000970, 4431001000, 4431001001, 4431001007, 4431001017, 4431001022, 4431001046, 4431001120, 4431001147. **NARAYANKHED:** 3958000174, 3958000184, 3958000301, 3958000356, 3958000462, 3958000499, 3958000507, 3958000529, 3958000543, 3958000556, 3958000560, 3958000568, 3958000582, 3958000596, 3958000598, 3958000642, 3958000676, 3958000684, 3958000685, 3958000687, 3958000737, 3958000817, 3958000866, 3958000924, 3958000925, 3958000938, 3958000997, 3958000998, 3958001061. **PATANCHERU:** 0849000090, 0849000317, 0849000342, 0849000391, 0849000505, 0849000541, 0849000542, 0849000551, 0849000556, 0849000562, 0849000602, 0849000645, 0849000662, 0849000691, 0849000709, 0849000716, 0849000744, 0849000762, 0849000835, 0849000837, 0849000870, 0849000885, 0849000889, 0849000893, 0849000924, 0849000952, 0849000978, 0849000983, 0849000986, 0849000992, 0849000993, 0849000996, 0849001000, 0849001042, 0849001044, 0849001057, 0849001124, 0849001155, 0849001173, 0849001175, 0849001183, 0849001190, 0849001195, 0849001200, 0849001202, 0849001205, 0849001240, 0849001252, 0849001290, 0849001297, 0849001324, 0849001357, GL/PTRU/119, GL/PTRU/183, GL/PTRU/240. **RAMACHANDRAPURAM-RRN COLONY(AP):** 2563001781, 2563002406, 2563002425, 2563002689, 2563002728, 2563002738, 2563002741, 2563002838, 2563002892, 2563002929, 2563002948, 2563002956, 2563002991, 2563003009, 2563003036, 2563003059, 2563003116, 2563003122, 2563003125, 2563003127, 2563003157, 2563003160, 2563003169, 2563003210, 2563003230, 2563003254, 2563003278, 2563003327, 2563003328, 2563003363, 2563003369, 2563003383, 2563003394, 2563003413, 2563003446, 2563003447, 2563003476, 2563003547. **RAMCHANDRAPURAM-ASHOK NAGAR:** 2945000438, 2945002210, 2945004552, 2945004834, 2945004939, 2945005037, 2945005046, 2945005073, 2945005225, 2945005228, 2945005338, 2945005382, 2945005416, 2945005430, 2945005431, 2945005471, 2945005478, 2945005508, 2945005514, 2945005520, 2945005530, 2945005546, 2945005564, 2945005582, 2945005623, 2945005649, 2945005780, 2945005787, 2945005842, 2945005873, 2945005918, 2945005948, 2945005985, 2945006013, 2945006014, 2945006021, 2945006028, 2945006046, 2945006048, 2945006071, 2945006095, 2945006097, 294503182. **SADASIVPET:** 2214000389, 2214000621, 2214000944, 2214001135, 2214001208, 2214001234, 2214001262, 2214001264, 2214001276, 2214001300, 2214001319, 2214001330, 2214001333, 2214001337, 2214001360, 2214001362, 2214001375, 2214001412, 2214001459, 2214001477, 2214001485, 2214001491, 2214001493, 2214001546, 2214001548, 2214001564, 2214001571, 2214001590, 2214001599, 2214001629, 2214001672, 2214001752, 2214001764, 2214001801, 2214001809. **SANGAREDDY:** 1623000088, 1623000125, 1623000182, 1623000185, 1623000237, 1623000413, 1623000446, 1623000449, 1623000473, 1623000496, 1623000497, 1623000508, 1623000529, 1623000535, 1623000543, 1623000565, 1623000566, 1623000567, 1623000573, 1623000574, 1623000586, 1623000612, 1623000617, 1623000650, 1623000665, 1623000685, 1623000722, 1623000723, 1623000724, 1623000743, 1623000744, 1623000758, 1623000761, 1623000777, 1623000842, 1623000853, 1623000864, 1623000866, 1623000873, 1623000922, 1623000942, 1623000978, 1623000981, 1623000987, 1623001004, 1623001010, 1623001047, 1623001065, 1623001138, 1623001158, 1623001162, 1623001193, 1623001201, 162303936, 162304120, 162304140. **ZAHEERABAD:** 2022000324, 2022000439, 2022000451, 2022000458, 2022000490, 2022000508, 2022000509, 2022000518, 2022000540, 2022000550, 2022000558, 2022000570, 2022000574, 2022000626, 2022000647, 2022000691, 2022000692, 2022000694, 2022000717, 2022000752, 2022000768, 2022000785, 2022000801, 2022000802, 2022000804, 2022000805, 2022000822, 2022000828, 2022000840, 2022000899, 2022000915, 2022001039, 2022001134, 2022001151, 2022001165.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 10-12-2025 ఉ.10.00 గం.లకు **BEERAMGUDA:** First Floor, Door No. 14-55/1/13, Plot No. 13opp. Navya Homes Road, Sairam Nagarameenpur, Sangareddy, Telangana-502032 లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**



**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025. Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 29-11-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**NALGONDA DISTRICT-CHITYAL:** 1551000311, 1551000394, 1551000448, 1551000484, 1551000532, 1551000560, 1551000563, 1551000569, 1551000574, 1551000588, 1551000657. **DEVARAKONDA:** 1928000092, 1928000131, 1928000301, 1928000313, 1928000315, 1928000320, 1928000332, 1928000382, 1928000385, 1928000386, 1928000396, 1928000458, 1928000462, 1928000468, 1928000486, 1928000525, 192801294, 192801649. **MALL:** 4213000222, 4213000423, 4213000450, 4213000476, 4213000522, 4213000523, 4213000540, 4213000541, 4213000586, 4213000601, 4213000605, 4213000624, 4213000646, 4213000669, 4213000671, 4213000740. **MIRYALAGUDA-SAGAR ROAD:** 3251000250, 3251000377, 3251000448, 3251000449, 3251000474, 3251000477, 3251000502, 3251000512, 3251000547, 3251000556, 3251000588, 3251000597, 3251000630, 3251000722, 3251000752, 3251000760, 3251000763, 3251000772, 3251000785, 3251000847, 3251000875, 3251000901, 3251000933, 325102756, 325103130, 325103132. **MIRYALAGUDA:** 0663000169, 0663000276, 0663000326, 0663000327, 0663000352, 0663000353, 0663000543, 0663000554, 0663000579, 0663000588, 0663000598, 0663000599, 0663000612, 0663000615, 0663000660, 0663000709, 0663000711, 0663000719, 0663000720, 0663000730, 0663000761, 0663000782, 0663000802, 0663000845, 0663000937, 0663000944, 0663000952, 0663000965, 0663000978, 0663000983, 0663001001, 0663001003, 0663001010, 0663001017, 0663001025, 0663001031, 0663001034, 0663001114, 0663001135, 0663001143, 0663001148, 0663001187, 0663001200, 0663001211, 0663001299, 0663001300, 0663001301, 066303758, 066303919, 066303979, 066304147, 066304276. **NAKREKAL-NALGONDA:** 1608000510, 1608000664, 1608000708, 1608000743, 1608000791, 1608000979. **NARKETPALLY:** 1624003077, 1624003149, 1624003257, 1624003349, 1624003358, 1624003571, 1624003606, 1624003677, 1624003678, 1624003711, 1624003724, 1624003750, 1624003766, 1624003770, 1624003788, 1624003799, 1624003813, 1624003840, 1624003849, 1624003850, 1624003859, 1624003897, 1624003912, 1624003913, 1624003922, 1624003968, 1624003982, 1624003984, 1624003992, 1624003996, 1624004000, 1624004003, 1624004019, 1624004037, 1624004128, 1624004145, 1624004167, 1624004216, 1624004219, 1624004260, 1624004265, 1624004268, 1624004288. **NIDAMANNUR-NALGONDA:** 3787000160, 3787000240, 3787000336, 3787000380, 3787000396, 3787000411, 3787000420, 3787000426, 3787000456, 3787000484, 3787000506, 3787000509, 3787000517, 3787000523, 3787000524, 3787000551, 3787000552, 3787000564, 3787000566, 3787000586, 3787000591, 3787000614, 3787000615, 3787000662, 3787000666, 3787000685, 3787000688, 3787000706, 3787000729, 3787000752, 3787000759, 3787000786, 3787000841, 3787000873, 3787000900, 3787000906, 3787000907, 378702849, 378702981. **YELISHALA COLONY-NALGONDA:** 3809000190, 3809000232, 3809000256, 3809000264, 3809000269, 3809000275, 3809000282, 3809000298, 3809000318, 3809000320, 3809000323, 3809000337, 3809000382, 3809000393, 3809000412, 3809000427, 3809000429, 3809000488. **SURYAPET DISTRICT-HUZURNAGAR:** 3515000262, 3515000282, 3515000336, 3515000348, 3515000371, 3515000378, 3515000384, 3515000385, 3515000401, 3515000417, 3515000443, 3515000450, 3515000472, 3515000497, 3515000498, 3515000504, 3515000505, 3515000513, 3515000516, 3515000517, 3515000533, 3515000549, 3515000553, 3515000554, 3515000582, 3515000598, 3515000601, 3515000602, 3515000615, 3515000620, 3515000623, 3515000628, 3515000646, 3515000672, 3515000710, 3515000727, 3515000729, 3515000747, 3515000749, 3515000753, 3515000770, 3515000782, 351502493, 351502562. **KODAD:** 0444000359, 0444000366, 0444000368, 0444000445, 0444000454, 0444000483, 0444000544, 0444000557, 0444000574, 0444000589, 0444000619, 0444000670, 0444000684, 0444000685, 0444000700, 0444000707, 0444000723, 0444000751, 0444000763, 0444000776, 0444000782, 0444000799, 0444000860, 0444000869, 0444000878, 0444000881, 0444000883, 0444000897, 0444000970, 0444000972, 0444000984, 0444000988, 0444001029, 0444001035, 0444001042, 0444001075. **SURYAPET:** 0517000658, 0517000668, 0517000676, 0517000696, 0517000711, 0517000750, 0517000765, 0517000778, 0517000809, 0517000814, 0517000815, 0517000832, 0517000865, 0517000878, 0517000886, 0517000901, 0517000916, 0517000930, 0517000949, 0517000950, 0517000962, 0517000978, 0517001000, 0517001008, 0517001010, 0517001051, 0517001063, 0517001074, 0517001075, 0517001093, 0517001112, 0517001160, 0517001163, 0517001164, 0517001183, 0517001184, 0517001185. **TIRUMALAGIRI:** 4194001134, 4194001197, 4194001255, 4194001309, 4194001327, 4194001331, 4194001332, 4194001347, 4194001351, 4194001368, 4194001386, 4194001389, 4194001390, 4194001394, 4194001411, 4194001412, 4194001413, 4194001446, 4194001447, 4194001448, 4194001449, 4194001462, 4194001470, 4194001476, 4194001488, 4194001508, 4194001520, 4194001526, 4194001537, 4194001542. **YADADRI-BHUVANAGIRI DISTRICT-BHONGIR:** 1265000436, 1265000448, 1265000455, 1265000528, 1265000605, 1265000670, 1265000690, 126501316. **CHOUTUPPAL:** 1629000100, 1629000154, 1629000166, 1629000167, 1629000181, 1629000189, 1629000195, 1629000206, 1629000231, 1629000238, 1629000279, 1629000283, 1629000291, 1629000303, 1629000306, 1629000315, 1629000317, 1629000321, 1629000326, 1629000337, 1629000349, 1629000393, 1629000396, 1629000403, 1629000408, 1629000413, 1629000418, 1629000419. **MOTHKUR:** 4004000215, 4004000295, 4004000296, 4004000320, 4004000333, 4004000334, 4004000339, 4004000389, 4004000390, 4004000405, 4004000409, 4004000434, 4004000442, 4004000446, 4004000517. **POCHAMPALLY:** 4207000123, 4207000138, 4207000228, 4207000287.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 11-12-2025 ఉ.10.00 గం.లకు **MIRYALAGUDA-SAGAR ROAD:** First Floor, Laxminarasimha Bulding, 19-811/2, Hanumanpet, Sagar Road, Opposite Karur Vysya Bank, Miryalaguda, Telangana - 508207. **TIRUMALAGIRI:** First Floor, H.No 7-193.Sy.No 467, Padmareddy Complex, Tirumalagiri Panchayat, And Mandal, Tirumalagiri Post Suryapet District, Telangana State -508223, **POCHAMPALLY:** First Floor, No. 3-190, Door No 3-190 Laxman Nagar Colony, Pochampally, Opposite Sbi, Pochampally Village And Mandal, Dist.Yadadri Bhuvanagiri, Telangana, Pin-508284. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**



**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025. Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారునగలపైరుణంతీసుకున్నవారందరికీఈనోటీసుమూలంగాతెలియజేయునదిఏమనగాతాకట్టుపెట్టిననగలువిడిపించుకునేగడువుముగిసినందువలనమరియుపలుసార్లునోటీసులుపంపబడినావిడిపించుకోనందువలనతాకట్టుపెట్టబడినఆభరణాలు 27-11-2025 మరియు 28-11-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 27-11-2025-HYDERABAD DISTRICT-AFZALGUNJ-GOWLIGUDA CHAMAN ROAD:** 2801001045, 2801001289, 2801001322, 2801001323, 2801001380, 2801001538, 2801001540, 2801001561, 2801001562, 2801001571, 2801001613, 2801001626, 2801001650, 2801001673, 2801001792. **AMBERPET:** 0853000279, 0853000339, 0853000381, 0853000463, 0853000568, 0853000575, 0853000584, 0853000590, 0853000665, 0853000688, 0853000702, 0853000703, 0853000741, 0853000742, 0853000757, 0853000795, 0853000810, 0853000824, 0853000893, 0853000927, 0853000931, 0853000952, 0853000969, 0853000992, 0853001011, 0853001025, 0853001047, 0853001077, 0853001095, 0853001109, 0853001120, 0853001124, 0853001140. **CHAITANYAPURI-HYDERABAD:** 2959001493, 2959001818, 2959001865, 2959001874, 2959001911, 2959001965, 2959001967, 2959001977, 2959001994, 2959002036, 2959002137, 2959002152, 2959002154, 2959002170, 2959002172, 2959002215, 2959002236, 2959002246, 2959002305, 2959002329, 2959002341, 2959002370, 2959002412, 2959002491, 2959002492, 2959002496, 2959002511, 2959002533, 2959002735. **GUDIMALKAPUR-HYDERABAD:** 3370000805, 3370001064, 3370001172, 3370001198, 3370001455, 3370001470, 3370001619, 3370001692, 3370001693, 3370001705, 3370001729, 3370001748, 3370001762, 3370001769, 3370001770, 3370001772, 3370001779, 3370001783, 3370001793, 3370001809, 3370001816, 3370001827, 3370001849, 3370001917, 3370001959, 3370001960, 3370001996, 3370002037, 3370002050, 3370002075, 3370002076, 3370002081, 3370002088, 3370002120, 3370002139, 3370002154, 3370002156, 3370002172, 3370002197, 3370002226, 3370002232, 3370002245, 3370002255, 3370002276, 3370002334, 3370002373, 3370002421, 3370002434, 3370002438, 3370002449, 3370002499, 3370002507, 3370002520, 3370002526, 3370002544, 3370002560. **KARWAN-HYDERABAD:** 3616002673, 3616002819, 3616003170, 3616003360, 3616003379, 3616003434, 3616003449, 3616003469, 3616003545, 3616003551, 3616003556, 3616003644, 3616003705. **KAVADIGUDA-SECUNDERABAD:** 3338001123, 3338001145, 3338001216, 3338001234, 3338001264, 3338001330, 3338001347, 3338001358, 3338001364, 3338001372, 3338001401, 3338001414, 3338001429, 3338001435, 3338001440, 3338001450, 3338001487, 3338001495, 3338001512, 3338001579, 3338001585, 3338001617, 3338001651, 3338001652, 3338001658. **KISHANBAGH-HYDERABAD:** 3533001527, 3533002018, 3533002076, 3533002121, 3533002328, 3533002395, 3533002421, 3533002502. **LANGER HOUSE-HYDERABAD:** 1732001576, 1732001637, 1732001678, 1732001750, 1732001751, 1732001779, 1732001780, 1732001822, 1732001878, 1732001892, 1732001909, 1732001937, 1732002010, 1732002015, 1732002032, 1732002066. **MALAKPET-MARKET YARD STREET:** 2263000082, 2263000142, 2263000176, 2263000237, 2263000239, 2263000266, 2263000362, 2263000376, 2263000438, 2263000479, 2263000533. **MEHDIPATNAM-CITY BUS STAND:** 2946000251, 2946000437, 2946000438, 2946000555, 2946000582, 2946000669, 2946000728, 2946000730, 2946000762, 2946000770, 2946000781, 2946000792, 2946000796, 2946000806, 2946000852, 2946000853, [illegible] 1430005194, 1430005260, 1430005281, 1430005291, 1430005295, 1430005333, 1430005375, 1430005383, 1430005393, 1430005395, 1430005444, 1430005467, 1430005479, 1430005490, 1430005496, 1430005508, 1430005530, 1430005536, 1430005544, 1430005570, 1430005581, 1430005583, 1430005592, 1430005630, 1430005634, 1430005654, 1430005657, 1430005660, 1430005727, 1430005731, 1430005744, 1430005783, 1430005787, 1430005790, 1430005924, 1430005934, 1430005943, 1430005958, 1430005982, 1430006003. **SHALIBANDA-MAIN ROAD:** 3410000457, 3410000551, 3410000589, 3410000611, 3410000719, 3410000747, 3410000756, 3410000763, 3410000764, 3410000770, 3410000819, 3410000846, 3410000862, 3410000863, 3410000865, 3410000892, 3410000893, 3410000894, 3410000897, 3410000899, 3410000924, 3410000993, 3410001025, 3410001068, 3410001081, 3410001084, 3410001105, 3410001120, 3410001136, 341000140, 341001792. **SHIVAM ROAD(HYDERABAD):** 0532000065, 0532000083, 0532000324, 0532000326, 0532000384, 0532000459, 0532000482, 0532000490, 0532000500, 0532000517, 0532000526, 0532000539, 0532000567, 0532000580, 0532000590, 0532000606, 0532000616, 0532000635, 0532000682, 0532000727, 0532000728, 0532000729, 0532000736, 053201527. **SULTAN BAZAR-HYDERABAD:** 2185000172, 2185000174, 2185000178, 2185000262, 2185000265, 2185000271, 2185000281, 2185000296, 2185000330, 2185000356, 2185000357, 2185000358, 2185000379, 2185000384, 2185000387, 2185000405, 2185000434, 2185000453, 2185000460, 2185000461, 2185000474, 218500743, 218501138. **SYED ALI CHABUTRA-HYDERABAD:** 2971002597, 2971002599, 2971002602, 2971002617, 2971002623, 2971002653, 2971002727, 2971002764, 2971002889, 2971002935, 2971002936, 2971002948, 2971003051, 2971003108, 2971003165, 2971003206. **TILAKNAGAR:** 1906001490, 1906001516, 1906001628, 1906001847, 1906001899, 1906001907, 1906001909, 1906001946, 1906001972, 1906001977, 1906002021, 1906002065, 1906002103, 1906002125, 1906002139, 1906002146, 1906002154, 1906002161, 1906002169, 1906002171, 1906002201, 1906002210, 1906002211, 1906002227, 1906002244, 1906002246, 1906002277, 1906002291, 1906002305, 1906002307, 1906002308, 1906002310, 1906002315, 1906002333, 1906002379, 1906002383, 1906002419, 1906002423, 1906002428, 1906002430, 1906002432, 1906002433, 1906002436, 1906002438, 1906002439.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 09-12-2025 మరియు 10-12-2025 ఉ.10.00 గం.లకు **DILSUKHNAGER:** First Floor, Sai Towers , Hno:9-10, Sai Towers, Konark Theatre Road, Lalitha Nagar, Dilsukhnagar, Hyd, Telangana - 500060.. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించా లి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

## అరుదైన ఖనిజాల కోసం అరుదైన సంస్కరణలు!

అరుదైన భూ ఖనిజాల విషయంలో భారతదేశం ప్రస్తుతం చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉంది. సాంకేతికత , రక్షణ రంగాల అభివృద్ధికి ఈ 17 లోహ మూల కాలు అత్యంత కీలకం. ఆధునిక స్మార్ట్ఫోన్ల తయారీ నుంచి ఎలక్ట్రిక్ వాహ నాలు, క్షిపణి వ్యవస్థల దాకా వీటి అవసరం ఉంది. ప్రపంచ సరఫరాలో దాదాపు 90 శాతం వరకు చైనా నియంత్రణలో ఉండటం వల్ల, భారతదేశం తీవ్రమైన సరఫరా ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. మన దేశంలో ఈ ఖనిజ నిక్షేపాలు ఉన్నప్పటికీ, వాటిని తవ్వి, శుద్ధి చేసి, వాడే సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల, మన దేశీయ పరిశ్రమలు కీలకమైన ముడి పదార్థాల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ వ్యూహాత్మక లోహాల విషయంలో స్వయం సమృద్ధి సాధించడం అనేది భారతదేశ జాతీయ భద్రతకు మరియు ఆర్థికాభివృద్ధికి అత్యవసరం. భారత్లో ఈ ఖనిజాల నిక్షేపాలు ముఖ్యంగా మోనజైట్ ఇసుక రూపంలో ఉన్నాయి. అయినప్పటికీ, వీటిని ముడి పదార్థం నుండి ఉపయోగపడే లోహాలుగా మార్చే శుద్ధి సాంకేతికత మనకు అందుబాటులో లేదు. ఈ ప్రక్రియ చాలా ఖరీదైనది, క్లిష్టమైనది. దీనికి తోడు, శుద్ధి సమయంలో ఉత్పత్తి అయ్యే రేడియోధార్మిక వ్యర్థాలను నిర్వహించడం కూడా పెద్ద సవాలు. ఈ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం తక్షణమే కొన్ని కీలక సంస్కరణలు చేపట్టాలి. ప్రస్తుతం ఈ రంగంపై ప్రభుత్వ సంస్థల నియంత్రణ ఎక్కువగా ఉంది. ఆవిష్కరణలు మరియు పెట్టుబడులు రావాలంటే, ప్రైవేట్ రంగానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. ఈ ఖనిజాల శుద్ధి మరియు తవ్వకం చేపట్టే కంపెనీలకు పన్ను రాయితీలు మరియు ఆర్థిక ప్రోత్సాహకాలను భారీగా అందించాలి. ఈ రంగంలో నిపుణులైన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు దేశం విడిచి వెళ్లకుండా వారిని ప్రోత్సహించాలి. వారికి ప్రాజెక్టులలో నిర్ణయాధికారం ఇవ్వాలి. అలాగే, ముడి ఖనిజాల ధరలను ప్రభుత్వం ఏకపక్షంగా కాకుండా, ప్రైవేట్ మరియు ప్రభుత్వ సంస్థలు చర్చించుకుని పరస్పర అంగీకారంతో నిర్ణయించే విధానాన్ని తీసుకురావాలి. ఆస్ట్రేలియా, చిలీ వంటి అరుదైన భూ ఖనిజ నిక్షేపాలు ఉన్న దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేయాలి. ఈ ఒప్పందాల ద్వారా ఆ దేశాల నుండి సాంకేతికతను పొందవచ్చు, లేదా ముడి పదార్థాల సరఫరాను సులభతరం చేసుకోవచ్చు. విదేశీ సంస్థలు భారతదేశంలో శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయడానికి సంయుక్త వెంచర్లను ప్రోత్సహించడం ద్వారా టెక్నాలజీ బదిలీ అవుతుంది. పాత ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీల నుండి ఈ ఖనిజాలను పునర్వినియోగం చేసే అత్యాధునిక సాంకేతికతపై పరిశోధన మరియు అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించాలి. ఈ సంస్కరణలను అమలు చేయడం ద్వారా, అరుదైన భూ ఖనిజాల సరఫరా గొలుసులో భారతదేశం తన స్థానాన్ని బలోపేతం చేసుకుని, టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధిని సాధించగలదు.

అరుదైన భూ ఖనిజాల విషయంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం వెతకడంలో, దాదాపు మూడు దశాబ్దాల క్రితం పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన 1991 ఆర్థిక సంస్కరణలను మనం గుర్తు చేసుకోవాలి. ఆ సమయంలో దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటి, అప్పులు తీర్చలేని పరిస్థితి వచ్చింది. ఈ క్లిష్ట సమయంలోనే నరసింహారావు మరియు మన్మోహన్ సింగ్ ధైర్యంగా కీలకమైన సంస్కరణలను అమలు చేశారు, వీటిని సరళంగా ఎల్ పి జి (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) సంస్కరణలు అంటారు. లైసెన్స్ రాజ్ వ్యవస్థను పూర్తిగా తొలగించారు. పరిశ్రమలు పెట్టడానికి ప్రభుత్వ అనుమతులు (లైసెన్సులు) తప్పనిసరి కాదన్నారు. దీనివల్ల ప్రైవేట్ పెట్టుబడులు మరియు పోటీ పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం లేదా కొన్ని సంస్థలను పూర్తిగా ప్రైవేట్కు అప్పగించడం జరిగింది. దీనివల్ల సామర్థ్యం పెరిగింది. విదేశీ పెట్టుబడులకు, విదేశీ వాణిజ్యానికి ద్వారాలు తెరిచారు. దిగుమతి సుంకాలను తగ్గించారు, దీనివల్ల అంతర్జాతీయ పోటీ పెరిగి, దేశీయ పరిశ్రమలు నాణ్యతను మెరుగుపరచుకోవాల్సి వచ్చింది.

ఈ సంస్కరణల ఫలితంగానే భారతదేశం గత మూడు దశాబ్దాలుగా వేగవంతమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేయగలిగింది.

ప్రస్తుత ప్రపంచ అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుంటే, అరుదైన భూ ఖనిజాలు వంటి వ్యూహాత్మక రంగాలలో భారతదేశానికి 1991 నాటి తరహా ఆర్థిక సంస్కరణలు అత్యవసరం. 1991లో మన దేశం ఎదుర్కొన్నది ప్రధానంగా ఆర్థిక సంక్షోభం కాగా, ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న సవాళ్లు అంతకంటే భిన్నమైనవిబీ అవి భౌగోళిక రాజకీయ అనిశ్చితి మరియు సరఫరా గొలుసు ప్రమాదాలు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం, మధ్యప్రా చ్యంలో ఉద్రిక్తతలు వంటి యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ అనిశ్చితి కారణంగా, చమురు, గ్యాస్, ముఖ్యంగా అరుదైన భూ ఖనిజాలు వంటి కీలక వస్తువుల సరఫరా ఎప్పుడు ఆగిపోతుందో, వాటి ధరలు ఎప్పుడు పెరుగుతాయో తెలియడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ దేశం నుంచైనా సరఫరా గొలుసు తెగిపోతే, మన పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అంతేకాక, ప్రపంచంలోని అగ్ర దేశాలు తమ దేశీయ పరిశ్రమలను రక్షించుకోవడానికి టారిఫ్లు మరియు దిగుమతి సుంకాలను పెంచుతున్నాయి, దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం కష్టమై, అరుదైన భూ ఖనిజాల వంటి కీలక పదార్థాల ధరలు పెరిగిపోతున్నాయి. మరో ముఖ్యమైన ప్రమాదం ఏమిటంటే, చైనా వంటి దేశాలు అరుదైన భూ ఖనిజాలను వ్యూహాత్మక ఆయుధంగా వాడుతున్నాయి. ఒకవేళ ఏ దేశంతోనైనా ఉద్రిక్తతలు తలెత్తితే, ఈ ఖనిజాల ఎగుమతిని నిలిపివేసే ప్రమాదం ఉంది. 1991లో మన దేశం బయటి ప్రపంచానికి తలుపులు తెరిచింది. ఇప్పుడు, పైన పేర్కొన్న ఈ కీలక సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, అరుదైన భూ ఖనిజాలు వంటి వ్యూహాత్మక రంగాలలో మళ్లీ 1991 తరహా సంస్కరణలు చాలా అవసరం. అప్పటి సంస్కరణల తరహాలో, అరుదైన భూ ఖనిజాల తవ్వకం, శుద్ధి మరియు పరిశోధనలో ఉన్న ప్రభుత్వ ఏకస్వామ్యాన్ని పూర్తిగా తొలగించి, ప్రైవేట్ కంపెనీలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇవాలి. అప్పుడే ఈ రంగంలో పెట్టుబడులు, సాంకేతికత వేగంగా వస్తాయి. అరుదైన భూ ఖనిజాల తవ్వకం (మైనింగ్) మరియు శుద్ధి అనేది చాలా ఖరీదైనది, రిస్కో కూడుకున్నది , ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియ. అందుకే, ప్రైవేట్ కంపెనీలు ధైర్యంగా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాలంటే, ప్రభుత్వం ప్రత్యేకమైన ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాలి. ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకు ఉన్నట్లుగానే, అరుదైన భూ ఖనిజాల శుద్ధి మరియు వాటి ఆధారిత ఉత్పత్తుల తయారీకి ఒక ప్రత్యేకమైన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకాన్ని (పి ఎల్ ఐ )తీసుకురావాలి. ఈ పథకం ద్వారా, ఖనిజాలను శుద్ధి చేసి, అయస్కాంతాలు లేదా లోహ మిశ్రమాలు వంటి తుది ఉత్పత్తులను తయారుచేసే కంపెనీలకు, వారి అమ్మకాలపై కొంత శాతం ప్రోత్సాహకాన్ని నగదు రూపంలో అందించాలి. దీనివల్ల స్వదేశంలోనే శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు పెట్టుబడులు పెరుగుతాయి, తయారీ రంగం బలోపేతమవుతుంది. శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయడానికి భారీ మూలధనం అవసరం కాబట్టి, ప్రభుత్వం ప్రత్యేక మూలధన రాయితీలను ఇవ్వాలి. కర్మాగారాల కోసం భూమి కొనుగోలుపై రాయితీలు మరియు అత్యాధునిక శుద్ధి యంత్రాలు దిగుమతి చేసుకునేందుకు గాను 25% నుంచి 30% వరకు మూలధన సబ్సిడీ ఇవ్వాలి. అంతేకాక, ఈ ప్రాజెక్టుల కోసం తీసుకునే దీర్ఘకాలిక రుణాలపై వడ్డీ రేటును తగ్గించడానికి ప్రత్యేక వడ్డీ రాయితీ పథకాన్ని ప్రవేశపెట్టాలి. పెట్టుబడిదారులకు పన్నుల భారం తగ్గించడానికి, శుద్ధి కర్మాగారాలను స్థాపించిన మొదటి 5 నుంచి 7 సంవత్సరాల వరకు కార్పొరేట్ పన్ను నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలి, దీనినే పన్నుల సెలవు అని కూడా అంటారు. పనులు వేగంగా జరగడానికి, పర్యావరణ అనుమతులు, మైనింగ్ లైసెన్సు వంటి అన్ని ప్రభుత్వ అనుమతులు త్వరగా మంజూరు అయ్యేలా సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టం'ను ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ కంపెనీలకు మార్కెట్ రిస్కు తగ్గించడానికి, ప్రభుత్వ హామీ కొనుగోలు విధానాన్ని అమలు చేయాలి. భారత ప్రభుత్వానికి చెందిన రక్షణ, అంతరిక్ష పరిశోధన (ఇస్రో), అణు శక్తి వంటి వ్యూహాత్మక సంస్థలు ముందుగానే ప్రైవేట్ కంపెనీలతో దీర్ఘకాలిక ఖనిజాల కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఈ ఒప్పందాలు ప్రైవేట్ పెట్టుబడిదారులకు తమ ఉత్పత్తికి మార్కెట్ ఉంటుందనే ఆర్థిక భరోసా ఇస్తాయి. ఈ ప్రత్యేక ఆర్థిక ప్రోత్సాహకాల ద్వారా, అధిక రిస్క్ ఉన్న అరుదైన భూ ఖనిజాల రంగంలో ప్రైవేట్ మరియు విదేశీ పెట్టుబడులు సులభంగా ఆకర్షించబడతాయి, తద్వారా భారతదేశం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని స్వావలంబన సాధించగలుగుతుంది.



# కూలిపోతున్న అమెరికా కీర్తి సౌధం

- తాత్కాలికంగా ఊతమిచ్చిన విధానాలే గుదిబండలుగా మారిన వైనం
- భారీ పన్నుల కోతలు దేశ అప్పులను అమాంతం పెంచాయనటం నిస్సందేహం
- కళ్ల ముందు కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం వైపు పూర్తి స్థాయి పరుగులు
- ట్రంప్ విధిస్తున్న టారిఫ్ లు, ఉద్యోగాల తొలగింపులతో పతనం అంచున ఆర్థిక స్థితి
- నాటి కరోనా కష్టకాలంలో ఆర్థిక సంక్షోభం నెట్టుకొచ్చినా నేడు అందుకు భిన్నం

**తేజస్విని**
**హైదరాబాద్**

డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో అనుసరించిన విధానాలు అమెరికా ఆర్థిక వ్యవస్థకు తాత్కాలికంగా ఊతమిచ్చినప్పటికీ, దీర్ఘకాలికంగా మాత్రం దేశంపై తీవ్రమైన భారం మోపాయి. ముఖ్యంగా ఆయన తీసుకువచ్చిన 'బిగ్ అండ్ బ్యూటిఫుల్ బిల్లులు' మరియు భారీ పన్నుల కోతలు దేశ అప్పులను అమాంతం పెంచేశాయి. కార్పొరేట్ పన్నులను భారీగా తగ్గించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోయింది, కానీ అదే సమయంలో రక్షణ, సరిహద్దు భద్రత వంటి ప్రజాకర్షక కార్యక్రమాలపై ఖర్చు విపరీతంగా పెరిగింది. ఈ కారణంగా అమెరికా ఆర్థిక వ్యవస్థపై ద్రవ్య లోటు భారం పెరిగి, భవిష్యత్తులో స్థిరత్వం దెబ్బతినేలా ట్రంప్ కారణమయ్యారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విధానాల వల్ల దేశం 'కుప్పకూలిపోవడం' అనే స్థాయికి రాకపోయినా, అది తీవ్రమైన మాంద్యం అంచున ఉందని, పలు ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రస్తుతంఅమెరికాలోని రాష్ట్రాలు మరియు నగరాలు, టైటానిక్ నౌక కెప్టెన్ల మాదిరిగా, కళ్ల ముందు కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం వైపు పూర్తి వేగంతో దూసుకుపోతున్నాయి. అయినా కూడా, వాటిలో ఏ ఒక్కటి కూడా తమ గమ్యాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేవు. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' చట్టం, రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు, విద్యా సంస్థలు మరియు ఇతర సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని భారీగా తగ్గిస్తుందనే విషయం అందరికీ తెలిసి ఉన్నప్పటికీ, ఈ పెను మార్పులకు సిద్ధమవుతున్న వాతావరణం కనిపించడం లేదు. గతంలో వచ్చిన ఆర్థిక సంక్షోభాలైన 2002-03 మాంద్యం, 2007-09 మహా మాంద్యం లేదా 2020 నాటి కరోనా కారణంగా వచ్చిన ఆర్థిక సంక్షోభం వంటివి తాత్కాలికమైనవి, ఆ సమయంలో అదనపు ఖర్చులను తగ్గించడం ద్వారా అధికారులు నెట్టుకు రాగలిగారు. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది.

**అమెరికన్ సమాఖ్య నిర్మాణంపై తీవ్ర ప్రభావం:** మైనే నుంచి హవాయి వరకు ఉన్న రాష్ట్రాలలోనూ, అలాస్కాలోని నోమ్ నుంచి ఫ్లోరిడాలోని కీ వెస్ట్ వరకు ఉన్న నగరాలలోనూ ఏర్పడబోయే ఈ ఆర్థిక మరియు కార్యాచరణ సంక్షోభం, అమెరికన్ ప్రభుత్వం యొక్క స్వభావంలో వచ్చిన ఆకస్మిక, తీవ్రమైన మరియు శాశ్వత మార్పు వల్ల సంభవించింది. 1960ల నాటి 'గ్రేట్ సొసైటీ' కార్యక్రమాల తర్వాత, లేదా బహుశా 1930ల నాటి 'న్యూ డీల్' తర్వాత ఇంత పెద్ద స్థాయిలో సమాఖ్య (ఫెడరల్) నిర్మాణంలో మార్పు రావడం ఇదే మొదటిసారి. ఈసారి రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న ఆర్థిక మరియు కార్యక్రమాల సవాలు కేవలం అనవసరపు భారాన్ని తగ్గించుకోవడమే కాదుబీ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నం అవుతోంది. తమ రోజువారీ జీవితాలపై అత్యంత ప్రభావం చూపే రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ఎంత నాటకీయంగా మారబోతున్నాయో చాలా మంది అమెరికన్లు గ్రహించడం లేదు.

**మెడికేడ్ కోతలు, ఆదాయ నష్టం:** వన్ బిగ్ అండ్ బ్యూటిఫుల్ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే, అక్టోబర్ 1 నుంచే లోతైన కోతలను అమలు చేస్తుంది. అయితే ఇది రాష్ట్రాలు మరియు నగరాలను ముంచెత్తడానికి సిద్ధంగా ఉన్న ఆరు ప్రధాన పాలన మరియు ఆర్థిక మార్పులలో మొదటిది మాత్రమే. ఈ చట్టం మెడికేడ్ కార్యక్రమానికి కేటాయించిన నిధులను దాదాపు ఒక ట్రిలియన్ డాలర్ల మేర తగ్గిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోతలో దాదాపు సగం అంటే సుమారు %వి%900 బిలియన్ల భారాన్ని తమ సొంత బడ్జెట్ల నుంచి భర్తీ చేసుకోవాల్సి ఉంటుందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనా వేసింది.

ఆదాయం తగ్గుదల: ట్రంప్ యొక్క టారిఫ్లు, ఉద్యోగాల తొలగింపు మరియు కేంద్ర ప్రభుత్వ ఖర్చుల కోతలు ఇప్పటికే ఆర్థిక వ్యవస్థను మందగింపజేస్తున్న సంకేతాలు ఇస్తున్నాయి. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల రాబడి మరింతగా తగ్గుతుంది.

పన్ను నిర్వచనాల మార్పు: ఈ చట్టం కొంతమంది పన్ను చెల్లింపుదారుల కోసం "ఆదాయం" యొక్క ఫెడరల్ నిర్వచనాన్ని మార్చింది. దీనివల్ల తమ ఆదాయపు పన్ను కోడ్లను కేంద్ర నిర్వచనాలకు అనుసంధానించే చాలా రాష్ట్రాలలో రాబడి ఆటోమాటిక్గా తగ్గిపోతుంది. ఉదాహరణకు, అరిజోనా వంటి ఒక మోస్తరు రాష్ట్రంలో, కేవలం ఈ పన్ను నిర్వచనాల మార్పు వల్ల వచ్చే ఏడాది %వి%381 మిలియన్ల రాబడి నష్టం అంచనా వేశారు.

**ఫెడరల్ సేవలు వెనక్కి: బాధ్యతల సంక్షోభం బీ** ట్రంప్ పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం సుదీర్ఘకాల బాధ్యతల నుంచి వెనక్కి తగ్గుతోంది. ఉగ్రవాద బెదిరింపులకు సన్నద్ధమవడం, విపత్తు ప్రతిస్పందనను సమన్వయం చేయడం, పర్యావరణ సమస్యలు, ప్రజారోగ్యం మరియు అంటువ్యాధులు వంటి రాష్ట్ర మరియు నగర సరిహద్దులను దాటిన దేశవ్యాప్త సమస్యలకు బాధ్యత వహించడం మానేస్తోంది.

భారం: కేంద్రం వెనక్కి తగ్గడం వల్ల, రాష్ట్రాలు మరియు నగరాలు ఈ రంగాలలో నిధులను పెంచడమే కాకుండా, సిబ్బందిని నియమించడం, శిక్షణ ఇవ్వడం, కొత్త సౌకర్యాలు ఏర్పాటు చేయడం మరియు నిబంధనలను మార్చడం వంటి బాధ్యతలను స్వీకరించాలి. ఇది గత 50 నుండి 100 సంవత్సరాలుగా వారి ప్రధాన బాధ్యతగా లేని పనులు.

**నిధుల బెదిరింపులు:** ట్రంప్ పరిపాలన తన విధానాలకు అనుగుణంగా నడుచుకోని ఏ రాష్ట్రానికైనా, సంబంధం లేని ఇతర రంగాలలో కూడా నిధులను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఉదాహరణకు, కృత్రిమ మేధస్సు విషయంలో తమ సామాజిక విలువలను పాటించని రాష్ట్రాల నిధులను నిలిపివేస్తామని బెదిరించడం వంటివి, కేంద్ర సహాయంపై ఆధారపడే రాష్ట్రాలకు ఒక పెద్ద ప్రమాద ఘంటిక.

ఈ అన్ని అంశాలు దేశవ్యాప్తంగా ప్రభుత్వ బడ్జెట్లను కుప్పకూల్చుతున్నాయి. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఉగ్రవాద బెదిరింపులకు సన్నద్ధమవడం, విపత్తు ప్రతిస్పందనను సమన్వయం చేయడం, పర్యావరణ సమస్యలు, ప్రజారోగ్యం మరియు అంటువ్యాధులు వంటి రాష్ట్ర మరియు నగర సరిహద్దులను దాటిన దేశవ్యాప్త సమస్యలకు బాధ్యత వహించే సుదీర్ఘకాల బాధ్యతల నుంచి వాషింగ్టన్ (కేంద్ర ప్రభుత్వం) తప్పుకుంటోంది. విద్య మరియు శ్రామికశక్తి అభివృద్ధి వంటి ఇతర రంగాలలో కూడా ఇది జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా వెనక్కి తగ్గడం వల్ల, రాష్ట్రాలు, నగరాలు మరియు కౌంటీలు ఈ రంగాలలో నిధులను పెంచడమే కాకుండా, సిబ్బందిని నియమించడం, శిక్షణ ఇవ్వడం, కొత్త సౌకర్యాలు ఏర్పాటు చేయడం మరియు నిబంధనలను మార్చడం వంటి బాధ్యతలను స్వీకరించాలి. ఇవి గత 50 నుండి 100 సంవత్సరాలుగా వారి ప్రధాన బాధ్యతగా లేని పనులు. ఖర్చు సంగతి పక్కన పెడితే, కార్యాచరణ పరంగానే ఇది ఒక భారీ భారం.

కొంతమంది రాష్ట్రాలు కేంద్ర కోతలకు ప్రతిస్పందనగా ప్రత్యేక విపత్తు నిధులు లేదా విద్యా నిల్వలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు ప్రకటించినప్పటికీ, అవి చాలా తక్కువ. చాలా రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు రాబోయే ఈ భూకంపం లాంటి మార్పును గుర్తించడం లేదు లేదా గుర్తించడానికి ఇష్టపడటం లేదు. ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి, ప్రభుత్వాలు ఇప్పుడు తప్పకుండా చేయాల్సినవి చాలా ఉన్నాయి. **అవి:** విపత్తుప్రతిస్పందన లేదా విద్య నిధులు వంటి ప్రాధాన్యతల కోసం నిల్వ నిధులను పెంచడం, గతంలో కేంద్ర సంస్థలు నిర్వహిం చిన బాధ్యతలను చేపట్టడానికి సిబ్బందిని నియమించడం మరియు శిక్షణ ఇవ్వడం ద్వారా సామర్థ్యాన్ని పెంచుకోవడం. అన్నింటికంటే ముఖ్యంగా, సమగ్ర సామర్థ్య సమీక్షల ఆధారంగా వ్యూహాత్మక వ్యయ నియంత్రణ ద్వారా బడ్జెట్ బేస్లైన్ను తగ్గించు కోవాలి. సజీవంగా ఉండాలంటే, త్వరగా చర్య తీసుకోని వారు కేవలం రెస్క్యూ పడవల కోసం వేచి ఉండేవారుగా మిగిలిపోరు, ప్రమాదంలో చిక్కుకుపోతారు, దీనికి పౌరులు రాబోయే సంవత్సరాలలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

ఈ చట్టంతో పాటు ట్రంప్ చర్యల్లో అతిపెద్ద నష్టం కలిగించిన అంశం చైనాతో వాణిజ్య యుద్ధం. ఆయన 'అమెరికా ఫస్ట్' నినాదంతో చైనా, భారత్ సహా పలు దేశాలపై టారిఫ్లు (దిగుమతి సుంకాలు) పెంచారు. ఈ సుంకాలు అంతిమంగా అమెరికన్ వినియోగదారులు మరియు వ్యాపారాలపైనే భారం మోపాయి. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగింది. దీనివల్ల సాధారణ అమెరికన్ కుటుంబాలు ఏటా సగటున వేల డాలర్లు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. ఒకవైపు అమెరికా అప్పుల భారం పెరుగుతుంటే, మరోవైపు చైనా మాత్రం తమ భారీ తయారీ రంగం మరియు ఎగుమతుల బలం ఆధారంగా జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధిని స్థిరంగా కొనసాగించింది. ట్రంప్ అనుసరించిన వాణిజ్య యుద్ధం చైనా ఆర్థికాభివృద్ధిని అడ్డుకోలేకపోయింది, పైగా ప్రపంచ వాణిజ్య సంబంధాలలో అనిశ్చితిని సృష్టించింది, ఇది అమెరికా యొక్క ప్రపంచ నాయకత్వ స్థానాన్ని బలహీనపరిచింది. ట్రంప్ 'పన్ను కోతలు, ఉద్యోగాల చట్టం' తీసుకువచ్చినప్పటికీ, ద్రవ్యోల్బణం పెరగడం, వాణిజ్య యుద్ధం కారణంగా ముడి సరుకు ఖర్చులు పెరగడం వంటి కారణాల వల్ల ఉద్యోగ కల్పన ఆశించినంత వేగంగా జరగలేదని విమర్శకులు పేర్కొన్నారు. ట్రంప్ విధానాలు అమెరికన్లను తీవ్ర ఆర్థిక దుస్థితిలోకి నెట్టకపోయినా, వారి ఖర్చులను పెంచి, దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, అస్థిరతకు కారణమయ్యాయన్నది ప్రధాన విమర్శ.

కేంద్ర ప్రభుత్వం (ఫెడరల్) ఈ విధంగా తన బాధ్యతల నుండి వెనక్కి తగ్గి, రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని భారీగా తగ్గిస్తూ, పన్ను విధానాలలో మార్పులు కొనసాగిస్తే, అది అమెరికన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన మరియు శాశ్వత పర్యవసా నాలకు దారి తీస్తుంది. రాష్ట్రాలు మరియు నగరాలు అప్పటివరకు కేంద్రంపై ఆధారపడిన మెడికేడ్ (ఆరోగ్య సంరక్షణ), విద్య మరియు మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలకు నిధులు సమకూర్చడానికి తంటాలు పడాల్సి వస్తుంది. దీని ఫలితంగా, రాష్ట్రాలు తమ పౌరులపై అదనపు పన్నుల భారం మోపవలసి వస్తుంది, లేదా అత్యవసర సేవలను భారీగా తగ్గించుకోవలసి వస్తుంది. ముఖ్యంగా, విపత్తు ప్రతిస్పందన, ప్రజారోగ్యం మరియు అంటువ్యాధుల నియంత్రణ వంటి దేశవ్యాప్త సమస్యలకు కేంద్రం నుండి సహకారం అందకపోతే, అంటువ్యాధులు వ్యాపించడం, విపత్తుల నుండి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం వంటి సవాళ్లు పెరిగి, సామాజిక మరియు ఆర్థిక అస్థిరత ఏర్పడుతుంది. ఈ అనిశ్చిత వాతావరణం, దేశీయ మరియు విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తగ్గిస్తుంది, ఇది అమెరికా జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధి రేటును మరింతగా మందగింపజేస్తుంది. పర్యవసానంగా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా యొక్క అగ్ర నాయకత్వ స్థానం బలహీనపడుతుంది.

(మిగతా రేపటి సంచికలో)

# అప్పుడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి

- చేవెళ్ల బాధితులను పరామర్శించే టైం ఈ నేతలకు లేదా?
- సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కనీసం ఘటన స్థలానికి వెళ్ళని వైనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీల దృష్టి
- పరామర్శకు వెళ్లిన మాజీ మంత్రి సబితా, ఎమ్మెల్యే కాలే యాదయ్య లపై బాధితుల ఆగ్రహం



**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో 9391618181**

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలకులకు ప్రతిపక్ష పార్టీ నేతలకు ప్రజల ప్రాణాల కన్న మిన్న ఎన్నికల ప్రచారమే ప్రధానంగా మారింది. తెలంగాణ నుండి బీజాపూర్ హైవే హైదరాబాద్ కు 50 కిలోమీటర్ల దూరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి అక్కడికక్కడే 19 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రజా స్వామ్య దేశంలో ప్రాణాలు గాల్లో కలుస్తున్నా కనీసం ఖాతరు చేయని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడింది. చేవెళ్ల ప్రాంతంలో తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న కంకర టిప్పర్ అదుపుతప్పిన వేగంతో ఢీకొట్టడంతో అక్కడికక్కడే 19 మంది మృతి చెందారు. ఈ ప్రమాద ఘటనకు సీఎం, మాజీ సీఎం, కేంద్ర మంత్రులు, ప్రధాన రాజకీయ పార్టీల రాష్ట్రస్థాయి నేతలు కనీసం పర్యటించకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విలువ లేకుండా పోయిందని చర్చించుకోవడం విశేషం. ఈ బస్సు ప్రమాద ఘటనలో మరో 20 మందికి పైగా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాదుకు 50 కిలోమీటర్ల దూరంలోనే జరిగిన ఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లకు పరిపాలన కొనసాగిస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అయితే ప్రమాద ఘటన స్థలానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ స్థానిక జనం ఇక్కడి ప్రజాప్రతినిధుల మూలానే ఈ రోడ్డును విస్తరించలేదని జనం తిరగబడ్డారు. ఆ విషయం మీడియాలో తెలుసుకున్న సీఎం మాజీ సీఎం కేంద్ర మంత్రులు చేవెళ్ల సంఘటన స్థలానికి చేరుకోవడానికి ఇష్టపడలేదా జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో మాత్రం ఎవరికి వారు ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. చేవెళ్ల బస్సు ప్రమాదం బాధితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శిస్తారని మంగళవారం సాయంత్రం వరకు ఎదురు చూశారు. బస్సులో ప్రయాణించిన వారిలో ఎక్కువగా వికారాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. దీంతో ఆయన తప్పకుండా వస్తారని, బాధితులను ఓదార్చుతారని కాంగ్రెస్ నాయకులు కూడా ఊహించారు. సోమవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులను పరిశీలించి సమీక్షించారు. మంగళవారం నాడు ఇతర కార్యక్రమాలతో పాటు నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇక భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు కానీ ఇతర రాష్ట్ర స్థాయి నేతలు ఘటన స్థలానికి వెళ్లకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. భారత రాష్ట్ర సమితికి చెందిన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లాంటి నాయకులు సైతం చేవెళ్ల ఘటన స్థలానికి వెళ్లకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే చర్చించుకోవడం విశేషం. బస్సులో ప్రయాణించిన వారిలో ఎక్కువగా వికారాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. దీంతో ఆయన తప్పకుండా వస్తారని, బాధితులను ఓదార్చుతారని కాంగ్రెస్ నాయకులు కూడా ఊహించారు. సోమవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులను పరిశీలించి సమీక్షించారు. మంగళవారం నాడు ఇతర కార్యక్రమాలతో పాటు నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరొవైపు చేవెళ్ల బస్సు ప్రమాద స్థలి లో బాధిత కుటుంబాలను పరామర్శించేందు కు వెళ్లిన ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డికి నిరసన సెగ తగిలింది. రెండుసార్లు ఎంపీగా ఎన్నుకుంటే.. హైదరాబాద్-బీజాపూర్ హైవేను చేవెళ్ల వద్ద ఎందుకు విస్తరించలేకపోయారని నిలదీశారు. అది బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమంటూ కొండా విశ్వేశ్వర్రెడ్డి ఆరోపించారు. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యా రు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఎంపీగా ఉన్నారు కదా అని నిలదీశారు. కేసీఆర్ ప్రభు త్వం రెండో టర్మ్లో రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, నిధులు కేటాయిస్తే.. మర్రిచెట్లు కొట్టేయవద్దంటూ ఉద్యమించి, విస్తరణను అడ్డుకున్నది మీరే కదా అని ప్రశ్నించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం ఎందుకు నెడుతున్నారని నిలదీశారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, విశ్వేశ్వర్రెడ్డి నీళ్లు నమిలారు. వాస్తవంగా 2022లోనే రోడ్డు విస్తరణకు కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నిధులు కూడా కేటాయించింది. కానీ కేసీఆర్ ప్రభుత్వ ప్రణాళికలకు వ్య తిరేకంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. ఆనాడు రోడ్డు విస్తరణను అడ్డుకుని, ప్రభుత్వ చర్యలకు అడ్డంపడి, ఇప్పుడు ప్రమాదంపై మొసలి కన్నీరు కార్చడమేంటని విశ్వేశ్వర్రెడ్డిని నెటిజన్లు నిలదీస్తున్నారు. గతంలో కొండా చేసిన ట్వీట్లను గుర్తుచేస్తూ.. వాటిని పోస్ట్ చేస్తూ నిప్పులు చెరుగుతున్నారు. ఇదిలా ఉండగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వెళ్లే ఘాట్ రోడ్డు లో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు లోయలో పడి 65 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తరువాత అప్పటి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు బాధితులను పరామర్శించలేదని బీజేపీ మొదలు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. సోమవారం నాడు చేవెళ్ల లో జరిగిన బస్సు-టిప్పర్ యాక్సిడెంట్ లో 19 మంది ప్రయాణీకులు ప్రాణాలు విడిచారు. ప్రమాద ఘటన జరిగిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శిస్తారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆశించారు. మరునాడు అయినా రేవంత్ రెడ్డి బాధిత కుటుంబాలను ఓదార్చుతారని, రోడ్డు విస్తరణ పనులపై ప్రకటన చేస్తారని ఎదురు చూసి నిరాశపడ్డారు.

జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం ఘాట్ రోడ్డులో 2018 సెప్టెంబర్ 11వ తేదీన ఘోర బస్సు ప్రమాదం జరిగింది. దేవాలయం నుంచి ఘాట్ రోడ్డులో కిందికి వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి లోయలో పడింది. బస్సులో 108 మంది ప్రయాణీకులు ఉండగా, 65 మంది చనిపోయారు. దేశ చరిత్రలోనే బస్సు ప్రమాదాలలో ఒకటిగా నిలిచింది. సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో 2018 నవంబర్ లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా మాట్లాడుతూ, 65 మంది చనిపోతే పరామర్శించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సమయం లేదని విమర్శించారు. అక్కడెక్కడో పంజాబ్ లో రైతులు చనిపోతే చెక్కులు ఇస్తున్నారు, కొండగట్టులో భక్తులు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదని అప్పటి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పేదోళ్ల ఉసురు ఊరికే పోదని ఆయన దుమ్మెత్తిపోశారు. బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకుంటే కేసీఆర్ కు పాలాభిషేకం చేస్తానన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదం తరువాత అప్పటి మంత్రి టీ.హరీశ్ రావు ఎందుకు నోరు మెదపలేదని మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ఇటీవలే ప్రశ్నించారు. కేసీఆర్ కూడా ప్రమాదం జరిగిన ఘాట్ రోడ్డు వద్దకు ఎందుకు వెళ్లలేదని ఆయన నిలదీశారు. బస్సు ప్రమాదంలో మరణించిన 65 మంది కుటుంబాల సభ్యులను పరామర్శించేందుకు కేసీఆర్ ఎందుకు వెళ్లలేదని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కూడా ప్రశ్నించారు. ఇప్పటికైనా బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతటి విషాద ఘటనపై కేసీఆర్ స్పందించకపోగా ఇతర రాష్ట్రాలలో రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్నారనే విమర్శలను ఎదుర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి చేవెళ్లలో జరిగిన ప్రమాద సంఘటన 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ సంఘటన ప్రాంతానికి ముందుగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేరుకున్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేరుకొని బాధితులను పరామర్శించే ప్రయత్నం చేశారు. ఆ తదుపరి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో అదే ప్రాంతంలో ఉన్న స్థానికులు, ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఒకసారిగా ఆగ్రహానికి గురై ఈ ముగ్గురిని వి మూలంగానే ఈ రోడ్డు అభివృద్ధి చెందలేదు అని నిలదీశారు. వారి ముందు మీరు ఏం మాట్లాడలేకపోయినా అక్కడి నుండి జారుకునే ప్రయత్నం చేశారు కానీ ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఈ సంఘటన మీడియాలో కూడా రావడంతో ప్రమాద ఘటన స్థలానికి సీఎం, మాజీ సీఎం కేంద్ర మంత్రులు రాష్ట్ర స్థాయి నాయకులు ఎవరు కనీసం వెళ్లలేదు. కానీ జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో మాత్రం ఒకవైపు సీఎం మరోవైపు కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష ప్రధాన పార్టీ అయిన టిఆర్ఎస్ కు చెందిన మంత్రి కేటీఆర్ పాల్గొని ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకున్నారు. చేవెళ్ల ఘటనపై శాశ్వతంగా సమస్య పరిష్కారం చేస్తామని ఏ ఒక్క పెద్ద నాయకుడు మాట్లాడకపోవడం వారి స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని చెప్పవచ్చు.

అయితే దేశ రాజకీయాల్లో అధికారంలోకి ఎలా రావాలని ఉద్దేశంతోనే రాజకీయ పార్టీలు వ్యవహరిస్తుంటాయి. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రతిపక్షాలతో విమర్శలు ఎదుర్కొని ప్రజల ఆగ్రహానికి గురికావడం సర్వసాధారణం. ఐదేళ్ల వరకు తమ పదివి ఎట్లైనా ఉంటుందని ఉంటుందని అభివృద్ధి కోసం పనిచేసిన రాజకీయ పార్టీలు సైతం ఒక్కసారి అధికారాన్ని కోల్పోతే గత ప్రభుత్వాలు ఇచ్చిన ఫ్రీ పథకాలు అమలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బీజాపూర్ హైవే రోడ్డును విస్తరిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చు.

## బస్సుప్రమాదాలకు డ్రైవర్ కారకుడు

### మరి గుళ్ళలో తొక్కిసలాటలో ప్రమాదాలకు కారకుడు దేవుడు కాదా !!

ఈమధ్య గుళ్ళలో తొక్కిసలాటలుజరిగి ఎక్కువమందిచనిపోతున్నారు.ఎవరు బాధ్యత వహించాలి ?రైలుప్రమాదాలకు రైల్వేమంత్రిని భాద్యుడుగాచేస్తాము.హైదరాబాదులో ఆమధ్య సినిమాహాలులో తొక్కిసలాటలొ మొదటి ముద్దాయి నటుడు అర్జున్ అని అరెస్టు చెసారు. తమిళనాడులో కరూర్ లోజరిగిన తొక్కిసలాటలో దదాపు నలభైమందిచనిపోగా నటుడు విజయ్భాధ్యతవహించాలి అనికేసులుపెట్టారు. మొన్న కాశీబుగ్గలో తొమ్మిదిమంది చనిపోయారు .అంతకుముందు తిరపతిలో ఐదుగురు.కుంభమేళాలో గంగానదిలో ఎన్నోసవాలు కొట్టుకుపోయాయి.పదేళ్లక్రితం కేరళ అయ్యప్పగుడిదగ్గర తొక్కిసలాటలొ 105 మంది చనిపోయారు .ఇంకాచాలా గుల్లలోజరిగినవాటిని చెప్పుకోవచ్చు .ఈవిదంగా ఎదోకగుడిలో ప్రమాదాలుజరుగుతున్నై. కొన్నిప్రదేశాలకు పొతే పుణ్యంవస్తుందని , ఆప్రదేశం ఎంతోమహిమకలదని టీవి లలో యాంకర్లు , పూజారులతో గంటలు గంటలు చెప్పిస్తుంటారు...ఇక్కడ ఈప్రచారకులు బాధ్యతవహించాలి. అంతెందుకు పుష్కరాలలొ మునిగితే పుణ్యం అని సాక్షాత్తు దేశప్రధాని చెప్పాడు . ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ చెప్పారు . నిజమేనని నమ్మిన భక్తులు కోట్లమందివెళ్లారు. వందలలో చనిపోయారు . ఇక్కడ ప్రదాని , ఆదిత్యనాథ్ బాధ్యతవహించాలి. అలాగే శ్రావణశుక్రవారం , కార్తీకసోమవారం , సముద్రస్నానాలు ..ఏమిటీ వెర్రి ! అన్నిరోజులు అన్నిమాసాలు ఒకటికాదా !ప్రత్యేకతలుచెప్పి జనాన్ని మౌధ్యులుగా చేస్తున్నారు . ఈరకమైన మౌఢ్యాన్ని ప్రచారంచేసే ప్రవచన కారులే ఈభక్తి చావులకు కారణము.కాబట్టి ప్రభుత్వము ఇలాంటివారిమీద చర్యలుతీసుకుంటే ప్రమాదాలు కొంచం తగ్గుతయ్. చార్ధామ్ లాంటివాటిని గురించికూడా పెద్దగా ప్రచారం జరుగుతుంది. వాటినికూడా కంట్రోల్ చెయ్యాలి.

**నార్నెవెంకట సుబ్బయ్య, 92906 17819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి

మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## వమా గ్రూప్ ద్వితీయ త్రైమాసిక ఫలితాలు ప్రకటనం

నువమా సమూహం 30 సెప్టెంబర్ 2025 తేది వరకు రెండవ త్రైమాసికపు ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సంపూర్ణ గ్రూప్ ఆదాయం 772 కోట్ల రూపాయలుకు చేరింది, గత సంవత్సరం ఈ సమయంతో పోలిస్తే నాలుగు శాతం పెరుగుదల గమనించబడింది. వ్యయాలు 437 కోట్ల రూపాయలకు పెరిగి, మొత్తం నికర లాభం సుమారు 254 కోట్లుగా నిలిచింది.ధన సౌలభ్య నిర్వహణ విభాగాలు సమూహం వృద్ధికి ప్రధానంగా తోడ్పడ్డాయి. కస్టమర్లతో బలమైన సంబంధాలు, నెట్ ఫ్లోలు మరియు మరింత లోతైన సదుపాయాలు లాభపెట్టాయి. ఈ విభాగాల నుండి లాభం 27 శాతం పెరిగింది.నువమా వెల్త్ మేనేజ్మెంట్ విభాగం ఆదాయం 241 కోట్లుగా, పబ్లిక్ మార్కెట్ మరియు మేనేజ్డ్ ప్రోడక్ట్స్ నుండి 74 శాతం వృద్ధితో నికర లాభం 84 కోట్లుగా నమోదు చేసింది. హెచ్1 నెట్ ఫ్లోలు 4,680 కోట్లకు చేరాయి.నువమా ప్రైవేట్ విభాగం ఆదాయం 197 కోట్లుగా, 37 శాతం వృద్ధితో నిలిచింది. ఏ.ఆర్.ఆర్. సొమ్ము 50,000 కోట్ల మార్క్ ను దాటింది. నికర లాభం 66 కోట్లకు పెరిగింది. హెచ్1 నెట్ ఫ్లోలు 5,360 కోట్లుగా ఉన్నాయి.ఆస్తి నిర్వహణ విభాగం మేనేజ్మెంట్ ఫీజు 17 కోట్లుగా, 20 శాతం వృద్ధి గమనించింది. మొత్తం ఆస్తులు 11,878 కోట్లుగా, ఇందులో కమర్షియల్ రియల్ ఎస్టేట్ 127 శాతం పెరిగింది. మ్యూచువల్ ఫండ్ ఏర్పాటు కోసం ఆమోదం పొందింది.ఆస్తి సేవల మరియు పెట్టుబడి మార్కెట్లు కొత్త మౌలికంగా నిలిచాయి. ఆస్తి సేవల ఆదాయం 160 కోట్లుగా పెరిగింది, కానీ పెట్టుబడి మార్కెట్ ఆదాయం 28 శాతం తగ్గింది. మొత్తం కస్టమర్ ఆస్తులు 1,06,000 కోట్లుగా ఉన్నాయి. సమూహం వ్యూహాత్మకంగా స్థిరంగా కొనసాగుతోంది. కంపెనీ కస్టమర్లతో సంబంధాలను బలపర్చడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. వ్యక్తిగత నిధుల నిర్వహణలో కొత్త సేవలు ప్రవేశపెట్టడం ద్వారా కస్టమర్ నమ్మకం పెరిగింది. సంపద మరియు ప్రైవేట్ విభాగాలలో కొత్త కస్టమర్లు చేరడం ద్వారా సమూహం స్థిరమైన వృద్ధి సాధించింది.నువమా గ్రూప్ విభిన్న వ్యాపార లైన్ల ద్వారా ఆదాయాన్ని విభజించింది. సంపద నిర్వహణ, ఆస్తి నిర్వహణ, ఆస్తి సేవలు, మూలధన మార్కెట్లు ప్రతి విభాగం స్వతంత్రంగా ముద్ర వేసుకుంటూ, సంపూర్ణ గ్రూప్ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసింది.

## వికసిత భారత్ లక్ష్యం - ఫిట్‌నెస్ ప్రధాన శక్తి



హైదరాబాద్లో జరిగిన నేషనల్ ఫిట్నెస్ అండ్ వెల్నెస్ కాన్క్లేవ్%–%2025లో కేంద్ర యువజన, క్రీడ, కార్మికశాఖల మంత్రి డా. మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ "ఫిట్నెస్ అర్ధం చేసుకోకపోతే వికసిత భారత్ సాధ్యం కాదని" అన్నారు. ఫిట్ ఇండియా ఐకానులుగా రోహిత్ శెట్టి, హర్భజన్ సింగ్, సైనా నెహ్వాల్ను సత్కరించారు. ఉపమంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే సయ్యామీ ఖేర్, శివోహమ్, వృందా భట్లను ఐకానులుగా గౌరవించారు. కరణ్ టక్కర్, విశ్వాస్ పాటిల్, కృష్ణప్రకాశ్లను ఫిట్ ఇండియా అంబాసడర్లుగా అభినందించారు. మాండవియా మాట్లాడుతూ ఫిట్నెస్ దేశ ఆర్థికవృద్ధికి కీలకం, 35 ఏళ్లలోపు యువత శక్తిని సక్రమంగా వినియోగిస్తే భారత్ మరింత వేగంగా ఎదుగుతుందని చెప్పారు. క్రీడా సామాగ్రి, పోషకాహార ఉత్పత్తుల తయారీ ద్వారా దేశీయ ఫిట్నెస్ పరిశ్రమకు అవకాశాలు విస్తారంగా ఉన్నాయని పేర్కొన్నారు. రక్షా ఖడ్సే "ఫిట్ ఇండియా కోసం ప్రతి ఒక్కరూ కలసి పని చేయాలి" అని అన్నారు. రోహిత్ శెట్టి సోషల్ మీడియా ఆరోగ్య ఇన్ఫ్లూయెన్సర్ల పట్ల జాగ్రత్తగా ఉండమని సూచించగా, సైనా నెహ్వాల్ "ఫిట్నెస్ అంటే క్రీడా సంస్కృతి" అని చెప్పారు. హర్భజన్ సింగ్ "విరాట్ కోహ్లీ ఫిట్నెస్ దిశలో టీమ్ ఇండియాకు కొత్త దిశ ఇచ్చాడు" అని ప్రశంసించారు. నిపుణులు చిన్న వయసు నుంచే ఫిట్నెస్ అలవాటు పెంచాలని, తప్పుడు సప్లిమెంట్లు, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## ఫెడ్‌ఎక్స్ గ్లోబల్ ప్రభావం - ఆవిష్కరణతో ఆర్థిక వృద్ధికి ఊతం




ఫెడ్ఎక్స్ కార్పొరేషన్ తన వార్షిక గ్లోబల్ ఎకనామిక్ ఇంపాక్ట్ రిపోర్ట్ విడుదల చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ప్రపంచవ్యాప్తంగా %వి%126 బిలియన్ ఆర్థిక ప్రభావం సృష్టించిందని నివేదిక వెల్లడించింది. మధ్యప్రాచ్యం, భారత ఉపఖండం, ఆఫ్రికా (మీసా) ప్రాంతాల్లో %వి%1.6 బిలియన్ విలువైన ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపింది. భారతదేశం ఫెడ్ఎక్స్ నెట్వర్క్లో వేగంగా ఎదుగుతున్న కేంద్రంగా నిలిచింది. కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత సాధనాల ద్వారా కంపెనీ లాజిస్టిక్స్ రంగాన్ని డిజిటల్ మార్గంలో ముందుకు తీసుకెళ్తోంది. గ్వాంగ్జౌ%–%బెంగళూరు ఎయిర్ రూట్ ప్రారంభం ద్వారా దక్షిణ భారత తయారీ పరిశ్రమలకు అంతర్జాతీయ మార్కెట్లకు వేగవంతమైన అనుసంధానం కల్పించబడింది. 2024లో మీసాలో కంపెనీ %వి%704 మిలియన్ విలువైన కొనుగోళ్లు చేసింది, అందులో 82% చిన్న వ్యాపారాల నుంచే. ప్రపంచవ్యాప్తంగా 220 దేశాలు, 5,000 సదుపాయాలతో రోజుకు 17 మిలియన్ పార్సిళ్లను రవాణా చేస్తూ, ఫెడ్ఎక్స్ సప్లై చెయిన్, వాణిజ్యం, పర్యావరణ హిత చర్యల్లో ముందంజలో ఉంది. సంస్థ 2040 నాటికి కార్బన్ న్యూట్రల్ ఆపరేషన్లు సాధించాలనే లక్ష్యంతో పునరుత్పాదక శక్తి, విద్యుత్ వాహనాలు, పర్యావరణ అనుకూల ఇంధనాల వినియోగంపై పెట్టుబడులు పెడుతోంది. ఫెడ్ఎక్స్ కేర్స్ కార్యక్రమం ద్వారా 2025లో %వి%55.5 మిలియన్ విరాళాలు, 81,000 గంటల సేవా కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బాధ్యతను ప్రతిబింబించింది. ఈ నివేదిక ప్రపంచ వాణిజ్యాన్ని, సాంకేతిక ఆవిష్కరణలను, స్థానిక వ్యాపార శక్తివంతతను ప్రతిఫలించే "ఫెడెక్స్ ప్రభావం"'ను స్పష్టంగా చూపిస్తుంది.

## డిస్ట్రిక్ట్ బై జొమాటో కోటక్ సొలిటైర్‌తో విలాసవంతమైన వంట అనుభవాలు




డిస్ట్రిక్ట్ బై జొమాటో, కోటక్ మహీంద్రా బ్యాంక్తో భాగస్వామ్యంలో భారతదేశంలోని ప్రత్యేక రుచులను విలాసవంతమైన వంట అనుభవాలుగా మార్చే కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కోటక్ సొలిటైర్ క్రెడిట్ కార్డు వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. మిచెలిన్ స్టార్ చెఫ్లతో సన్నిహిత డైనింగ్ సెషన్లు, గ్లోబల్ మిక్సాలజీ ఐకాన్లతో ప్రత్యేక సాయంత్రాలు వంటి అరుదైన వంట అనుభవాలకు ముందస్తు ప్రవేశం లభిస్తుంది. కసౌలీ కొండల్లో చెఫ్ ప్రతీక్ సాద్, డారెన్ టియో రూపొందించిన "హిమాలయన్ రీ–ఇంటర్ప్రిటేషన్ ఆఫ్ మలేషియన్ కుయిజిన్" ఈ ప్రాజెక్టుకు ఆరంభం అయింది. కార్డు హోల్డర్లకు ప్రతి బిల్లుపై నెలకు రెండుసార్లు 20% తగ్గింపు (₹5,000 వరకు), ప్రముఖ రెస్టారెంట్లలో ప్రాధాన్య రిజర్వేషన్ మరియు ₹1కే జొమాటో గోల్డ్ సభ్యత్వం లభిస్తుంది. కోటక్ సొలిటైర్ ఉపాధ్యక్షురాలు జ్యోతి సమాజపతి మాట్లాడుతూ "లగ్జరీ అనేది వ్యక్తిగతమైన అనుభవాల్లో ఉంటుంది" అన్నారు. డిస్ట్రిక్ట్ ప్రతినిధి "భారత ఫైన్ డైనింగ్ సంస్కృతిని పునర్నిర్వచించడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు. కోటక్ సొలిటైర్ ఆహ్వానితులకే అందించే ప్రీమియం బ్యాంకింగ్ సేవ, ఇందులో ₹8 కోట్లు వరకు ప్రీ–అప్రూవ్డ్ క్రెడిట్ లైన్లు, వెల్త్ మేనేజ్మెంట్, విదేశీ మారక సౌకర్యాలు, ప్రీమియం హోటల్ బెనిఫిట్లు, ఎయిర్ మైల్ ఆఫర్లు వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా బ్యాంకింగ్ అనుభవం సాంస్కృతికంగా మరియు సాంకేతికంగా ఉన్నతమైన జీవనశైలితో మిళితమైందని కోటక్ తెలిపింది. ఈ ప్రత్యేక వంట అనుభవాల కోసం డిస్ట్రిక్ట్ యాప్లో రిజర్వ్ చేయవచ్చు.

## విశాఖలో ఎన్‌సీఎల్ సిమెంట్ నూతన ప్లాంట్ ప్రారంభం

NCL GROUP

ఎన్సీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖపట్నం జిల్లా అనకాపల్లి సమీపంలోని తల్లపాలెంలో ఆధునిక సిమెంట్ గ్రైండింగ్ ప్లాంట్ను ప్రారంభించింది. రూ.250 కోట్ల వ్యయంతో 40 ఎకరాల్లో నిర్మితమైన ఈ గ్రీన్ఫీల్డ్ యూనిట్ వార్షికంగా 6.6 లక్షల టన్నుల సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది, దీంతో సంస్థ మొత్తం సామర్థ్యం 40 లక్షల టన్నులకు చేరుకుంది. కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈ యూనిట్ను ప్రారంభించారు. పీఎసిసి, పీసీసి, పీపీసి, జిజిబిఎస్, ఓపిసిలాంటి పర్యావరణహిత ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయనున్నారు.

ఈ ప్లాంట్ సుమారు 250 మంది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టించి, సంవత్సరానికి రూ.50 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి తోడ్పడనుంది. ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడులో "నాగార్జున" బ్రాండ్తో బలమైన స్థానం ఉన్న ఎన్సీఎల్ ఈ కొత్త యూనిట్ ద్వారా తూర్పు, దక్షిణ మార్కెట్లలో డిమాండ్ తీర్చడానికి మరింత బలపడుతోంది. స్థానికంగా లభించే స్లాగ్, ఫ్లై యాష్, జిప్సమ్ వనరులు, మౌలిక వసతుల సమీపం ఈ ప్రాజెక్టుకు అనుకూలత కల్పించాయి. జర్మనీకి చెందిన లోయ్ష్ సంస్థ తయారు చేసిన వీఆర్ఎం యంత్రాలను ఉపయోగించి శక్తి సమర్థతతో ఉన్నత నాణ్యత ఉత్పత్తి జరగనుంది. అదనంగా, సౌర విద్యుత్ యూనిట్ ద్వారా విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ఈ ప్రాజెక్ట్ సంస్థ స్థిరమైన అభివృద్ధి, నాణ్యత, వినియోగదారుల విశ్వాసం పట్ల కట్టుబాటును ప్రతిబింబిస్తోంది.ఎన్సిఎల్ ఇండస్ట్రీస్ కొత్త ప్లాంట్లో అత్యుత్తమ ఉత్పత్తి నాణ్యత మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి అధునాతన శక్తి–సమర్థవంతమైన యంత్రాలను అమర్చింది. ఈ ప్లాంట్లో సిమెంట్ తయారీ సాంకేతికతలో ప్రపంచ అగ్రగామి అయిన జర్మనీకి చెందిన లోషే సరఫరా చేసిన వర్టికల్ రోలర్ మిల్లులు ఉన్నాయిప్లాంట్ కార్యకలాపాలకు విద్యుత్తును ప్రస్తుతం అమలులో ఉన్న 5 మెగావాట్ల క్యాప్టివ్ సోలార్ పవర్ ప్లాంట్ సరఫరా చేస్తుంది, ఇది స్థిరమైన తయారీ మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం పట్ల ఎన్.సి.ఎల్. యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

# దేశీ మార్కెట్ల సంకేతాలతో డీలా

**రూ.2.71 లక్షల కోట్లు తగ్గిన సంపద విలువ-ఎఫ్ఐఐ విక్రయాలు.. రూ.1067.01 కోట్లు-డీఐఐ కొనుగోళ్లు.. రూ.1202.90 కోట్లు**



అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల ప్రభావంతో మన స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. విదేశీ పోర్ట్ఫోలియో మదుపర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలు ప్రభావం చూపాయి. ఐటీ, లోహ, విద్యుత్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 7 పైసలు పుంజుకుని రూ.88.70 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 1.2% నష్టంతో 64.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.2.71 లక్షల కోట్లు తగ్గి రూ.469.80 లక్షల కోట్ల (5.30 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.స్వల్ప లాభంతో మొదలై..: బీఎస్ఈ సెన్సెక్స్ (క్రితం ముగింపు 83,978.49) స్వల్ప లాభంతో 84,000.64 పాయింట్ల వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుని, చివర వరకు అదే ఒరవడిని కొనసాగించింది. ఒక దశలో 83,412.77 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసినా, చివరకు 519.34 పాయింట్ల నష్టంతో 83,459.15 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 165.70 పాయింట్లు కోల్పోయి 25,597.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 25,578.40 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని, 25,787.40 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది.

రాణించిన టైటన్, ఎయిర్టెల్: సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 5 షేర్లు మినహా మిగతావి నష్టాల్లో ముగిశాయి. పవర్గ్రిడ్ 3.13%, ఎటర్నల్ 2.79%, టీఎంపీవీ 2.53%, టాటా స్టీల్ 1.86%, మారుతీ సుజుకీ 1.76%, భెల్ 1.69%, ఎల్అండ్టీ 1.48% చొప్పున తగ్గాయి. జులై– సెప్టెంబరులో ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసిన టైటన్ షేరు 2.28%, భారతీ ఎయిర్టెల్ షేరు 1.8% పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా, ఎస్బీఐ షేర్లు కూడా లాభపడ్డాయి.

ఏబీ ఫైనాన్స్లో 100%, త్రి ఫాల్కన్స్ నోట్టింగ్ హిల్లో 50%, జావాఫైల్ హాస్పిటాలిటీలో 49%, లెవో బ్యూటీలో 49%, నిర్వానా గ్రాండ్ గోల్ఫ్ డెవలపర్స్లో 49% చొప్పున వాటాలను కొనుగోలు చేసేందుకు ఈజ్మైట్రిప్ ఒప్పందాలను కుదుర్చుకుంది.

# వ్యర్థం నుండి విలువ సాంకేతిక సదస్సు

**శుద్ధ ఇంధన దిశగా భారత్ పయనం**




నవంబర్ 4, 2025న న్యూ ఢిల్లీలో జరిగిన దశమ అంతర్జాతీయ వ్యర్థం నుండి విలువ సాంకేతిక సదస్సులో రహదారి రవాణా మరియు రహదారుల మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ, "భారత భవిష్యత్తు వ్యర్థం మరియు వ్యవసాయ బయోమాస్ను శుద్ధ ఇంధనంగా మార్చడంలో ఉంది" అని పేర్కొన్నారు. ఇది కేవలం వ్యర్థ నిర్వహణ కాకుండా పర్యావరణ రక్షణ, ప్రజారోగ్య మెరుగుదల మరియు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి దోహదం చేసే కార్యక్రమమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జాతీయ వృత్తాకార ఆర్థిక వ్యవస్థ రూపకల్పన యొక్క మూడవ సంచిక (ఎన్సిఇఎఫ్%–%3) ఆవిష్కరించబడింది, ఇది ఇరవై ప్రాధాన్య పదార్థాలపై దృష్టి సారించి, స్థిరమైన వనరుల వినియోగం మరియు వృత్తాకారతకు కొలిచదగిన ఫలితాలను సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ సమావేశంలో గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సలహాదారు శ్రీ వి. కె. చౌరాసియా పరిశ్రమ, ఆవిష్కర్తలు, ప్రభుత్వం కలిసి పనిచేయడం ద్వారానే సుస్థిర వ్యర్థ నిర్వహణ సాధ్యమని తెలిపారు. స్వాగత ప్రసంగంలో సీఐఐ జాతీయ కమిటీ అధ్యక్షుడు మరియు రీ సస్టైనబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మసూద్ మల్లిక్ పారదర్శక వృత్తాకార కొలమానాలు, గ్రీన్ ఉద్యోగాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో సీఐఐ 4ఆర్ అవార్డ్స్ 2025లో 50 సంస్థలు "తగ్గించు, మళ్లీ వాడు, పునర్వినియోగం, మరమ్మతు" (4ఆర్) ప్రాతిపదికన అత్యుత్తమ నాయకత్వాన్ని ప్రదర్శించినందుకు సత్కరించబడ్డాయి. యంగ్ 4ఆర్ అవార్డ్స్ ప్రారంభించబడగా, ఇది 35 ఏళ్ల లోపు యువతలో సుస్థిరత, వ్యర్థ నిర్వహణపై అవగాహన పెంపునకు దోహదం చేయనుంది. దాదాపు 10 సంస్థలు తమ వేస్ట్ టు వర్త్ సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించగా, 300 మందికి పైగా ప్రభుత్వ, పరిశ్రమ, అంతర్జాతీయ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొని వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, మేధో సంపత్తి భాగస్వామ్యాలు మరియు స్థిర వృద్ధి అవకాశాలపై చర్చించారు.

## ఎస్‌బీఐ లైఫ్ ఐడియేషన్‌ఎక్స్ 2.0 జాతీయ విజేతల ఘనత



ముంబైలోని ఎస్.పి.జైన్ మేనేజ్మెంట్ అండ్ రీసెర్చ్ సంస్థకు చెందిన విద్యార్థులు ప్రీతిష్ వాధ్వా, స్తుతి రాజేష్ షా, ఈశాన్ శర్మ ఎస్బీఐ లైఫ్ ఐడియేషన్ఎక్స్ 2.0 జాతీయ పోటీలో విజేతలుగా నిలిచారు. దేశవ్యాప్తంగా 100 ప్రముఖ బిజినెస్ పాఠశాలల నుండి 31,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ ఆవిష్కరణాత్మక వేదిక జీవ భీమ రంగానికి కొత్త పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా నిర్వహించబడింది. భారత ఒలింపిక్ స్వర్ణపతక విజేత అభినవ్ బింద్రా ముఖ్య అతిథిగా హాజరై, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వంటి విలువలను ప్రేరణాత్మకంగా పంచుకున్నారు. ఐఐఎం షిల్లాంగ్ బృందం ప్రథమ రన్నరప్గా, మికా అహ్మదాబాద్ మరియు ఐఐఎం లక్నో బృందాలు సంయుక్త ద్వితీయ రన్నరప్లుగా నిలిచాయి. ఎస్బీఐ లైఫ్ ప్రతినిధి రవీంద్ర శర్మ మాట్లాడుతూ, ఈ వేదిక యువత ఆవిష్కరణల ద్వారా "ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ 2047" దిశగా దేశాన్ని నడిపించే దిశగా కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యువత సృజనాత్మకత, సాంకేతికత, మరియు సామాజిక బాధ్యతలను ఏకం చేస్తూ జీవ భీమ రంగ భవిష్యత్తుకు నూతన దారులు చూపించింది.

## జిహెచ్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఆర్థిక వృద్ధి నూతన శిఖరాలు

GHV WE BUILD VALUE

ముంబై కేంద్రంగా ఉన్న జిహెచ్వి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికంలో విశేష ఆర్థిక పురోగతిని నమోదు చేసింది. కంపెనీ కార్యకలాపాల నుండి ఆదాయం 128% పెరిగి ₹18,376.60 లక్షలకు చేరుకుంది, అలాగే ఆపరేటింగ్ లాభం 151% పెరిగి ₹1,584.73 లక్షలుగా నమోదైంది. పన్ను తర్వాత లాభం (పిఎటి) 138% వృద్ధితో ₹1,122.20 లక్షలకు చేరుకోవడం కంపెనీ లాభదాయకతను ప్రతిబింబించింది. బ్యాలెన్స్ షీట్లో మొత్తం ఆస్తులు ₹51,232.44 లక్షలుగా నమోదయ్యాయి. ఈ కాలంలో కంపెనీ బోనస్ షేర్ల జారీ, షేరు ఉపవిభాగం మరియు ప్రాధాన్యత కేటాయింపులతో పాటు యుఎఇలోని రాస్ అల్ ఖైమాలో పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ హన్స్ మాట్లాడుతూ సకాలంలో ప్రాజెక్ట్ అమలు మరియు స ధ్వని ఆర్థిక నిర్వహణ వలన ఈ బలమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. జిహెచ్వి ఇన్ఫ్రా ఆర్డర్ బుక్ ₹3,400 కోట్ల నుండి ₹8,500 కోట్లకు పెరగడం సంస్థకు ఉన్న స్థిరమైన వృద్ధి దిశను చూపుతోంది.

## ఫ్లూరీస్ వారసత్వానికి నూతన శైలి సృష్టించిన శ్రిష్టి గుప్తా రాయ్




1927లో స్థాపించబడిన ప్రసిద్ధ టీ రూమ్ మరియు పేస్ట్రీ హౌస్ ఫ్లూరీస్ తన 98 ఏళ్ల వారసత్వాన్ని ఆధునిక శైలితో కలిపి కొత్త అధ్యాయాన్ని ఆరంభించింది. అపీజే సురేంద్ర పార్క్ హోటల్స్ లిమిటెడ్ భాగమైన ఈ సంస్థ, చిత్రకారిణి మరియు డిజైనర్ శ్రిష్టి గుప్తా రాయ్తో కలసి నూతనత, వ్యక్తిత్వం, సృజనాత్మకతను ప్రతిబింబించే ప్రత్యేక కలెక్షన్ను ఆవిష్కరించింది.

## మారుతి సుజుకి మూడు కోట్లు రికార్డు సాధనం




మారుతి సుజుకి ఇండియా లో 42 సంవత్సరాల్లో మూడు కోట్ల వాహనాల విక్రయాలను చేరుకుని ఒక విశిష్ట మైలురాయిని సాధించింది. ఇది దేశంలో ఏ ప్రయాణీకుల వాహనం తయారీదారు చేరని గొప్ప రికార్డు. 19 విభిన్న మోడల్స్, వివిధ పవర్ట్రెయిన్ మరియు ట్రాన్స్మిషన్ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నాయి. కంపెనీ నిరంతర నాయకత్వం మరియు వినియోగదారుల విశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించింది.మారుతి 800తో ప్రారంభమైన ఈ ప్రయాణం, ఆ తర్వాత ఆల్టో, వాగన్ ఆర్, స్విఫ్ట్ వంటి మోడల్స్ ద్వారా కొనసాగింది. మొత్తం 3 కోట్లలో ఆల్టో 47 లక్షల కంటే ఎక్కువ, వాగన్ ఆర్ 34 లక్షల, స్విఫ్ట్ 32 లక్షల కంటే ఎక్కువ అమ్మకాలను సాధించింది. బ్రెజ్జా, ఫ్రాంక్స్ కూడా టాప్ 10 లో చోటు చేసుకున్నాయి.మారుతి సుజుకి వినియోగదారుల కోసం 170కంటే ఎక్కువ వెరియంట్లతో 19 మోడల్స్ అందిస్తుంది. దేశంలో కారు వినియోగం ఇంకా తక్కువగా ఉండటంతో, కంపెనీ ఇంకా ఎక్కువ ప్రజలకు 'మోబిలిటీ సంతోషం' అందించడానికి ప్రయత్నిస్తుంది. ఆర్థిక, పర్యావరణ పరిరక్షణలో కూడా కంపెనీ కీలక పాత్ర పోషిస్తోంది.మారుతి సుజుకి తన విజయం ప్రధానంగా వినియోగదారుల నమ్మకంపై ఆధారపడి ఉంది. ప్రతి మోడల్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడింది.

## అర్జున్ చక్రవర్తి కబడ్డీ కథ లయన్స్‌గేట్ ప్లే




అర్జున్ చక్రవర్తి: జోర్నీ ఆఫ్ అన్సంగ్ ఛాంపియన్ అనే తెలుగు బయోపిక్స్ క్రీడా చిత్రం, లయన్స్గేట్ ప్లే లో నవంబర్ 7 నుండి స్ట్రీమ్ అవుతుంది. 1980ల ఆంధ్రప్రదేశ్లో కబడ్డీ ఆటకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని చూపిస్తూ, అనాథ బాలుడు అర్జున్ తన కష్టాల ద్వారా విజయం సాధించే ప్రయాణాన్ని చిత్రీకరిస్తుంది. దర్శకుడు విక్రాంత్ రుద్ర దృశ్యదర్శకత్వంలో, విజయ రామ రాజు ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా, వ్యక్తిగత త్యాగం, సమాజం నిర్లక్ష్యం మరియు క్రీడాకారుల బహుమతి లేని ప్రపంచంలో నిజమైన ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది.చిత్రం అర్జున్ అనాథగా హైదరాబాదులో పుట్టి, మాజీ కబడ్డీ ఆటగాడు రంగయ్య చేత పెరుగుతూ, భారత్ తరపున ఆడాలని కలలు కనడం, ప్రేమ మరియు నష్టాలతో కూడిన ప్రయాణాన్ని చూపిస్తుంది. ప్రతి మ్యాచ్, ప్రతి పతనం, ప్రతి విజయానికి వెనుక ఉన్న భావోద్వేగాలను ప్రేక్షకులు అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా క్రీడాకారుల జీవితాలను, వారి త్యాగాలను, మరియు అసలైన విజయం కోసం ఇచ్చే ధైర్యాన్ని పటిష్టంగా ప్రతిబింబిస్తుంది.అర్జున్ చక్రవర్తి చిత్రం కబడ్డీ క్రీడను మాత్రమే కాక, ప్రతి అనధికార గుర్తింపు పొందని క్రీడాకారుడి జీవితం, కష్టాలు, మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. అర్జున్ వ్యక్తిగత ఒంటరితనం, ప్రేమ, మరియు కలల కోసం ఇచ్చిన పోరాటం ద్వారా ప్రేక్షకులపై శక్తివంతమైన భావోద్వేగ ప్రభావాన్ని చూపిస్తుంది. క్రీడలోని విజయం, విఫలం, మరియు దీర్ఘకాలిక త్యాగం ఇవి అందరికి స్ఫూర్తి ఇస్తాయి.

## రెనైసాన్స్ డే ఆఫ్ డిస్కవరీ 2025 ఉత్సవం




రెనైసాన్స్ హోటల్స్ ఆసియా పసిఫిక్ (చైనాను తప్పించి) ప్రాంతాలలో 14 నుండి 16 నవంబర్ వరకు "లేయర్స్ ఆఫ్ డిస్కవరీ" థీమ్ తో సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రతి హోటల్ ప్రాంతీయ కళ, వంట, సంప్రదాయం మరియు కల్చర్ ద్వారా స్థానికతను ప్రేక్షకులకు చూపిస్తుంది. డే టైం డిస్కవరీలు మరియు ఈవెనింగ్ కలెక్టివ్స్ ద్వారా హోటల్ స్థానిక కళాకారులు, వంటక శిల్పులు మరియు సంగీత కళాకారుల ద్వారా ప్రాంతీయ అనుభవాలను సృజనాత్మకంగా అనుభవిస్తారు. ప్రతి క్షణం కొత్త అన్వేషణ, సాంస్కృతిక అవగాహన మరియు స్థానిక జీవితం తో కలిసేలా రూపొందించబడింది.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025. Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 01-12-2025 మరియు 02-12-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 01-12-2025-RANGAREDDY DISTRICT-BALAPUR CROSS ROAD:** 0796000086, 0796000138, 0796000189, 0796000313, 0796000322, 0796000339, 0796000346, 0796000366, 0796000401, 0796000419, 0796000430, 0796000440, 0796000457, 0796000465, 0796000467, 0796000470, 0796000491, 0796000502, 0796000507, 0796000521, 0796000528, 0796000535, 0796000538, 0796000565, 0796000567, 0796000585, 0796000591, 0796000595, 0796000596, 0796000600, 0796000620, 0796000650, 0796000662, 0796000665, 0796000669, 0796000681, 0796000697, 0796000699, 0796000734, 0796000742, 0796000759, 0796000764, 0796000801, 0796000862, 0796000866, 0796000882, 0796000889, 0796000891, 0796000892, 0796000909, 0796000911, 0796000935, 0796000943, 0796000956, 0796000958. **BN REDDY COLONY:** 0767001288, 0767001545, 0767001787, 0767001932, 0767001942, 0767001974, 0767001997, 0767002021, 0767002075, 0767002141, 0767002225, 0767002237, 0767002255, 0767002324, 0767002326, 0767002345. **CHEVELLA:** 1916001142, 1916001156, 1916001316, 1916001415, 1916001473, 1916001526, 1916001531, 1916001532, 1916001533, 1916001568, 1916001612, 1916001635, 1916001637, 1916001639, 1916001643, 1916001644, 1916001645, 1916001646, 1916001651, 1916001652, 1916001656, 1916001740, 1916001780, 1916001782, 1916001818, 1916001820. **CHINTALMET-HYDERABAD:** 3486001824, 3486002086, 3486002177, 3486002189, 3486002268, 3486002280, 3486002331, 3486002359, 3486002400, 3486002415, 3486002461, 3486002465, 3486002486, 3486002509, 3486002546, 3486002554, 3486002559, 3486002611, 3486002612, 3486002615, 3486002621, 3486002651, 3486002655, 3486002666, 3486002675, 3486002676, 3486002687, 3486002689, 3486002706, 3486002708, 3486002731, 3486002745, 3486002784, 3486002902, 3486002905, 3486002917. **GILLELAGUDA-GAYATHRI NAGAR X ROAD:** 3256001283, 3256001583, 3256001689, 3256001793, 3256001796, 3256001821, 3256001832, 3256001847, 3256001880, 3256001883, 3256001965, 3256001993, 3256002007, 3256002202, 3256002207, 3256002264, 3256002265. **IBRAHIMPATNAM:** 1908000538, 1908000577, 1908000719, 1908000734, 1908000759, 1908000765, 1908000824, 1908000860, 1908000871, 1908000877, 1908000880, 1908000892, 1908000897, 1908000916, 1908000932, 1908000959, 1908000974, 1908000980, 1908001018, 1908001052, 1908001063, 1908001084, 1908001086, 1908001142, 1908001158, 1908001169, 1908001191, 1908001207, 1908001215, 1908001250, 1908001254, 1908001293, [illegible]

0774002115, 0774002140, 0774002153, 0774002182, 0774002214, 0774002219, 0774002234, 0774002266, 0774002267, 0774002271, 0774002485, 077400280. **SHADNAGAR:** 2354000512, 2354000524, 2354000538, 2354000607, 2354000617, 2354000639, 2354000652, 2354000655, 2354000670, 2354000671, 2354000678, 2354000682, 2354000683, 2354000685, 2354000702, 2354000709, 2354000711, 2354000712, 2354000717, 2354000722, 2354000732, 2354000738, 2354000743, 2354000750, 2354000751, 2354000754, 2354000755, 2354000770, 2354000772, 2354000774, 2354000784, 2354000796, 2354000812, 2354000817, 2354000849, 2354000850, 2354000851, 2354000862, 2354000876, 2354000895, 2354000896, 2354000901, 2354000903, 2354000906, 2354000919, 2354000935, 2354000966, 2354000976, 2354000977, 2354000990, 2354000996, 2354001002, 2354001012, 2354001032, 2354001049. **SHIVAGANGA COLONY-LB NAGAR:** 2943001032, 2943001045, 2943001085, 2943001106, 2943001195, 2943001196, 2943001197, 2943001199, 2943001295, 2943001336, 2943001353, 2943001361, 2943001363, 2943001405, 2943001406, 2943001407, 2943001460, 2943001561, 2943001570, 2943001571, 294301425. **THUKKUGUDA:** 4353000135, 4353000144, 4353000149, 4353000150, 4353000165, 4353000192, 4353000195, 4353000210, 4353000222, 4353000223, 4353000235, 4353000251, 4353000261, 4353000294, 4353000331, 4353000339, 4353000371, 4353000373, 4353000414, 4353000461, 4353000468, 435300972, 435301047. **VANASTALIPURAM-PRASHANTI NAGAR:** 2711000593, 2711000664, 2711000691, 2711000701, 2711000724, 2711000745, 2711000757, 2711000777, 2711000860, 2711000864, 2711000882, 2711000928, 2711000946, 2711000975, 2711001005, 2711001033, 2711001036, 2711001065, 2711001082, 2711001130. **VANASTALIPURAM:** 1187002310, 1187002346, 1187002386, 1187002389, 1187002421, 1187002426, 1187002428, 1187002437, 1187002438, 1187002439, 1187002450, 1187002475, 1187002476, 1187002477, 1187002487, 1187002493, 1187002502, 1187002514, 1187002524, 1187002526, 1187002533, 1187002534, 1187002540, 1187002542, 1187002545, 1187002560, 1187002573, 1187002584, 1187002587, 1187002599, 1187002619, 1187002621, 1187002625, 1187002636, 1187002638, 1187002652, 1187002662, 1187002663, 1187002674, 1187002699, 1187002720, 1187002722, 1187002756, 1187002760, 1187002763, 1187002764, 1187002767, 1187002781, 1187002782, 1187002788, 1187002789, 1187002798, 1187002823, 1187002834, 1187002898, VNTP#540-MG.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 12-12-2025 మరియు 13-12-2025 ఉ.10.00 గం.లకు **SHIVAGANGA COLONY-LB NAGAR:** First Floor, No Name, 3-11-413/2, Firest Floor,Shivaganga Colony, Siris Road, Abovekarnataka Bank, Lb Nagar,Hyderabad, Telangana-500074 లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

సూర్య
హైదరాబాద్
గురువారం
6 నవంబర్ 2025




# భారత్‌కు రష్యా బంపర్ ఆఫర్



- శత్రు దేశాల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు..! ●'కెహెచ్ -69 స్టెల్త్ ఎయిర్-లాంచ్ క్రూయిజ్' క్షిపణి టెక్నాలజీకి భారత్‌కు బదిలీ
- సుఖోయ్-30ఎంకెఐల్ ఫైటర్ జెట్లలో ఉపయోగించేందుకు రష్యా అనుమతి

న్యూఢిల్లీ: రక్షణ రంగంలో భారతదేశానికి చిరకాలంగా సహకరిస్తూ వస్తున్న రష్యా.. తాజాగా మరో ఆఫర్ ఇచ్చింది. సుఖోయ్-30 ఎంకెఐ ఫైటర్ జెట్లలో ఉపయోగించేందుకు రష్యా తన "కె హెచ్ -69 స్టెల్త్ ఎయిర్-లాంచ్డ్ క్రూయిజ్" క్షిపణి టెక్నాలజీకి భారత్కు బదిలీ చేసేందుకు ప్రతిపాదించింది. తద్వారా ఈ క్షిపణులను భారతదేశం స్వయంగా తయారుచేసుకుని, తమ యుద్ధ విమానాల్లో ఉపయోగించుకోవచ్చు. తద్వారా భారత వైమానిక దళ సామర్థ్యం మరింత పెరుగుతుంది. సరికొత్త ఊపునిచ్చింది.ఈ స్టెల్త్ క్షిపణి రేంజ్ 400 కిలోమీటర్ల పరిధి కలిగి ఉంటుంది. ఇది తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ శత్రువుల వైమానిక రక్షణ వ్యవస్థలను తప్పించుకోగలదు. అంటే శత్రుదేశాల రాడార్ల కళ్లు గప్పి లక్ష్యాలను ధ్వంసం చేస్తుంది. %ఖష్ట్ర%-69 సుమారు 710 కేజీల బరువు ఉంటుంది. ఇందులో 310 కేజీల అధిక-పేలుడు వార్హెడ్ ఉంటుంది. ఈ క్షిపణిని టాక్టికల్ మిస్సైల్స్ కార్పొరేషన్ అభివృద్ధి చేసింది. ఉక్రెయిన్తో రష్యా చేస్తున్న యుద్ధంలో కూడా ఈ క్షిపణిని ప్రయోగించింది.దీనికి మరికొన్ని ప్రత్యేకతలున్నాయి. డిజైన్ పరంగా చూస్తే ఇది పరిశీలించడానికి ఆస్కారం తక్కువగా ఉండే డిజైన్ కలిగి ఉంటుంది. అలాగే ఇందులో గైడెడ్ వ్యవస్థ, ఇనర్షియల్ నావిగేషన్, ఉపగ్రహం (గ్లోనాస్/%ఊూ%)తో పాటు ఎలక్ట్రో-ఆప్టికల్/ఇన్ఫ్రారెడ్ సీకర్ ఉన్నాయి. ఇవన్నీ అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించడానికి వీలు కల్పిస్తాయి.ప్రస్తుతం భారత వైమానిక దళంలోని సుఖోయ్-30 ఎంకెటి యుద్ధ విమానాల్లో బ్రహ్మోస్-ఎ సూపర్ సోనిక్ క్షిపణులను అమర్చి ప్రయోగిస్తున్నారు. దీని రేంజ్ 290 %-% 450 కి.మీ పరిధిని కలిగి ఉంటుంది. అయితే బ్రహ్మోస్ బరువు దాదాపు 2,500 కిలోలు. అంటే ఇది ఒకేసారి ఒకటి లేదా రెండు క్షిపణులను మాత్రమే మోసుకెళ్లడానికి వీలు కల్పిస్తుంది. రష్యా అందించే కె హెచ్ -69 మిస్సైల్ బ్రహ్మోస్తో పోల్చితే తేలికైనది. సుఖోయ్ ఫైటర్ జెట్లు ఒకేసారి నాలుగు క్షిపణులను మోసుకెళ్లడానికి వీలుంటుంది. తద్వారా ఇండియన్ ఎయిర్ ఫోర్స్కు యుద్ధ రంగంలో మరింత మెరుగైన అవకాశాలను కల్పిస్తుంది.

**భారత్లోనే తయారీ :** ఈ క్షిపణులను తయారు చేసే టెక్నాలజీని బదిలీ చేయడం ద్వారా వాటిని మన దేశంలోనే తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ముందుగా భారత్ కనీసం 200-300 కెహెచ్ -69 మిస్సైళ్లకు ఆర్డర్ పెట్టాల్సి ఉంటుంది. అప్పుడు వాటిలో కొన్నింటిని రష్యా నుంచి నేరుగా భారత్కు ఎగుమతి చేసి, మగతావాటిని భారత్లోనే తయారు చేయడానికి వీలుగా టెక్నాలజీ, బ్లూప్రింట్ అందజేస్తుంది. భారత్లో వీటిని హిందుస్తాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి సంస్థలను రష్యా తమ భాగస్వాములుగా ఎంచుకునే అవకాశం ఉంది.అవసరాలు.. అడ్డంకులు.. అవకాశాలు : భారత వైమానికదళం అవసరాలను గమనిస్తే 42 స్క్వాడ్రన్లు అవసరం ఉండగా.. ప్రస్తుతం 29 స్క్వాడ్రన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. భారతదేశానికి చిరకాల శత్రు దేశం పాకిస్తాన్తో పాటు చైనా నుంచి ముప్పు పెరుగుతున్న సమయంలో రష్యా ఇస్తున్న ఆఫర్ వైమానిక దళ సామర్థ్యాన్ని పెంచడానికి దోహదం చేస్తుంది. అయితే



సిఏఏటిఎస్ఏ ఆంక్షలు, పశ్చిమ దేశాలతో భారతదేశానికి పెరుగుతున్న రక్షణ సహకారం ఈ ఒప్పందాన్ని క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుని 2026 ప్రారంభంలో భారత ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అయితే రష్యా ఆఫర్ భారతదేశానికి ఒక ప్రధాన వ్యూహాత్మక అవకాశంగా పరిగణించవచ్చు. ఇది మేక్ ఇన్ ఇండియా సంకల్పానికి సైతం ఊతమిస్తోంది. భారత వైమానిక దళంలో ఉన్న సుఖోయ్ ఫైటర్ జెట్ల సామర్థ్యాన్ని సైతం పెంచుతుంది. అలాగే లాంగ్ రేంజ్ స్టెల్త్ ఎటాక్ సామర్థ్యాన్ని సైతం గణనీయంగా మెరుగుపరుస్తుంది.

# భారత్‌కు సాయం చేస్తాం

- చైనా కీలక ప్రకటన
- దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం తగ్గించేలా సాయం
- ఎక్స్‌లో పోస్టు చేసిన భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి




దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం నెలకొన్న సంగతి తెలిసిందే. గత కొన్నిరోజులుగా అక్కడ గాలి నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. గాలి నాణ్యత సూచి 400 దాటిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు గణాంకాలు తెలిపాయి. ఈ క్రమంలోనే చైనా.. భారత్కు సాయం చేసేందుకు ముందుకొచ్చింది. భారత్లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యాజింక్ ఎక్స్లో దీనికి సంబంధించి పోస్టు చేశారు.

" చైనా కూడా గతంలో తీవ్రమైన పొగమంచుతో ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రస్తుతం ఇలాంటి సమస్యను ఎదుర్కోంటున్న వాళ్లతో మా ప్రయాణాన్ని పంచుకునేందుకు మేము రెడీగా ఉన్నాం. గాలి కాలుష్యం పరిస్థితి నుంచి భారత్ త్వరలోనే బయటపడుతుందని నమ్ముతున్నామని" పేర్కొన్నారు. ఇదిలాఉండగా చైనాలో కూడా గతంలో పలు నగరాల్లో తీవ్రంగా వాయు కాలుష్యం నెలకొంది. దీంతో చైనా.. గాలి నాణ్యత ప్రమాణాలను పాటించింది. రూల్స్ ఉల్లంఘిస్తే కఠినంగా చర్యలు తీసుకుంది. దీంతో ప్రస్తుతం అక్కడ స్వచ్ఛమైన గాలి వీస్తోంది. భారత్ కూడా వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇలాంటి చర్యలే తీసుకుంటే పరిస్థితులు మారుతాయని నిపుణులు చెబుతున్నారు. విద్యుదుత్పాదన, రవాణా రంగాలే కర్బన ఉద్గారాలకు, కాలుష్యానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. అందుకే చైనా ఎలక్ట్రిక్ వెహికిల్స్, పవన, సోలార్ ఎనర్జీపై భారీగా పెట్టుబడులు పెట్టింది. అంతేకాదు వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయంలో కాలుష్యానికి కారణమయ్యే ఫ్యాక్టరీలను కూడా తాత్కాలికంగా మూసివేసింది. కొన్నింటిని పట్టణాలు, నగరాల నుంచి దూరంగా తరలించి ఏర్పాటు చేసింది. దీనివల్ల అక్కడి పట్టణ, నగర ప్రాంతాల్లో గాలి నాణ్యత చాలావరకు మెరుగుపడింది. చైనా లాగే భారత్ కూడా అన్ని ప్రమాణాలు పాటిస్తే వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని నిపుణులు ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు.

# హరియాణాలో 25 లక్షల ఓట్లు చోరీ

- లేదంటే మేమే గెలిచే వాళ్లం ● ఓట్ చోరీపై రాహుల్ గాంధీ మీడియా సమావేశం
- హైడ్రోజన్ బాంబు అంటు చెబుతున్న హెచ్ ఫైల్‌ను బయటపెట్టిన రాహుల్

పట్నా : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల చోరీ జరగకుంటే, 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలిచి ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల్లో నకిలీ, డూప్లికేట్, బల్క్ ఓటింగ్ జరగబట్టే బీజేపీ గెలిచిందని ఆరోపించారు. గతంలో ఓట్ల చోరీకి సంబంధించి హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారం తమ వద్ద ఉందని రాహుల్ చెప్పారు. అయితే ఇప్పుడు హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారంతో కూడిన డాక్యుమెంట్లను 'హెచ్' ఫైల్స్గా రాహుల్ అభివర్ణించారు. బీజేపీ ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం సహకరిస్తోంది అనేందుకు 'హెచ్' ఫైల్స్ రుజువులుగా నిలుస్తాయని, అవి తమ చేతిలో ఉన్నాయన్నారు. 100 శాతం రుజువులతో తాను మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**"సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు బీజేపీతో చేతులు కలిపారు"**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)తో పాటు ఇద్దరు కేంద్ర ఎన్నికల కమిషనర్లు బీజేపీతో చేతులు కలిపి హరియాణాలో గెలిపించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ ఎన్నికల అధికారులు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పొత్తు పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ను ఓడించేందుకు 'ఆపరేషన్ సర్కార్ చోరీ'ని నిర్వహించారని ఆయన మండిపడ్డారు. ఈ అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని దేశంలోని జెన్-జీ యువతకు పిలుపునిచ్చారు. ఓట్లచోరీ ద్వారా జెన్-జీ నుంచి భవిష్యత్తును లాక్కుంటున్నారని ధ్వజమెత్తారు. ఇళ్లు లేని వాళ్లకు ఇంటి నంబరుగా జీరోను కేటాయిస్తామని దేశ ప్రజలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అబద్ధాలు చెబుతున్నారని, ఆ ఇళ్ల పేరుతో ఏం జరుగుతోందో ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందని రాహుల్ పేర్కొన్నారు. డూప్లికేట్ ఓట్లను ఎందుకు తొలగించడం లేదని ఈసీని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ వాటిని తొలగిస్తే ఎన్నికల్లో సరైన ఫలితం వస్తుందన్నారు.

**హరియాణాలో 25 లక్షల మంది ఫేక్ ఓటర్లే :** "2024 అసెంబ్లీ ఎన్నికల సమయానికి హరియాణాలో మొత్తం 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల మంది ఫేక్ ఓటర్లే. ఒక బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓట్లను రిజిస్టర్ చేయించి, చాలా ఎన్నికల బూత్లలో ఓట్లు వేయించారు. ఈ లెక్కన ప్రతీ 8 మంది హరియాణా ఓటర్లలో ఒకరు నకిలీ ఓటర్లే. అంటే దాదాపు 12.5 శాతం మంది నకిలీ ఓటర్లు రాష్ట్రంలో ఉన్నారు. పోస్టల్ ఓట్లు, బూత్ ఓట్ల లెక్కల్లోనూ పెద్ద తేడాలు కనిపిస్తున్నాయి. దీనిపై మా పార్టీ దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. యావత్ హరియాణా రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగింది. అందుకే దానికి సంబంధించిన ఆధారాలకు హెచ్-ఫైల్స్ అనే పేరు పెట్టాం. ఒకే ఒక్క ఫొటోపై 223 ఓట్లను జారీ చేశారు. బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓ మహిళ 10 వేర్వేరు పోలింగ్ బూత్లలో 22 సార్లు ఓట్లు వేసింది. ఇంతకీ ఆమె ఎవరు ? ఆమె ఓట్లు వేసిన అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ 22వేల ఓట్ల తేడాతో ఓడిపోయింది. ఇలాంటి 25 లక్షల ఓట్లు హరియాణాలో ఉన్నాయి" అని రాహుల్ గాంధీ వివరించారు.

**జాతీయ స్థాయిలోనూ ఇలాగే జరిగి ఉండొచ్చు :** "హరియాణాలోని ఏదో ఒక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ ఓట్ల చోరీ ఉదంతం పరిమితం కాలేదని మాకు అనుమానం కలుగుతోంది. ఈ వ్యవహారం రాష్ట్రాల స్థాయిలో, జాతీయ స్థాయిలోనూ జరిగి ఉండొచ్చు. ఏదో అనుమానాస్పదంగా జరుగుతోందని హరియాణాలోని మా అభ్యర్థుల నుంచి 2024 అసెంబ్లీ ఎన్నికల టైంలో సమాచారం వచ్చింది. వాళ్లందరి అంచనాలు, అనుమానాలు నిజమని చివరకు తేలింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ మేం ఇలాంటి చేదు అనుభవాన్నే ఎదుర్కొన్నాం. అందుకే హరియాణాలో ఓట్లచోరీపై మేం పూర్తి ఫోకస్ పెట్టి యావత్ సమాచారాన్ని సేకరించాం. ఓట్లచోరీ వల్లే గెలవాల్సిన హరియాణాను మేం కోల్పోయాం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**తే చిట్టా చూసి నమ్మలేకపోయా, షాక్కు గురయ్యా :** "అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెసే గెలుస్తుందని చెప్పాయి. కానీ ఆశ్చర్యకరంగా హరియాణా ఎన్నికల చరిత్రలో తొలిసారిగా వాస్తవ ఓట్ల సంఖ్యలో, పోస్టల్ ఓట్ల సంఖ్యలో తేడా వచ్చింది. మునుపెన్నడూ అలా జరగలేదు. అందుకే మేం ఓట్లచోరీ అంశంపై ఫోకస్ పెంచాం. దీనితో ముడిపడిన సమాచారాన్ని సేకరించి చూసి, నేను వెంటనే నమ్మలేకపోయాను. షాక్లో ఉండిపోయాను. మరిన్ని సార్లు ఆ సమాచారాన్ని క్రాస్ చెక్ చేయించాకే హెచ్-ఫైల్స్ను నిర్ధారణకు వచ్చాను.హరియాణాలో జరిగిన ఓట్లచోరీ గురించి నేను 100 శాతం ఆధారాలతో మాట్లాడుతున్నాను. దేశంలోని ప్రజాస్వామిక ప్రక్రియ ఏమైందో ఈసీ చెప్పాలి. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ను ఓడించేందుకే ఇదంతా చేశారు. 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్కు రెండు రోజుల ముందు




సీఎం నయాబ్ సైనీ చిరునవ్వులు చిందిస్తూ, ఈ ఎన్నికల్లో గెలవడానికి తమకొక 'వ్యవస్థ' ఉందని చెప్పారు. ఆ వ్యాఖ్యను అందరూ గుర్తు చేసుకోవాలి" అని రాహుల్ గాంధీ తెలిపారు.

**వెంటనే స్పందించిన ఈసీ :** ఈ సంచలన ఆరోపణలతో రాహుల్ గాంధీ మీడియా సమావేశం కొనసాగుతుండగానే ఎన్నికల సంఘం(ఈసీ) అధికార వర్గాలు స్పందించాయి. హరియాణాలో ఓటర్ల జాబితాలపై ఒక్క అప్పీల్ కూడా దాఖలు కాలేదని వారు స్పష్టం చేశారు. ఎన్నికల టైంలో పోలింగ్ బూత్లలో కాంగ్రెస్ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ఈసీ అధికారులు ప్రశ్నించారు. ఎవరైనా వ్యక్తి ఇప్పటికే వేరొక చోట ఓట్లు వేసి ఉంటే అభ్యంతరం తెలపాల్సిన బాధ్యత కాంగ్రెస్ ఏజెంట్లపై ఉంటుందన్నారు. ఎవరైనా ఓటరు సమాచారంపై సందేహాలున్నా కాంగ్రెస్ ఏజెంట్లు అడగొచ్చని సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని రాహుల్ గాంధీని ఈసీ కోరింది. దేశ పౌరసత్వాన్ని తనిఖీ చేస్తూనే డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, వలస వెళ్లిపోయిన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించడంలో తప్పేం ఉందని ఎన్నికల సంఘం ప్రశ్నించింది. ఈ ప్రక్రియను కూడా రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారా అని నిలదీసింది.

# జమ్మూకశ్మీర్‌లో ఆపరేషన్ ఛత్రు

- ఉగ్రవాదులను చుట్టుముట్టిన భద్రతా దళాలు
- ఇరువర్గాల నడుమ మధ్య భారీగా ఎదురుకాల్పులు



జమ్ము: జమ్మూకశ్మీర్లో భద్రతా బలగాలు బుధవారం ఆపరేషన్ ఛత్రు ను చేపట్టాయి. కిష్తివాడ్ జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. దీంతో సైనికులకు, ఉగ్రవాదులకు మధ్య భారీగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.కిష్తివాడ్లోని ఛత్రు ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు కొన్ని నెలలుగా నక్కి ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న వెంటనే భారత సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్, కశ్మీర్ పోలీసుల సంయుక్త బృందాలు తెల్లవారుజామున సెర్చ్ ఆపరేషన్ను ప్రారంభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదులను గుర్తించిన భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశ అధ్యక్షురాలికి లైంగిక వేధింపులు

**మెక్సికోలో నడి రోడ్డుపై అమానుష సంఘటన**



మెక్సికోలో అమానుష సంఘటన చోటుచేసుకుంది. ఆ దేశ అధ్యక్షురాలికే నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదురయ్యాయి. ఇంతకీ అసలేం జరిగిందో తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. ఇక వివరాల్లోకి వెళ్తే.. మెక్సిసో అధ్యక్షురాలు క్లాడియా షీన్బామ్ మంగళవారం ఓ బహిరంగ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ ప్రజలతో మాట్లాడుతోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి ఆమెపై చేయి వేస్తూ ముద్దు పెట్టుకోబోయాడు. అలాగే ఆమె ఛాతీ భాగాన్ని ముట్టుకోబోయాడు. దీంతో వెంటనే అధ్యక్షురాలి భద్రతా సిబ్బంది అతడిని పక్కకు నెట్టి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు దీనిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ

- అమెరికన్ల జేబులకు చిల్లు, భారీగా పెరిగిన ఇంటి ఖర్చులు
- వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని

**తాజా సర్వేలో వెల్లడి**



వాషింగ్టన్ : అమెరికాకు ఆదాయాన్ని తెచ్చేందుకు ట్రంప్ విధించిన టారీఫ్లు ఇప్పుడు ఆ దేశ ప్రజలకు శాపంగా మారాయి. టారిఫ్ల దెబ్బకు తమ జేబులకు చిల్లులు పడి, జీవన వ్యయం పెరిగిందని ఆ దేశ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.సుంకాల ప్రభావం తమ కుటుంబ బడ్జెట్పై తీవ్రంగా పడిందని ఎక్కువ మంది అమెరికన్లు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ విధించిన టారిఫ్ల ప్రభావం అమెరికన్ల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపించిందన్న అంశాలపై ఏబీసీ న్యూస్, వాషింగ్టన్ పోస్ట్, ఇప్సోస్ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.ట్రంప్ టారిఫ్ వల్ల అమెరికన్ల ఇంటి ఖర్చులు భారీగా పెరిగినట్లు ఈ సర్వే నివేదించింది. అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంలో ఈ టారిఫ్లు విఫలమైనట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నట్లు సర్వే పేర్కొంది. ట్రంప్ సర్కారు భారత్తో సహా పలు దేశాలపై అధిక టారిఫ్లను విధించింది. ఈ సుంకాల విధానం ధరల పెరుగుదలకు దారితీసి, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని 65 శాతం మంది అమెరికన్లు అభిప్రాయపడ్డారు.ఈ సర్వేలో రాజకీయ పార్టీలు కూడా పాల్గొన్నాయి. ఈ అధిక టారిఫ్ల ప్రభావం అమెరికా అంతటా కనిపిస్తోందని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు చెప్పడం గమనార్హం. డెమొక్రాట్లలో 89% మంది, స్వతంత్రుల్లో 73% శాతం మంది, రిపబ్లికన్లు 52% మంది సుంకాల వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడిందని అభిప్రాయపడ్డారు. అశ్చర్యకరంగా ప్రజల కిరాణా బిల్లులు పెరిగాయని చెప్పిన పార్టీలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు చెందిన రిపబ్లికన్లు కూడా ఉండటం గమనార్హం.సర్వేలో వెల్లడైన కీలక అంశాలు సగటున పది మందిలో ఏడుగురు (సుమారు 70 శాతం) అమెరికన్లు గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కిరాణా సామాగ్రిపై ఎక్కువ ఖర్చు చేస్తున్నామని చెప్పారు.సుమారు 60 శాతం మంది విద్యుత్, గ్యాస్ వంటి యుటిలిటీ బిల్లులు పెరిగాయని తెలిపారు.దాదాపు 40 శాతం మంది ఆరోగ్యం, ఇంటి అద్దె, ఇంధనం వంటి ఖర్చులు కూడా పెరిగాయని వెల్లడించారు.పురుషులతో పోలిస్తే మహిళలు చాలా విభాగాల్లో ఎక్కువ ఖర్చు భారాన్ని ఎదుర్కొంటున్నట్లు సర్వే నివేదిక చెబుతోంది.భారత్ నుంచి భారీగా తగ్గిన ఎగుమతులు అమెరికా తన అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన భారత్పై 50 శాతం వరకు టారిఫ్లు విధించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రజల ఇంటి ఖర్చుల పెరగడానికి భారత్పై విధించిన అధిక సుంకాలు కూడా ప్రధానం కారణంగా కనిపిస్తున్నాయి.అధిక సుంకాల వల్ల భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు మే 2025 నుంచి సెప్టెంబర్ 2025 మధ్యకాలంలో 37.5 శాతం పడిపోయాయినట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) పేర్కొంది. ఎగుమతులు తగ్గడం వల్లే అమెరికాలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.అల్యూమినియం 37 శాతం, రాగి 25 శాతం, ఆటో విడిభాగాలు 12 శాతం, ఇనుము-ఉక్కు 8 శాతం .

# క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్‌లో భారతీయ సంస్థలు

- సంఖ్య పెరగటంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని!
- టాప్ 100లో నిలిచిన ఢిల్లీ, బెంగళూరు



లండన్ కేంద్రంగా పనిచేసే క్యూఎస్ సంస్థ తాజాగా విడుదల చేసిన ఆసియా-2026 విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్లో భారత్ మరోసారి ప్రతిష్ఠాత్మక స్థానం దక్కించుకుంది. దేశంలోని ఐదు ఇండియన్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ () ఢిల్లీ, మద్రాస్, బాంబే, కాన్పూర్, ఖరగ్పూర్ తో పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ , బెంగళూరు ఢిల్లీ విశ్వవిద్యాలయాలు టాప్-100లో చోటు దక్కించుకున్నాయి.ఈ ఏడాది మొత్తం భారతదేశానికి చెందిన 7 విద్యాసంస్థలు టాప్-100లో, 20 సంస్థలు టాప్-200లో, అలాగే 66 సంస్థలు టాప్-500లో నిలిచాయి. హాంకాంగ్ విశ్వవిద్యాలయం ఆసియా ర్యాంకింగ్స్లో తొలి స్థానంలో నిలిచింది. భారతీయ సంస్థల్లో ఐఐటీ ఢిల్లీ 59వ స్థానంతో దేశంలో అత్యుత్తమ ర్యాంకును సాధించింది. ఇది 5 ఏళ్లగా వరుసగా ఈ స్థానంలోనే కొనసాగుతూ ఉంది.క్యూఎస్ నివేదిక ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే 36 భారతీయ సంస్థలు తమ ర్యాంకులను మెరుగుపర్చుకోగా, 16 యథాతథంగా ఉన్నాయి. అదే సమయంలో, మొత్తం 41 భారతీయ విశ్వవిద్యాలయాలు టాప్ 80వ శాతంలో చోటు దక్కించుకున్నాయి. ముఖ్యంగా 'స్టాఫ్ విత్ పీహెచ్డీ' విభాగంలో భారత్ ఆసియా వ్యాప్తంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని క్యూఎస్ తెలిపింది.క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్లో భారతీయ విశ్వవిద్యాలయాల సంఖ్య పెరగటంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎక్స్లో పోస్టు చేశారు. ముఖ్యంగా పరిశోధన, ఆవిష్కరణలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని రాసుకొచ్చారు.

**అప్పుడు వరల్డ్ ర్యాంకింగ్స్లో కూడా!**

ఐఐటీ ఢిల్లీ గత రెండేళ్లు వరుసగా 197, 150వ స్థానంలో నిలిచింది. ఈసారి ర్యాంకింగ్స్లో 70స్థానాలు మెరుగుపరుచుకుని 123వ స్థానంలో ఉంది. ఉద్యోగ కల్పనలో (50వ స్థానం), సైటేషన్స్ (86వ ప్లేస్), సస్టైనబిలిటీ (172వ స్థానం), అకడమిక్ రెప్యుటేషన్ (142వ ప్లేస్)లో ఉంది. దీంతో ర్యాంకింగ్స్లో మెరుగుపడింది. అమెరికాకు చెందిన జార్జియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కలిసి ఐఐటీ ఢిల్లీ 123వ ర్యాంక్ను సంయుక్తంగా పంచుకుంది.

**తగ్గిన ఐఐటీ బాంబే ర్యాంకు :** క్యూఎస్ ర్యాంకింగ్స్ - 2025లో 118వ ర్యాంక్తో రాణించిన ఐఐటీ బాంబే ఈసారి కాస్త వెనుకపడింది. 129వ స్థానానికి పడిపోయింది. అయినప్పటికీ అది ప్రపంచంలో టాప్-130లో కొనసాగుతోంది. ఉద్యోగాల కల్పనలో 39వ స్థానంలో ఉంది. అమెరికాకు చెందిన 192, యూకేకి చెందిన 90, చైనాలోని 72సంస్థలు, భారత్ కు చెందిన 54ఉన్నత విద్యాసంస్థలు క్యూఎస్ ర్యాంకింగ్స్లో చోటు సంపాదించుకున్నాయి. క్యూఎస్ ర్యాంకింగ్స్లో భారత యూనివర్సిటీలు నాలుగో స్థానంలో నిలిచాయి. ర్యాంకింగ్స్ చోటు దక్కించుకున్న 8 కొత్త యూనివర్సిటీలు దేశంలోని 11 ప్రభుత్వ, ఆరు ప్రైవేట్ యూనివర్సిటీలు ఈ ఏడాది తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాయి. ఐఐటీ మద్రాస్ 47 స్థానాలు మెరుగుపరుచుకుని మొదటిసారిగా టాప్ 200లోకి ప్రవేశించింది. ప్రస్తుతం 180వ స్థానంలో నిలిచింది. షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (503వ స్థానం), చండీగఢ్ యూనివర్సిటీ (575వ స్థానం), బిర్లా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ 668వ స్థానంలో ఉంది. ఈసారి క్యూఎస్ ర్యాంకింగ్స్ జాబితాలో ఎనిమిది భారతీయ విద్యాసంస్థలు కొత్తగా ప్రవేశించాయి.

# ఫిలిప్పీన్స్‌లో కల్మెగి తుఫాను బీభత్సం

- ఇళ్ల పైకి చేరి రక్షించాలంటూ వేడుకుంటున్న జనం
- 85 మంది మృతి



ఫిలిప్పీన్స్: ఫిలిప్పీన్స్లో కల్మెగి తుఫాను బీభత్సం సృష్టించింది. సెబు, ఈస్టర్న్ సమర్, సదరన్ లేయ్టే, బోహూల్, సగే, గుయిమరస్, పలవాన్ ప్రాంతాలపై ఈ తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. సుమారు 40 మందికి పైగా చనిపోయినట్లు అధికారులు తెలిపారు. సెబు ప్రావిన్స్లో ప్రభావం అధికంగా ఉందన్నారు. భారీ వరదల కారణంగా జనం ఇళ్లపైకి చేరి.. రక్షించాలంటూ అధికారులను వేడుకుంటున్నారు. వరదల కారణంగా రోడ్లపైకి చెత్తాచెదారం భారీగా చేరడంతో ముందుకు కదలడానికి వీల్లేని పరిస్థితులున్నాయని అధికారులు అంటున్నారు. వరద ఉధృతి తగ్గేదాకా రెస్క్యూ ఆపరేషన్లు అసాధ్యమంటున్నారు. వరద నీళ్లలో కార్లు, కంటైనర్లు తేలియాడుతున్నాయి. భారీ ఈదురు గాలులతో వందలాదిగా ఇళ్లపై కప్పులు లేచిపోయాయని స్థానికులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యల కోసం వెళ్లిన ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు తెలిపారు. 186 డొమెస్టిక్ విమాన సర్వీసులను రద్దు చేసిన అధికారులు.

కల్మెగి నేపథ్యంలో ప్రభుత్వం ముందు జాగ్రత్తగా సుమారు 4 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సముద్రంలో అలలు భారీగా ఎగిసిపడుతుండడంతో.. బోట్లు, ఫెర్రీలను నిలిపివేసింది. దీంతో.. ఐల్యాండ్స్ మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో 3 వేల 500 మంది ప్రయాణికులు పోర్టుల్లో ఎక్కడివారు అక్కడే నిలిచిపోయారు. దాదాపు 186 డొమెస్టిక్ రద్దు చేశారు.

# భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు'

**రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్‌సింగ్ కౌంటర్**



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విరుచుకుపడ్డారు. భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దని విమర్శించారు. సైనికులకు ఒకే మతం ఉందని, అదే సైన్య ధర్మమని అన్నారు. దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా, సైనికులు ధైర్యం, శౌర్యం ప్రదర్శించి భారత్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భారత సైన్యం అగ్రవర్ణాల గుప్పిట్లో ఉందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు రాజ్ నాథ్ కౌంటర్ ఇచ్చారు."దేశంలో రిజర్వేషన్ ఉండాలి. బీజేపీ కూడా రిజర్వేషన్లకు మద్దతు ఇస్తుంది. పేదలకు రిజర్వేషన్లు ఇచ్చాం. కానీ మన సైనిక సైనికులకు ఒకే మతం ఉంది. ఆ మతం సైన్య ధర్మం. ఇది తప్ప వేరే మతం లేదు. మన సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగకండి. కుల, మత రాజకీయాలు దేశానికి చాలా హాని కలిగించాయి. సమాజంలోని అన్ని వర్గాలను అండగా ఉండాలనేది మా ఆలోచన. కులం, తెగ లేదా మతం ఆధారంగా వివక్ష చూపడం మాకు ఇష్టం లేదు.



"గడియారాన్ని చూడకండి.అది చేసేది చేయండి. ముందుకు సాగండి."

- సామ్ లెవెన్సన్



"వెయ్యి మైళ్ల ప్రయాణం ఒకే అడుగుతో ప్రారంభమవుతుంది."

- లావో ట్జు



"మన వెనుక ఉన్నది మరియు మన ముందు ఉన్నది మనలో ఉన్నదానితో పోలిస్తే చాలా చిన్న విషయాలు."

- రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



# వరల్డ్ ట్రావెల్ మార్కెట్ లండన్ 2025 ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన ట్రావెల్ మరియు టూరిజం కార్యక్రమం అయిన వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ( డబ్ల్యూ టీ ఎం ) లండన్ బుధవారం రోజు ఎక్సెల్ లండన్‌లో అధికారికంగా ప్రారంభమైంది. ఇది నవంబర్ 6 వరకు కొనసాగుతుంది. అత్యంత పెద్దదైన ఈ కార్యక్రమం, "మారుతున్న ప్రపంచంలో ప్రయాణాన్ని పునఃసృష్టిస్తోంది" అనే థీమ్ ను విడుదల చేసింది. 2025 ఎడిషన్ పెరిగిన ఫ్లోర్ స్పేస్ మరియు రికార్డు సంఖ్యలో ఎగ్జిబిటర్లను కలిగి ఉంది. డబ్ల్యూ టీ ఎం లో తెలంగాణ టూరిజం శాఖ స్టాల్ ని ఏర్పాటు చేసింది.ఈ స్టాల్ ను లండన్ లోని ఇండియా డిప్యూటీ కమీషనర్ కార్తీక్ పాండే ప్రారంభించారు. అంతర్జాతీయ పర్యాటక భవిష్యత్తు కోసం అజెండాను రూపొందించడానికి డబ్ల్యూ టీ ఎం ఒక ముఖ్యమైన వేదిక. 24 ముఖ్యమైన సంస్థ ప్రతినిధులు తెలంగాణ టూరిజం తో కలిసి పని చెయ్యటానికి ఆసక్తి చూపుతున్నారు.

వారిలో ముఖ్యమైన ట్రావెల్ మీడియా ప్రతినిధులు,టూర్ ఆపరేటర్స్,మెడికల్ టూరిజం సంస్థలు పాల్గొన్నాయి.ప్రత్యేక టూరిజం కార్యక్రమాలు అయిన కలినరీ,హాట్ ఎయిర్ బలూన్ మొదలైన సంప్రదింపులు జరిగాయి.

తెలంగాణ లో అమలవుతున్న నూతన పర్యాటక విధానాన్ని పలువురు ప్రశంసించారు.వారితో తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు ,టూరిజం కన్సల్టెంట్స్ దిల్లేశ్వరి,ఫరాజ్ పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

● కోర్టు తీర్పుల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు ● ప్రభుత్వానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు.

బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని,గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని,ఇంటి స్థలం పొందకుండానే చాలా మంది చనిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## పత్తి సంచులు తడిచిన ఘటనపై
# మంత్రి తుమ్మల విచారణకు ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారీ వర్షం కారణంగా వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో మొన్న 4వ తేదీన పత్తి సంచులు తడిసిన ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచారణ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీ భాయి గారి సూచనలతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణలో 7329 బస్తాల పత్తిలో 59 బస్తాలు మాత్రమే తడిసినట్టు తేలింది. తడిసిన పత్తిని సిబ్బంది సహాయంతో ఆరబెట్టి అదే రోజున కొనుగోలు చేశారు. విచారణ నివేదిక ప్రకారం రైతులకు ఎటువంటి ఆర్థిక నష్టం జరగలేదు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ నివేదికను మంత్రికి మార్కెటింగ్ డైరెక్టర్ సమర్పించారు.

# "సేఫ్ విత్ డాగ్స్" ప్రచారం

## ప్రారంభించిన హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి తెలంగాణ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "సేఫ్ విత్ డాగ్స్" ప్రచారాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ కెనైన్ క్లబ్ (హెచ్‌సీసీ ) సహకారంతో నిర్వహించిన ఈ ప్రచారం, బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల యాజమాన్యం మరియు ప్రజలు మరియు కుక్కల మధ్య శాంతియుత సహజీవనం కోసం హైదరాబాద్‌ను ఒక నమూనా నగరంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని హైదరాబాద్ కెనైన్ క్లబ్ గౌరవ కార్యదర్శి శ్రీ ఫిలిప్ బట్ ఈరోజు ఇక్కడ విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో వెల్లడించారు. పాల్గొనే సంస్థలు అధికారిక ధృవీకరణను మరియు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 'సేఫ్ విత్ డాగ్స్ పార్టనర్' స్టిక్కర్‌ను పొందుతాయి. అవి హైదరాబాద్ సేఫ్ విత్ డాగ్స్ డైరెక్టరీలో కూడా జాబితా చేయబడతాయి, ఇది సమాజ భద్రత మరియు జంతు సంక్షేమం పట్ల వారి నిబద్ధతను సూచిస్తుంది. మొదటి బ్యాచ్ భాగస్వాములను 2025 నవంబర్ 8 , 9 తేదీల్లో నర్సింగ్గిలోని ఓం కన్వెన్షన్‌లో జరగనుంది. రాబోయే హైకాన్ డాగ్ షోలో చేర్చి శిక్షణ ఇస్తారు. పెంపుడు జంతువుల వ్యాపారాలు మరియు సంస్థలు ఓరియంటేషన్ సెషన్‌లకు హాజరై, నగరవ్యాప్తంగా జరిగే ఈ ఉద్యమంలో చేరడానికి హైకాన్‌లో నమోదు చేసుకోవాలని ప్రోత్సహించబడ్డాయి. "సేఫ్ విత్ డాగ్స్ అనేది పెంపుడు జంతువుల గురించి మాత్రమే కాదు – ఇది ప్రజల గురించి" అని హైదరాబాద్ కనైన్ క్లబ్ ప్రతినిధి అన్నారు. "కలిసి పనిచేయడం ద్వారా, మనం హైదరాబాద్‌ను మానవులకు జంతువులకు మరింత సురక్షితంగా మరియు కరుణతో కూడినదిగా మార్చగలము." అని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. "సేఫ్ విత్ డాగ్స్" అనేది కుక్కలతో సురక్షితంగా మరియు నమ్మకంగా సంభాషించడంపై కమ్యూనిటీలకు అవగాహన కల్పించడం, బహిరంగ ప్రదేశాల్లో భయం సంఘర్షణను తగ్గించడం మరియు సానుభూతి మరియు బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల పెంపకాన్ని పెంపొందించడం. ఈ చొరవలో భాగంగా, క్లబ్ "సేఫ్ విత్ డాగ్స్ పార్టనర్ ప్రోగ్రామ్"ను ప్రవేశపెట్టింది, ఇది పెంపుడు జంతువుల దుకాణాలు, గ్రూమింగ్ సెలూన్లు, వెటర్నరీ క్లినిక్‌లు, కేఫ్‌లు మరియు బోర్డింగ్ సెంటర్‌లతో సహా బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల స్థావరాలను గుర్తిస్తుంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకట్, హైదరాబాద్ కనైన్ క్లబ్ మేనేజింగ్ కమిటీ, దాని అధ్యక్షుడు మరియు గౌరవ కార్యదర్శి ఫిలిప్ బట్ పాల్గొన్నారు.

## ప్రతి హామీ నెరవేర్చుతాం...
# ఆందోళన వద్దు

● ఓర్వలేకే మాపై ప్రతిపక్షాల విమర్శలు
● జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతామని, ప్రతి పక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావొద్దని ప్రజలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి... అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఎల్లారెడ్డి గూడ, కమలాపురి కాలనీ, ఇమాంగూడ, జయప్రకాష్ నగర్, తవాక్కల్ నగర్, అలీ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇంటింటికి తిరిగి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మా అభివృద్ధి, సంక్షేమ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతుంటే, అది చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాపై దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

# బంబోలిం హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం

## సెపక్‌టాక్రా అధ్యక్షుడు యోగేందర్ దహియా, కోచ్ అంకిత్ కుమార్ మృతి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గోవా బంబోలిం హైవేలో మంగళవారం అర్ధరాత్రి 1 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సెపక్‌టాక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) అధ్యక్షుడు యోగేందర్ సింగ్ దహియా (52, ఢిల్లీ), కోచ్ అంకిత్ కుమార్ బలియాన్ అక్కడికక్కడే మృతి చెందారు. ఎదురుగా వచ్చిన ట్యాంకర్ ఢీకొవడంతో వారు ప్రయాణిస్తున్న రెంట్-ఎ-కార్ పూర్తిగా నలిగిపోయింది. అతివేగం, నియంత్రణ కోల్పోవడం కారణంగా ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలు జీఎంసీకి తరలించి పోస్ట్‌మార్టంకు అప్పగించారు. కేసు నమోదైంది. యోగేందర్ దహియా ఎస్‌టీఎఫ్ఐ అధ్యక్షుడిగా, ఏషియన్ సెపక్‌టాక్రా ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా, ఐఎస్ఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్‌గా 2017 నుంచి సేవలందించారు. 2025 మార్చి బీహార్ వరల్డ్ కప్‌ను భారత్‌కు తెచ్చిన ఘనత ఆయనదే. అంకిత్ కుమార్ జాతీయ కోచ్, రిఫరీగా పనిచేశారు.

అంతర్జాతీయ సంతాపం

ఐఎస్ఎఫ్ఐఎఫ్ అధ్యక్షుడు బాన్‌పై లోర్‌ప్రిపట్ (బ్యాంకాక్, థాయిలాండ్), ఏషియన్ సెపక్‌టాక్రా ఫెడరేషన్ అధ్యక్షుడు దాతుక్ అబ్దుల్ హలీం కాదర్ (సింగపూర్), సౌత్ ఏషియా సెపక్‌టాక్రా ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేమ్ రాజ్, ఎస్‌టీఎఫ్ఐ జాయింట్ సెక్రెటరీ, తెలంగాణ సెపక్‌టాక్రా అధ్యక్షుడు పెరిక సురేష్ తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో ఆర్‌ఎండి డీన్‌గా ప్రొఫెసర్ దేవ ప్రియకుమార్ నియామకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐఐటీ హైదరాబాద్) తన కొత్త పరిశోధన %d% అభివృద్ధి డీన్‌గా ప్రొఫెసర్ యు. దేవ ప్రియకుమార్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ప్రొఫెసర్ సివి జవహర్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. వరుసగా రెండు పర్యాయాలు ఆ పదవిలో కొనసాగారు. ప్రొఫెసర్ దేవ ప్రియకుమార్ ఐఐఐటీ హైదరాబాద్‌లో టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ అయిన ఐహబ్-డేటాకు ప్రొఫెసర్ మరియు వ్యవస్థాపక ప్రాజెక్ట్ డైరెక్టర్. ఇటీవల వరకు, ఆయన సెంటర్ ఫర్ కంప్యుటేషనల్ నేచురల్ సైన్సెస్ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్ అధిపతిగా కూడా పనిచేశారు. ఆయన పరిశోధనలో కెమిస్ట్రీ మరియు బయాలజీలో ఏఐ అప్లికేషన్లు, కంప్యూటర్-ఎయిడెడ్ డ్రగ్ డిజైన్ మరియు హెల్త్‌కేర్ కోసం ఏఐ ఉన్నాయి. ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్‌లో 150 కి పైగా ప్రచురణలతో, ప్రొఫెసర్ ప్రియకుమార్ పరిశోధన అతనికి కెమికల్ రిసెర్చ్ సొసైటీ ఆఫ్ ఇండియా మెడల్, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ మెడల్, ఇన్నోవేటివ్ యంగ్ బయోటెక్నాలజిస్ట్ అవార్డు మరియు జపాన్ సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ సైన్స్ ఇన్విటేషన్ ఫెలోషిప్ వంటి అనేక ప్రతిష్టాత్మక గుర్తింపులను సంపాదించిపెట్టింది . ఈ నియామకంపై ఆయనను అభినందిస్తూ, ఐఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్ కె. శుక్లా మాట్లాడుతూ, "ప్రొఫెసర్ దేవ ప్రియకుమార్ నాయకత్వం మరియు పరిశోధనా నైపుణ్యం ఐఐఐటీ హైదరాబాద్ యొక్క అంతర్ విభాగ పరిశోధన సంస్కృతిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి. ప్రాథమిక మరియు అనువాద పరిశోధన రెండింటిలోనూ ఆయన దార్శనికత మరియు లోతైన నిశ్చితార్థం మా పరిశోధన మరియు అభివృద్ధి ప్రయత్నాలను తదుపరి దశ ఆవిష్కరణ మరియు సామాజిక ప్రభావం వైపు నడిపించడానికి ఆయనను ఆదర్శవంతమైన ఎంపికగా చేస్తాయి" అని అన్నారు. తన కొత్త పాత్రను అభినందిస్తూ, ప్రొఫెసర్ దేవ ప్రియకుమార్ మాట్లాడుతూ, "పరిశ్రమ మరియు ప్రభుత్వ సంస్థల నుండి పరిశోధన సమూహాల సహకారాలతో పరిశోధన మరియు అభివృద్ధిలో దాని అత్యుత్తమ ప్రతిభకు ట్రిపుల్ ఐటీ ప్రసిద్ధి చెందింది. సంస్థ యొక్క పరిశోధన ప్రయత్నాలను ముందు నుండి నడిపించే బాధ్యత నాకు అప్పగించబడినందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. పరిశోధన సామర్థ్యాన్ని విస్తరించడం, నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి దొరలలో పొత్తొసగం మరియు పరిశోధన ఫలితాలను అనువదించడాన్ని తీవ్రతరం చేయడం అనే మా విస్తృత దృష్టి వైపు పనిచేయడానికి కృషి చేస్తున్నాను.

# డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

## బెంబేలెత్తిపోయిన ప్రయాణికులు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే తెలంగాణలో మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ అవడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# తెలుగు రాష్ట్రాల్లోకి మరో జాతీయ పార్టీ

● నేషనల్ పీపుల్స్ పార్టీ రెండు రాష్ట్రాల కో-ఆర్డినేటర్‌గా గవ్వల భరత్ ● పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేమ్స్ సంగ్మా చేతుల మీదుగా నియామక పత్రం
● పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గవ్వల భరత్ కుమార్ ● గిరిజనులకు 100 శాతం అక్షరాస్యతే లక్ష్యం
● యువతను రాజకీయాల్లోకి వచ్చేలా కార్యక్రమాలను చేపడతామని వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు మేఘాలయ రాష్ట్ర ముఖ్యమంత్రి కొన్రాడ్ కే.సంగ్మా ఆదేశాల మేరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల కోఆర్డినేటర్ గా గవ్వల భరత్ కుమార్ ను నేషనల్ పీపుల్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేమ్స్ సంగ్మా చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది. తెలంగాణకు చెందిన గవ్వల భరత్ కుమార్ గతంలో బీజేపీ జాతీయ యువజన విభాగం అధ్యక్షులుగా పనిచేసిన అనుభవము ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రెండు రాష్ట్రాల్లోని యువతలో గట్టిపట్టున్న నాయకుడు భరత్ అందుకోసం నేషనల్ పీపుల్స్ పార్టీ రెండు రాష్ట్రాల కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తెలంగాణ, ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ గా నియమించినందుకు నేషనల్ పీపుల్స్ పార్టీ అధ్యక్షులు మేఘాలయ రాష్ట్ర ముఖ్యమంత్రి కొన్రాడ్ కె సంగ్మాకి పీపుల్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేమ్స్ సంగ్మాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నేషనల్ పీపుల్స్ పార్టీ ముఖ్య లక్ష్యం యువత రాజకీయాల్లోకి రావాలని అంశంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి రెండు రాష్ట్రాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లో ఉన్న యువతకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. నేటి యువత రేపటి భవిష్యత్తు యువతకు రాజ్యాంగపరంగా తమకు రావలసిన హక్కుల కోసం ప్రజల కోసం పోరాటం చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తామని తెలియజేశారు. రెండు రాష్ట్రాల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టపరచి స్థాయిలో చేపడుతూ అన్ని వర్గాలను కలుపుకొని పోతామని తెలిపారు. ముఖ్యంగా గిరిజనుల విద్యకు దూరమై మానవ సమాజానికి దూరంగా బ్రతుకుతున్నారని వారికి 100% గిరిజనులకు అక్షరాస్యతే దిశగా చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు. నిరుద్యోగ సమస్యను రూపుమాపటానికి నిరుద్యోగుల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని తెలియజేశారు. నేషనల్ పీపుల్స్ పార్టీ కార్మికుల కోసం కర్షకుల కోసం మహిళల కోసం ఉద్యోగుల కోసం నిరుద్యోగ యువత కోసం రాజీలేని పోరాటం చేసే విధంగా ముందుకు వెళ్తామని, అతి త్వరలోనే రెండు రాష్ట్రాల్లో నేషనల్ పీపుల్స్ పార్టీ ప్రజలలోకి వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గవ్వల భరత్ కుమార్ ను పలువురు అభినందించారు. తెలుగు రాష్ట్రాల్లో నేషనల్ పీపుల్స్ పార్టీ కోఆర్డినేటర్ గా ఎన్నిక కావడం గొప్ప విషయం అని పలువురు కొనియాడారు. సందర్భంగా నేషనల్ పీపుల్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి భోగేజీ,ఉపాధ్యక్షులు కూలి, యూత్ ప్రెసిడెంట్ నిక్కీజ్, మహిళా అధ్యక్షురాలు అన్నీజ్, గవ్వల భరత్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫీజు బకాయిలు చెల్లించే వరకు కాలేజీలు బంద్

## ప్రైవేట్ కాలేజీల అసోసియేషన్ ప్రకటన

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గతకొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. బకాయిలు చెల్లించాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీలు బంద్‌కు పిలుపునివ్వగా ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమస్యను సద్దుమణిగించింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని.. మొత్తం బకాయిల్లో 50 శాతం కచ్చితంగా చెల్లించాలని మరోసారి ప్రైవేట్ కాలేజ్ యాజమాన్యాలు సమ్మెకు దిగాయి.

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కోసం ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు బంద్ పాటిస్తున్నాయి. 2000 వేలకు పైగా వృత్తివిద్యా కాలేజీలతో పాటు బీఈ, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి. కీలకమైన సెమిస్టర్ పరీక్షలను సైతం మెజార్టీ కాలేజీలు బైకాట్ చేశాయి. బుధవారం మరోసారి సైతం విజయవంతంగా సాగిన బంద్ పై ఉన్నత విద్య సంస్థల సమాఖ్య స్పందించి... ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్లో ప్రభుత్వం ఇస్తానన్న 50 శాతం నిధులు ఇచ్చేవరకు విరమించేది లేదంటూ స్పష్టం చేశాయి. మంగళవారం ప్రభుత్వం చర్చలకు పిలిస్తే వెళ్లామని ఆయన సర్కారు ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదని తెలిపింది. కార్యాచరణలో భాగంగా ఈ నెల 8న ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మందితో అధ్యాపక సిబ్బంది సభ నిర్వహిస్తామంటూ కాలేజ్ యాజమాన్యాలు పోస్టర్ విడుదల చేశాయి.

ఫీజు సంస్కరణల కమిటీపై అభ్యంతరం...

ఫీజు రీయింబర్స్ మెంట్ సంస్కరణల కోసం ప్రభుత్వం పదిహేను మందితో వేసిన కమిటీపై ఉన్నత విద్య సంస్థల సమాఖ్య సంతోషం అంటూనే అందులోని ఇద్దరు సభ్యులపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సంఘంలోని వీరి వ్యక్తులను కమిటీలో వేయడం వల్ల కాలయాపన అవుతుందని. ఆ ఇద్దరిని తొలగించాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు ఉన్నత విద్యాసంస్థల ఫెడరేషన్ తెలిపింది. టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేనపైనా ఉన్నత విద్య సంస్థల సమాఖ్య ఫైర్ అయింది. బంద్ పాటిస్తున్న కాలేజీలను దేవసేన బెదిరిస్తున్నారని... ఆమెను విద్యాశాఖ నుంచి బదిలీ చేయాలని కోరారు. దేవసేన యూజ్ లెస్ కాలేజ్ అంటూ నోరుజారిందని ఫతి ప్రెసిడెంట్ రమేష్ బాబు మండిపడ్డారు. దాదాపు 2వేలకు పైగా కాలేజీలకు రావాల్సిన 10 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్లో యాభై శాతం అంటే 5వేల కోట్లు ఇవ్వాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. అప్పటివరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశాయి. 10 లక్షల మంది విద్యార్థులతో ఈ నెల 11న నగర శివారులో చలో హైదరాబాద్ పేరుతో భారీ బహిరంగ సభతో నిరసన తెలియజేస్తామని ఫతి తెలిపింది.

# విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణకు ఎన్‌సీసీఓఈఈఈ డిమాండ్

## వచ్చే జనవరి 30 న ఢిల్లీలో విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల భారీ ర్యాలీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ ఉద్యోగులు మరియు ఇంజనీర్ల జాతీయ సమన్వయ కమిటీ (ఎన్‌సీసీఓఈఈఈ ) ఆధ్వర్యంలో ముంబైలో జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణను కొనసాగించే విద్యుత్ (సవరణ) బిల్లు 2025ను ఉపసంహరించకపోతే, దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు వచ్చే జనవరి 30 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిల భారత విద్యుత్ ఇంజనీర్ల సమాఖ్య అధ్యక్షుడు శైలేంద్ర దూబే, ప్రధాన కార్యదర్శి పి. రత్నాకర్ రావు, నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ %d% ఇంజనీర్స్ ముఖ్య నాయకులు మోహన్ శర్మ, సుదీప్ దత్తా, కె. అశోక్ రావు, కృష్ణ భోయార్, లక్ష్మణ్ రాథోడ్, సంతోష్ ఖమ్మర్, సంజయ్ ఠాకూర్ తదితరులు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించేందుకు రైతులు, వినియోగదారుల సంఘాలతో ఐక్య ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ఎన్‌సీసీఓఈఈఈ నిర్ణయించింది. ఈ ఐక్య ఫ్రంట్ తొలి సమావేశం డిసెంబర్ 14, 2025న ఢిల్లీలో జరుగనుంది. జనవరి 30 ర్యాలీకి సన్నద్ధం చేసేందుకు, నవంబర్ 15 నుండి జనవరి 25 వరకు అన్ని రాష్ట్రాల్లో విద్యుత్ ఉద్యోగులు, రైతులు, వినియోగదారుల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం జరిగింది. ఏఐపీఈఎఫ్ అధ్యక్షుడు శైలేంద్ర దూబే మాట్లాడుతూ, విద్యుత్ (సవరణ) బిల్లు 2025 ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించాలనుకుంటోందని, దీని వల్ల విద్యుత్ ధరలు పెరిగి రైతులు, సామాన్య ప్రజలు అందుబాటులో ఉండదని తెలిపారు. ఈ బిల్లులోని సెక్షన్లు 14, 42, 43 ద్వారా ప్రైవేట్ కంపెనీలకు ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థల నెట్‌వర్క్‌ను ఉపయోగించే హక్కు కల్పించబడుతుంది, వీలింగ్ ఛార్జీలు నామమాత్రంగా ఉండటంతో ప్రభుత్వ సంస్థలు ఆర్థికంగా దెబ్బతింటాయని అన్నారు. ఈ సవరణ బిల్లులో ప్రైవేట్ కంపెనీలకు యూనివర్సల్ విద్యుత్ సరఫరా బాధ్యత ఉండదని చెప్పారు. దీని ప్రకారం ప్రభావం ఏమిటంటే, ప్రైవేట్ కంపెనీలు లాభదాయకమైన పారిశ్రామిక మరియు వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వ సంస్థల నెట్‌వర్క్‌ను ఉపయోగిస్తాయి. అయితే రైతులకు మరియు గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసే బాధ్యత మాత్రం ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలదే అవుతుంది. ఫలితంగా, ఈ ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలు దివాలా తీయాల్సి వస్తుంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలనేది లేదా ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా డబ్బు ఉండదు. ఈ సవరణ బిల్లు సెక్షన్ 61(జి)లో మార్పులు చేసి, వచ్చే ఐదేళ్లలో క్రాస్-సబ్సిడీని తొలగించాలని ప్రతిపాదిస్తోంది. అంతేకాకుండా, ఈ బిల్లులో విద్యుత్ ధరలు ఖర్చుకు సమానంగా నిర్ణయించాలని ఉందని, అంటే వినియోగదారుడు తక్కువ ధరకు విద్యుత్‌ను పొందబోరని పేర్కొన్నారు. దీని అర్థం ఏమిటంటే, ఒక 6.5 హార్స్‌పవర్ మోటార్‌ను రోజుకు ఆరు గంటలు నడిపితే రైతులు నెలకు కనీసం రూ. 12,000 విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వస్తుంది. అలాగే, పేదరిక రేఖకు దిగువన ఉన్న వినియోగదారులకు విద్యుత్ ధర యూనిట్‌కు కనీసం రూ. 10–12 వరకు పెరుగుతుంది. అంతేకాకుండా, ఈ బిల్లు పవర్ మార్కెట్ మరియు మార్కెట్ ఆధారిత ట్రేడింగ్ వ్యవస్థలను ప్రోత్సహించాలని ప్రతిపాదిస్తుంది, ఇది విద్యుత్ రంగాన్ని వ్యాపారంగా మార్చి లాభాలనే లక్ష్యంగా కలిగి ఉంది. ఇది దీర్ఘకాలిక ఒప్పందాలను అస్థిరతకు గురిచేసే, విద్యుత్ ధరలను మరింత ఊగిసలాటగా మారుస్తుంది. భారత రాజ్యాంగంలోని విద్యుత్ ఉమ్మడి జాబితాలో ఉన్నది. దీని అర్థం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంబంధిత అంశాల్లో సమాన హక్కులు ఉన్నాయి. అయితే, ఈ సవరణ బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ వ్యవహారాల్లో రాష్ట్రాల హక్కులను హరించుకుంటోంది. విద్యుత్ పంపిణీ మరియు ధర నిర్ణయ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష జోక్యం కలుగుతుంది, ఇది ఫెడరల్ స్ట్రక్చర్ అండ్ స్పిరిట్ ఆఫ్ ది కాన్స్టిట్యూషన్ కి విరుద్ధంగా ఉంటుందని తెలిపారు.



# ట్రంప్‌కు
# న్యూయార్క్ షాక్

**నగర మేయర్‌గా భారతీయ మూలాలున్న నేత**
**ట్రంప్‌ను ఓడించే మార్గాన్ని ప్రజలు చూపించారు**
**ట్రంప్‌పై కీలక కామెంట్స్ చేసిన మేయర్ జొహ్రాన్ మమ్‌దాని**



**అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 33 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. దీంతో అమెరికాలోని న్యూయార్క్ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు షాకిస్తూ డెమోక్రటిక్ పార్టీకి చెందిన భారత్-ఉగాండ మూలాలున్న జొహ్రాన్ మమ్దాని న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో విజయం సాధించారు. దీంతో న్యూయార్క్ సిటీ మేయర్‌గా ఎన్నికైన తొలి దక్షిణాసియా మూలాల నాయకుడిగా మాత్రమే కాకుండా, . ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. మరిన్ని విశేషాలలోకి వెళితే....**

న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ విజయం సాధించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్కు షాకిస్తూ జొహ్రాన్ మమ్దాని విజయం సాధించారు. మమ్దాని తల్లి ప్రముఖ భారతీయ దర్శకురాలు మీరా నాయర్. అతని తండ్రి మహ్మద్ మమ్దాని ఉగాండ పౌరుడు. కొలంబియా విశ్వవిద్యాలయంలో మహ్మద్ ప్రొఫెసర్గా పనిచేశారు. మమ్దాని ఉగాండలోని కాంపాలాలో జన్మించారు. అతని 7 ఏళ్ల వయసులో కుటుంబంతో కలిసి న్యూయార్కు వలస వచ్చారు. 2018లో అతనికి అమెరికా పౌరసత్వం లభించింది. బ్రాంక్స్ హై స్కూల్ ఆఫ్ సైన్స్లో చదివి, తరువాత బౌడోయిన్ కళాశాల నుంచి ఆఫ్రికానా స్టడీస్లో డిగ్రీ పూర్తి చేశారు.

**హౌసింగ్ కౌన్సిలర్గా మమ్దాని ప్రస్థానం :** మమ్దాని సామాజిక సేవ ద్వారా స్థానికులకు దగ్గరయ్యారు. ఆర్థికంగా వెనుకబడిన గృహ యజమానులకు సహాయం చేసే హౌసింగ్ కౌన్సిలర్గా ఆయన తన సేవలను అందించారు. 2020లో రాజకీయల్లోకి వచ్చిన ఆయన న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆస్టోరియా వంటి ప్రాంతాలను ప్రాతినిధ్యం వహించారు. అసెంబ్లీలోనే తొలి దక్షిణాసియా మూలాల వ్యక్తిగా నిలిచారు

**మూడు ఖండాలతో బంధం..:** జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

**అమ్మ కథలే ప్రేరణగా.. రాజకీయాల్లోకి :** జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లి దండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు.నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లోఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు.

**ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగినా తప్పని ఓటమి :** మమ్దానిని ఓడించేందుకు అధికార రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగారు. మేయర్ సీటు కోసం స్వయంగా అధ్యక్షుడు రంగంలోకి దిగడంతో ఈ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అంతేకాదు, ఈ ఎన్నికకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత ఏర్పడింది.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా



సిటీలో ఉచిత బస్సు సౌకర్యం, పిల్లలకు సార్వత్రిక వైద్య వసతులు, ఇళ్ల అద్దెల నియంత్రణ వంటి వాటిపై ఇచ్చిన హామీలను నిలుపుకుంటానని జొహ్రాన్ స్పష్టం చేశారు. చీకటి నుంచి వెలుతురు దిశగా న్యూయార్కును నడుపుతానన్నారు.తనకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తానన్నారు. ఈసందర్భంగా తన తల్లిదండ్రులకు జొహ్రాన్ థ్యాంక్స్ చెప్పుకున్నారు. వాళ్లకు బిడ్డగా జన్మించినందుకు గర్వంగా ఉందన్నారు. తానొక ముస్లిం అని తెలిపారు. ముస్లింగా పుట్టినందుకు క్షమాపణ చెప్పడానికి తాను అస్సలు ఒప్పుకోనన్నారు.కాగా, ఉగాండాకు చెందిన స్కాలర్ మహమూద్ మమ్దాని, భారత సినీ నిర్మాత మీరా నాయర్ల కుమారుడే ఈ జొహ్రాన్ మమ్దాని. అమెరికా వాణిజ్య రాజధానిగా పేరొందిన న్యూయార్క్ సిటీ మేయర్ పీఠాన్ని ఓ భారత సంతతి ముస్లిం నేత దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఈ పదవిని పొందిన అతి పిన్న వయస్కుడిగానూ జొహ్రాన్ రికార్డును సొంతం చేసుకున్నారు.

ఎన్నికలకు కొన్ని గంటల ముందు కూడా మమ్దాని ఓడించేందుకు నగర ఓటర్లను ట్రంప్ ఓ రకంగా హెచ్చరించే విధంగా ట్వీట్ చేశారు. కమ్యూనిస్టు భావజాలం ఉన్న మమ్దానిని గెలిపిస్తే, నగరానికి కనీస అవసరాలకు సరిపోయేంత నిధులు మాత్రమే ఇస్తానంటూ ఆయన ట్వీట్ చేశారు. ట్రంప్ మాటలను లెక్క చేయని ఓటర్లు మమ్దానిని గెలిపించారు. తద్వారా మమ్దాని న్యూయార్క్ రాజకీయ యవనికపై కొత్త చరిత్రను లిఖించారు.జొహ్రాన్ మమ్దాని మొదటి నుంచి ప్రచారంలో ముందున్నారు. తన దూకుడుతో రిపబ్లికన్ అభ్యర్థి కర్టిస్ స్లివా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ న్యూయార్క్ గవర్నర్ ఆండ్రూ కుఓమోలను ఓడించారు. దీనికి ముందు డెమోక్రటిక్ ప్రాథమిక ఎన్నికల్లోనే కుఓమోనుమమ్దాని ఓడించారు. తన ఎన్నికల ప్రచారంలో పలు హామీలతో మమ్దాని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా పనిచేసే వర్గాలకు జీవన వ్యయాన్ని తగ్గించడం నా తమ మొదటి బాధ్యత అని ప్రకటించారు. పెరుగుతున్న ఇళ్ల అద్దెలు, ఆహార ధరలు, ఉద్యోగ అస్థిరతలతో బాధపడుతున్న మధ్యతరగతి,కార్మిక వర్గానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నిధులు ఎలా సమకూర్చుతారని ప్రశ్నించినప్పుడు మమ్దాని ఇలా సమాధానం చెప్పారు. 'ప్రతి వనరును వినియోగించి, న్యూయార్క్ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం నా ప్రాధాన్యత. ప్రభుత్వ ఖర్చు ఎక్కడ పెరగాలి, ఎక్కడ తగ్గాలి అనే స్పష్టమైన ఆర్థిక ప్రణాళిక తమ వద్ద ఉంది' అని పేర్కొన్నారు.



**డొనాల్డ్ ట్రంపప్ పై కీలక కామెంట్స్ :** తన విజయాన్ని ఉద్దేశించిన ఆయన 30 నిమిషాల పాటు ప్రసంగించారు. అమెరికాను మోసం చేస్తున్న ట్రంప్ను ఓడించే మార్గాన్ని న్యూయార్క్ సిటీ చూపించిందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకోవాలని ట్రంప్కు హితవు పలికారు. అందరినీ కలుపుకొని ట్రంప్ ముందుకు సాగితేనే అమెరికా వికాసం సాధ్యమవుతుందన్నారు. ట్రంప్ లాంటి బిలియనీర్లు పన్నులను ఎగవేస్తున్నారంటే, పన్ను మినహాయింపులను దుర్వినియోగం చేస్తున్నారంటే అందుకు కారణం అవినీతే అని జొహ్రాన్ ఆరోపించారు. అవినీతిని అంతం చేస్తానని ఈసందర్భంగా ఆయన శపథం చేశారు. తాను చెబుతున్న ఈ నాలుగు విషయాలను గుర్తుంచుకోవాలని ట్రంప్కు సూచించారు. తనకు ఈ విజయాన్ని అందించిన న్యూయార్క్ సిటీ నవతరానికి జొహ్రాన్ థ్యాంక్స్ చెప్పారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం లభించినందు వల్లే రాజకీయ వారసత్వ పరంపరను వేళ్లతో సహా పెకిలించగలిగానని పేర్కొన్నారు. జొహ్రాన్ మమ్దాని వ్యాఖ్యలపై తన సొంత సోషల్ మీడియా కంపెనీ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ స్పందించారు. "అయితే అది మొదలైందన్న మాట" అని పేర్కొంటూ అమెరికా ప్రెసిడెంట్ ఒక పోస్ట్ పెట్టారు.

**ట్యాక్సీ డ్రైవర్తో కలిసి నిరాహార దీక్ష చేశా :** తాను సాధించిన ఈ విజయం న్యూయార్క్లోని ట్యాక్సీ డ్రైవర్లు, వంట మనుషులకూ చెందుతుందని జొహ్రాన్ తెలిపారు. రిచర్డ్ అనే ట్యాక్సీ డ్రైవర్తో కలిసి తాను 15 రోజుల పాటు సిటీ హాల్‌వద్ద నిరాహార దీక్షచేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అదే సిటీ హాల్లో నిలబడి తానుమాట్లాడుతున్నాననిఆయన చెప్పారు. ఎన్నికల ప్రచారం క్రమంలో తాను కిరాణా దుకాణాల నిర్వాహకుల నుంచి నర్సుల దాకా అన్ని రకాల పనులు చేసుకునే వారిని కలిశా 'ఈ నగరం మీదే, ఈ ప్రజాస్వామ్యం కూడా మీదే' అని జొహ్రాన్ పేర్కొన్నారు.





**ప్రధాన ప్రత్యర్థిని కలిసిన జొహ్రాన్:** న్యూయార్క్ సిటీ మేయర్గా ఎన్నికైన వెంటనే జొహ్రాన్ తన ప్రధాన ప్రత్యర్థి ఆండ్రూ క్యుయోమోను కలిసి అభినందించారు. వ్యక్తిగత జీవితంలో ఆండ్రూకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఆండ్రూ పేరును ఈ రాత్రి తర్వాత ఇక ఉచ్ఛరించనని, ఆయనపై విమర్శలు చేయనన్నారు.తాను సంకుచిత రాజకీయాలను చేయదల్చుకోలేదని జొహ్రాన్ స్పష్టం చేశారు. కొత్త రాజకీయాలు, కొత్త మార్పు, జీవన సౌలభ్యం కలిగిన న్యూయార్క్ సిటీని కోరుకునే వాళ్లంతా తనకు ఓట్లు వేశారని తెలిపారు. వచ్చే సంవత్సరం జనవరి 1న న్యూయార్క్ మేయర్గా ప్రమాణ స్వీకారం చేస్తానని వెల్లడించారు.

జొహ్రాన్.. తాను ఎన్నికయితే అద్దెలను తగ్గిస్తానని, పిల్లల సంరక్షణను, మెట్రో బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని సౌకర్యం కల్పిస్తానని, నగరంలో ప్రభుత్వమే నిర్వహించే కూరగాయల దుకాణాలని ఏర్పాటు చేస్తానని వాగ్ధానం చేశాడు. దాంతో పాటూ న్యూయార్క్ లోకి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అడుగుపెడితే అరెస్ట్ చేయిస్తానని సంచలన వాగ్దానం చేశారు. ఇజ్రాయెల్ వెలుపల అత్యధికంగా యూదులు నివసించేది న్యూయార్క్ లోనే.పాలస్తీనాకు బహిరంగంగా మద్దతు ఇవ్వడమే కాక.. ఇజ్రాయెల్‌పై తన కోపాన్ని కూడా ప్రదర్శించారు. ఇలా ఓ వైపు సామాన్యుల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ, అంతర్జాతీయ నీతి వైపు గొంతెత్తి మాట్లాడడం వల్లనే ఇతను ప్రస్తుతం అక్కడ మేయర్ ఎన్నికల్లో ఫేవరెట్ కంటెస్టెంట్ గా అయ్యారు. ముఖ్యంగా అక్కడి యువ తరానికి బాగా నచ్చారు. అతను ముస్లిం అనీ, జీహాదీ అని, అతను గెలిస్తే యూదులకు భద్రత వుండదనీ ప్రత్యర్థులు ఎంతలా ప్రచారం చేసినా.. మత, జాతి తారతమ్యాలు లేకుండా యువత అతనికి మద్దతుగా పోటెత్తింది. అతనికి మద్దతుగా వేలమంది వాలంటీర్లు న్యూయార్క్ వీథుల్లో ప్రచారం చేశారు.జోహ్రాన్ మామ్దానీ డెమొక్రాటిక్ పార్టీ తరపునే అభ్యర్థి అయినా ఆ పార్టీ నుంచే అతనికి మద్దతు లేదు. ట్రంప్ దుందుడుకు, అప్రజాస్వామిక విధానాలను ఎదిరించడంలో అలసత్వం చూపిస్తున్నారని కోపంతో వున్నారు. వారు ట్రంపును నేరుగా ఢీకొనే నాయకుడిగా జొహ్రాన్ మమ్దానీని చూస్తున్నారు. న్యూ యార్క్ అమెరికాలో ఒక నగరమే కావచ్చు.. కానీ దాని బడ్జెట్ చాలా చిన్న దేశాల బడ్జెట్ కంటే ఎక్కువ. దీని కారణంగా ఒక్కడి మేయర్ గా జోహ్రాన్ ఎన్నిక.. తర్వాత అతని పాలసీల విజయం అమెరికా భవిష్యత్తుకు బాట కావచ్చు. ఈ చిరు ఆశతో అమెరికా ఎంతో ఆశగా ఈ ఎన్నిక వైపు చూస్తోంది.

**జొహ్రాన్‌తల్లి సూపర్ డూపర్ డైరెక్టర్..:** జొహ్రాన్ తల్లి మీరా నాయర్ భారత్‌లో సూపర్ డూపర్ డైరెక్టర్. 1988లో 'సలామ్ బాంబే' సినిమాతో దర్శకత్వంలో అడుగుపెట్టారు. మురికివాడల్లో చిన్నారులు, బాల కార్మికుల జీవితాలకు అద్దం పట్టిన ఆ సినిమా అంతర్జాతీయంగా గుర్తింపు సాధించింది. ఆస్కార్ అకాడమీ అవార్డులు, బాఫ్టా, గోల్డెన్ గ్లోబ్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు నామినేట్ అయ్యింది. 'మిస్సిస్సీపీ మసాలా', 'ది నేమ్‌సేక్', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి చిత్రాలు కూడా ఆమెకు మంచి పేరు తెచ్చాయి.

**బి.వి.రమణ**
**94407 40015**

## నెహ్రూ ప్రసంగం ప్రస్తావన



ఈ మహా నగరంలో ఎప్పటికీ వలసదారులకు అవకాశాలు ఉండి తీరుతాయని జొహ్రాన్ తేల్చి చెప్పారు. న్యూయార్క్ సిటీని నిర్మించింది, బంగారు బాట పట్టించింది వలసదారులే అని ఆయన చెప్పారు. వలసదారులైనా, స్థానికులైనా అందరికీ తాను ప్రేమను పంచుతానన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి సమయంలో (1947 ఆగస్టు 14న) తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఇచ్చిన 'ట్రిస్ట్ విత్ డెస్టినీ' ప్రసంగంలోని పలు వాక్యాలను జొహ్రాన్ చదివి వినిపించారు. "మనం పాత నుంచి కొత్తలోకి అడుగుపెడుతున్నాం. ఒక యుగం ముగిసిపోయి, సుదీర్ఘకాలం పాటు అణచివేతకు గురైన దేశపు అంతరాత్మ సరైన ఉచ్ఛారణను పొందుతోంది. ఇది చరిత్రలో అరుదుగా వచ్చే ఘట్టం" అని ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచంలో ఒకే ఒక్కడు




- విరాట్ 37వ బర్త్‌డే స్పెషల్
- విరాట్ క్రియేట్ చేసిన 7రికార్డులు

భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బుధవారం (నవంబర్ 05) 37వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. కోహ్లీ నవంబర్ 5, 1988న దిల్లీలో జన్మించాడు. అతడి తండ్రి చిన్నతనంలోనే అతడికి బ్యాట్ ఇచ్చి ప్రోత్సహించాడు. అతను అండర్-19 ప్రపంచ కప్లో ఆడి భారతదేశాన్ని విజయపథంలో నడిపించి, టీమ్ఇండియాలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. అప్పటి నుంచి, విరాట్ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. పుట్టినరోజు సందర్భంగా విరాట్ కెరీర్లో **పలు రికార్డులపై ఓ లుక్కేద్దాం!**

పాకిస్థాన్పై వీరోచిత ఇన్నింగ్స్ భారత్- పాకిస్థాన్ మధ్య 20 ప్రపంచ కప్ 2022 మ్యాచ్ అక్టోబర్ 23, 2022న మెల్బోర్న్లో జరిగింది. ఈ మ్యాచ్లో, మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా 31 పరుగులకే నాలుగు కీలకమైన వికెట్లు కోల్పోయింది. ఆ మ్యాచ్లో కోహ్లీ ఇన్నింగ్స్ ఆడాడు. 82 పరుగులు చేసి, భారత జట్టును గెలిపించాడు. తన కెరీర్లో అత్యుత్తమ ఇన్నింగ్స్లో ఇది ఒకటి.

ఏకైక క్రికెటర్ : విరాట్ సుదీర్ఘ కెరీర్లో ప్రపంచంలోనే ఏ క్రికెటర్ సాధించని ఓ అద్భుతమైన ఘనత సాధించాడు. ఐసీసీ ఆల్టైమ్ ర్యాంకింగ్స్లో మూడు ఫార్మాట్లలోనూ 900ం రేటింగ్స్ అందుకున్న ఏకైక క్రికెటర్గా వరల్డ్ రికార్డు సాధించాడు. మరే ఇతర ప్లేయర్ కూడా మూడు ఫార్మాట్లలో ఈ ఘతన అందుకోలేదు. విరాట్ టెస్టుల్లో 937, వన్డేలో 909, టీ20ల్లో 909 రేటింగ్స్ సాధించాడు.

**అద్భుతమైన కెరీర్** : విరాట్ కోహ్లీ కెరీర్లో అరుదైన రికార్డులు ఎన్నో సాధించాడు. 2008లో ఇంటర్నేషనల్ క్రికెట్లో అడుగుపెట్టిన అతడు టీమ్ఇండియా తరపున 123 టెస్టులు, 305 వన్డేలు 125 టీ20లు ఆడాడు. ఇందులో టెస్ట్ క్రికెట్లో 30 సెంచరీలతో సహా 9,230 పరుగులు చేశాడు. వన్డేల్లో 14,255 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు బాదిన రికార్డు విరాట్ పేరిటే ఉంది. 51 సెంచరీ నమోదు చేశాడు. 20ల్లో 4,188 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ కూడా పూర్తి చేశాడు. ఓవరాల్గా 82 సెంచరీలు బాదాడు.తన 37వ పుట్టినరోజు సందర్భంగా విరాట్ కోహ్లీ 37 కీలక రికార్డులు టెస్టుల్లో అత్యధిక డబుల్ సెంచరీలు: 7 డబుల్ సెంచరీలు టెస్ట్ కెప్టెన్గా అత్యధిక డబుల్ సెంచరీలు: 7 డబుల్ సెంచరీలు భారతదేశం అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్: 68 మ్యాచ్లో 40 విజయాలుస్వదేశంలో టెస్టులో అత్యధిక విజయ శాతం: 77.41టెస్టుల్లో పరుగులు: 9230 పరుగులు, 123 మ్యాచ్లో సగటు 46.85 అంతర్జాతీయ క్రికెట్లో మూడవ అత్యధిక పరుగులు: 553 మ్యాచ్లో 27,673 పరుగులు ఓ దశాబ్ద కాలంలో అత్యధిక అంతర్జాతీయ పరుగులు: 2010-2019 వరకు 20,000ం పరుగులు వన్డే ఛేజింగ్లో అత్యధిక సెంచరీలు: 28 సెంచరీలు వన్డే ఛేజింగ్లో సగటు : 65.5,వన్డేల్లో వేగంగా 14,000 పరుగులుఐసిసి వన్డే ప్రపంచ కప్లో అత్యధిక పరుగులు (సింగిల్ ఎడిషన్): 2023లో 765 పరుగులు 20 అంతర్జాతీయ మ్యాచ్లలో 4000 పరుగులు అందుకున్న తొలి ఆటగాడు లలో భారతదేశం తరపున అత్యధిక పరుగులు: 13,543 పరుగులుప్రపంచ కప్లలో అత్యధిక పరుగులు: 1,292 పరుగులు, లలో అత్యధిక 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు (7 సార్లు),అన్ని ఫార్మాట్లలో నంబర్ 1 ర్యాంకింగ్: ఏకైక భారతీయుడు,కెప్టెన్గా అండర్-19 ప్రపంచ కప్ విజయం: 2008, టోర్నమెంట్ విజయాలు: 5,ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరపున అత్యధిక పరుగులు: 747 పరుగులు

వేగవంతమైన సెంచరీ (ఇండియన్): ఆస్ట్రేలియాపై 100, 52 బంతులు, క్రికెట్లో అత్యధిక సెంచరీలు: 51,అంతర్జాతీయ క్రికెట్లో రెండో అత్యధిక సెంచరీలు: మొత్తం 82 సెంచరీలు, లో అత్యధిక పరుగులు: 8661 పరుగులు,లో అత్యధిక 50ం పరుగులు: 71,ఐపీఎల్లో అత్యధిక ఫోర్లు: 771,ఐపీఎల్ ఐపీఎల్లో ఆర్సీబీ తరపున అత్యధిక సిక్సర్లు: 296,ఐపీఎల్ సీజన్లో అత్యధిక పరుగులు: 973,వరుసగా మూడు ఐపీఎల్ సీజన్లలో 600ం పరుగులు చేసిన మూడో ఆటగాడు: 2023, 2024, 2025,ఐపీఎల్ సీజన్లో గెలిచిన మ్యాచ్లలో అత్యధికంగా 50ం పరుగులు: 8 సార్లు,ఐపీఎల్లో ఒకే జట్టు తరపున అత్యధిక మ్యాచ్లు: 267 మ్యాచ్లు (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)

ఐపీఎల్లో ఒకే జట్టు తరపున అన్ని సీజన్లలో ఆడాడు: ఆర్సీబీ తరపున 18 సీజన్లు,అన్ని ఫార్మాట్లలో క్రికెట్లో 26,000ం పరుగులు,అంతర్జాతీయ క్రికెట్లో 300ం క్యాచ్లు మూడుసార్లు ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు (2017, 2018, 2023),2010 నుంచి 2020 వరకు ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది డికేడ్ అవార్డు అంతర్జాతీయ క్రికెట్లో 69 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు అంతర్జాతీయ క్రికెట్ (21) టెస్ట్20 అంతర్జాతీయ క్రికెట్కు విరాట్ గుడ్ బై 2024 20 ప్రపంచ కప్ విజయం తర్వాత విరాట్ కోహ్లీ 20 అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. మే నెలలో టెస్ట్ క్రికెట్కు కూడా రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. ఇప్పుడు అతను భారతదేశం తరపున ప్రత్యేకంగా ఫార్మాట్లో ఆడుతున్నాడు. ఇటీవల అతను ఆస్ట్రేలియాలో, ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లో ఆడాడు. నవంబర్లో ఉంది.

# మోడీని కలిసిన మహిళా క్రికెట్ జట్టు



న్యూఢిల్లీ: చరిత్రలో తొలిసారిగా ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్పు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం సాయంత్రం 6 గంటలకు కలవనున్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన 'నారీ శక్తి'ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించిన సంగతి తెలిసిందే.

ఢిల్లీలో ఘన సన్మానం :ముంబైలోని డీ వై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం సాధించి, కప్పు కైవసం చేసుకున్న అనంతరం, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు నేడు ఢిల్లీకి చేరుకుంది ఈమేరకు ప్రపంచకప్ విజేతలను ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా ఆహ్వానించింది. ప్రధాని మోదీ స్వయంగా క్రీడాకారిణులతో ముచ్చటించి, వారిని ఘనంగా సత్కరించనున్నారు. భారత జట్టు విజయం సాధించిన క్రమంలో ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 ఫైనల్స్లో భారత జట్టు అద్భుతమైన విజయం సాధించింది. టోర్నమెంట్ అంతటా క్రీడాకారిణులు చూపించిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, అసాధారణమైన సమన్వయం దేశానికి గర్వకారణం" అని కొనియాడారు.

యువతకు స్ఫూర్తి : ప్రధానమంత్రి మోదీ ఈ విజయం కేవలం క్రీడా మైదానానికే పరిమితం కాదని, ఇది యావత్ దేశంలోని లక్షలాది మంది యువతకు, ముఖ్యంగా బాలికలకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇది కేవలం ఒక కప్ గెలవడం మాత్రమే కాదు. ఇది భారతదేశంలోని నారీశక్తి పెరిగిన ఆత్మవిశ్వాసానికి, బలానికి ప్రతీక. మన గ్రామాలు, చిన్న పట్టణాల నుంచి వచ్చిన ఈ కూతుళ్లు క్రీడలను స్వీకరించడానికి భవిష్యత్తు ఛాంపియన్లను ప్రేరేపిస్తారు అంటూ నరేంద్ర మోదీ తెలిపారు.చాలా మంది క్రీడాకారిణులు చిన్న ప్రాంతాలు, సాధారణ కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చినవారే అని ప్రధాని గుర్తు చేస్తూ, వారి తల్లిదండ్రులను కూడా ఆయన ప్రశంసించిన సంగతి తెలిసిందే.

చారిత్రక ఘట్టం : మహిళల క్రికెట్లో భారత్కు ఇదే తొలి ఐసీసీ టైటిల్ కావడంతో, ఈ విజయాన్ని దేశం మొత్తం ఉద్విగ్నంగా, చారిత్రక ఘట్టంగా భావించింది. గతంలో పురుషుల జట్టు 1983లో ప్రపంచకప్ గెలవడం దేశ క్రికెట్కు ఒక టర్నింగ్ పాయింట్గా నిలిచిన విధంగానే, ఈ విజయం కూడా భారత మహిళల క్రికెట్కు ఒక 'గోల్డెన్ చాప్టర్'అవుతుందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలో భారత జట్టు అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా, బీసీసీఐ క్రీడాకారిణులు, సహాయక సిబ్బందికి రూ. 51 కోట్ల భారీ నగదు బహుమతిని ప్రకటించింది.

# అర్జున్ శుభారంభం




టైటిల్ ఫేవరెట్స్లో ఒకరైన భారత నంబర్వన్, ప్రపంచ ఆరో ర్యాంకర్ ఇరిగేశి అర్జున్ ప్రపంచకప్ చెస్ టోర్నీలో శుభారంభం చేశాడు. తొలి రౌండ్లో 'బై' పొంది నేరుగా రెండో రౌండ్ ఆడుతున్న తెలంగాణ గ్రాండ్మాస్టర్ అర్జున్ తొలి గేమ్లో గెలుపొందాడు. బల్గేరియా గ్రాండ్మాస్టర్ పెట్రోవ్ మార్టిన్తో మంగళవారం జరిగిన తొలి గేమ్లో నల్లపావులతో ఆడుతూ అర్జున్ 37 ఎత్తుల్లో విజయం సాధించాడు. పెట్రోవ్తో నేడు జరిగే రెండో గేమ్ను అర్జున్ 'డ్రా' చేసుకుంటే మూడో రౌండ్కు అర్హత సాధిస్తాడు. భారత ఇతర గ్రాండ్మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద, పెంటేల హరికృష్ణ, దీప్తాయన్ ఘోష్, విదిత్ సంతోష్ గుజరాతి, కార్తీక్ వెంకటరామన్, అరవింద్ చిదంబరం, నిహాల్ సరీన్, ఇనియన్, కార్తికేయన్ మురళీ, ఎస్ఎల్ నారాయణన్, ప్రాణేశ్, రౌనక్ సాధ్వాని తమ ప్రత్యర్థులతో జరిగిన రెండో రౌండ్లోని తొలి గేమ్ను 'డ్రా' చేసుకున్నారు. భారత్కే చెందిన మరో గ్రాండ్మాస్టర్ ప్రణవ్ తన ప్రత్యర్థి టారీ ఆర్యన్ (నార్వే)పై 41 ఎత్తుల్లో గెలుపొందగా... సూర్యశేఖర గంగూలీ (భారత్) 37 ఎత్తుల్లో మాక్సిమి లాగ్రెవ్ (ఫ్రాన్స్) చేతిలో, అరోణ్యక్ ఘోష్ (భారత్) 30 ఎత్తుల్లో లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడిపోయారు. గుకేశ్-నొగెర్బెక్ కాజీబెక్ (కజకిస్తాన్) గేమ్ 84 ఎత్తుల్లో... ప్రజ్ఞానంద-తెమూర్ కుయ్బొకరోవ్ (ఆస్ట్రేలియా) గేమ్ 60 ఎత్తుల్లో... దీప్తాయన్ ఘోష్-నెపోమ్నిషి (రష్యా) గేమ్ 30 ఎత్తుల్లో... విదిత్-ఓరో ఫాస్టినో (అర్జెంటీనా) గేమ్ 28 ఎత్తుల్లో... కార్తీక్ వెంకటరామన్-అరవింద్ గేమ్ 55 ఎత్తుల్లో... నిహాల్ సరీన్-స్టామాటిస్ (గ్రీస్) గేమ్ 90 ఎత్తుల్లో... పెంటేల హరికృష్ణ-అర్సెని నెస్తోరోవ్ (రష్యా) గేమ్ 30 ఎత్తుల్లో... ఇనియన్-నుగుయెన్ థాయ్ డాయ్ వాన్ (చెక్ రిపబ్లిక్) గేమ్ 45 ఎత్తుల్లో... కార్తికేయన్ మురళీ-ఇదానీ (ఇరాన్) గేమ్ 76 ఎత్తుల్లో... నారాయణన్-విటియుగోవ్ (ఇంగ్లండ్) గేమ్ 57 ఎత్తుల్లో... ప్రాణేశ్-దిమిత్రిజ్ కొలార్స్ (జర్మనీ) గేమ్ 34 ఎత్తుల్లో... రౌనక్-రాబర్ట్ హొవ్హానిసియన్ (అర్మేనియా) గేమ్ 67 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిశాయి.

# స్లమ్ నుంచి స్వర్ణం:సన్నీ ఫుల్మాలి విజయం

పూణేలోని లోహెగావ్కు చెందిన 17 ఏళ్ల రెజ్లర్ సన్నీ సుభాష్ ఫుల్మాలి, దృఢ సంకల్పం మరియు కృషి ఎలా విజయానికి దారితీస్తాయో చెప్పడానికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచాడు. ఒక గుడిసెలో నివసిస్తున్నప్పటికీ మరియు పరిమిత ఆర్థిక వనరులు కలిగిన కుటుంబం నుండి వచ్చినప్పటికీ - అతని తండ్రి ఎద్దుతో జీవిస్తున్నాడు మరియు అతని తల్లి సూదులు మరియు దారం అమ్ముతుంది. ఇటీవల బహ్రెయిన్లో జరిగిన ఆసియా యూత్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో ఫుల్మాలి 60 కిలోల బరువు విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది.బీడ్కు చెందిన ఈ కుటుంబం పదిహేను సంవత్సరాల క్రితం పూణేకు వెళ్లి నగర శివార్లలో ఉన్న లోహెగావ్లోని బహిరంగ ప్రదేశంలో తాత్కాలిక ఇంటిని నిర్మించింది. ఇటీవల ముగిసిన ఛాంపియన్షిప్లో అతని అద్భుతమైన విజయాన్ని విస్తృతంగా ప్రశంసిస్తున్నారు మరియు హైలైట్ చేస్తున్నారు.అతని భార్య మరియు ముగ్గురు పిల్లలతో కూడిన అతని కుటుంబం ఆ గుడిసెలో నివసించింది మరియు సుభాష్ ఒక ఎద్దుతో ఇంటింటికీ వెళ్లడం ప్రారంభించాడు. సుభాష్ కుస్తీ అంటే చాలా ఇష్టం, అతని తండ్రి కూడా ఒక రెజ్లర్ కావడంతో, సుభాష్ చాలా చోట్ల కుస్తీ పట్టేవాడు. అయితే, ఎవరో దయతో వారికి నివసించడానికి ఒక గుడిసె ఇచ్చినప్పుడు, వారి ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉండటంతో, సుభాష్ తన ముగ్గురు కుమారులకు అదే శిథిలావస్థలో కుస్తీ నేర్పించడం ప్రారంభించాడు.మూడవ కొడుకు సన్నీ చిన్నప్పటి నుండే తన ఇద్దరు సోదరులతో కలిసి కుస్తీ పట్టడం ప్రారంభించాడు. సన్నీ కుస్తీలో ప్రతిభను గుర్తించిన లోహెగావ్లోని రైబా తాలిమ్కు చెందిన కుస్తీ క్రీడాకారులు సోమనాథ్ మోజ్ మరియు సదా రాఖ్పసారే అతనికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. సన్నీ కుస్తీకి ఆకర్షితుడై, సందీప్ భోండ్వే అతన్ని దత్తత తీసుకుని శిక్షణ ఇచ్చాడు, మరియు అతను ఇటీవల జరిగిన ఆసియా యూత్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో బంగారు పతకం గెలుచుకున్నాడు.సుభాష్ ఫుల్మాలి భారత్తో మాట్లాడుతూ, "మేము బీడ్ జిల్లాలోని అష్టి నుండి వచ్చాము మరియు పదిహేను సంవత్సరాల క్రితం లోహెగావ్లో నివసించడానికి వచ్చాము. నా తండ్రి మరియు తాత రెజ్లర్లు, మరియు మేమందరం కుస్తీ పట్ల చాలా మక్కువ కలిగి ఉన్నాము. నేను మా గుడిసె పక్కన ఉన్న బహిరంగ ప్రదేశంలో ఒక కుస్తీ అరేనాను సృష్టించాను మరియు పిల్లలకు కుస్తీ నేర్పించడం ప్రారంభించాను.""నా చిన్న కొడుకు సన్నీని ఇక్కడి రైబా తాలిమ్కి పంపడం మొదలుపెట్టాను. అక్కడి రెజ్లర్లు సన్నీ రెజ్లింగ్ బాగుందని, అతన్ని రెజ్లర్ సందీప్ అప్పా భోండ్వే శిక్షణా కేంద్రానికి పంపమని చెప్పారు. కాబట్టి నేను అతన్ని అక్కడికి తీసుకెళ్లి ఒక సంవత్సరం పాటు అతని ఖర్చులన్నీ భరించాను. నేను పగటిపూట ఎంత డబ్బు సంపాదించినా, దాన్ని దాచుకున్నాను, నా కొడుకు రెజ్లింగ్ శిక్షణకు ఖర్చు చేయడానికి మేము తక్కువ తిన్నాము" అని అతను గుర్తు చేసుకున్నాడు."ఒక సంవత్సరం తర్వాత, రెజ్లర్ సందీప్ అప్పా అతని రెజ్లింగ్ నైపుణ్యాలను ఇష్టపడ్డాడు మరియు అతని ఖర్చులన్నింటినీ భరించాడు. మా జీవనోపాధి ఎద్దులతో పనిచేయడంపై




ఆధారపడి ఉంది మరియు ఇటీవల సన్నీ మ్యాచ్లు ఆడినప్పటికీ, మేము ఒక్కటి కూడా చూడలేకపోయాము. అతని రెజ్లింగ్ కోచ్లు వచ్చి అతను ఆసియా క్రీడలలో బంగారు పతకం గెలుచుకున్నాడని మాకు చెప్పారు. అతను మేము అతని కోసం కన్న కలను నెరవేర్చాడు మరియు ఇప్పుడు అతను ఒలింపిక్స్లో పోటీ పడటం చూడాలనుకుంటున్నాము. అదే మా ఏకైక కల" అని సుభాష్ అన్నారు.సన్నీ తల్లి ఇలా అన్నారు, "మాకు సొంత ఇల్లు లేదుబీ మేము లోహెగావ్లోని ఈ గుడిసెలో భూమి యజమాని అనుమతితో నివసిస్తున్నాము. సన్నీ తండ్రికి రెజ్లింగ్ అంటే చాలా మక్కువ ఉంది మరియు అతని కొడుకులకు ఇక్కడే నేర్పించాడు. సన్నీ ఏ విజయం సాధించాడంటే అది అతని కోచ్ సందీప్ అప్పా భోండ్వే వల్లే, అతను అతన్ని దత్తత తీసుకుని ఇంత దూరం తీసుకువచ్చాడు. మా ఆర్థిక పరిస్థితి చాలా కష్టంబీ మేము సూదులు మరియు దారాలు అమ్మడం ద్వారా జీవనం సాగించాలి.""మా కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నేను, నా అన్నయ్యలు అక్కడే కుస్తీ నేర్చుకున్నాం. కోచ్ సందీప్ భోండ్వే నన్ను దత్తత తీసుకుని తన శిక్షణ కేంద్రంలో ఉంచుకున్నాడు, అక్కడే ఆయన నాకు కుస్తీ నేర్పించడం మొదలుపెట్టారు. నేను కూడా నా చదువును కొనసాగిస్తున్నాను మరియు ప్రస్తుతం 10వ తరగతిలో ఉన్నాను.""జాతీయ స్థాయిలో పోటీ పడిన తర్వాత, నేను ఆసియా యూత్ గేమ్స్కు ఎంపికయ్యాను, ఇటీవల బహ్రెయిన్లో జరిగిన ఆసియా గేమ్స్లో, ఇరాక్, ఇరాన్, జపాన్ మరియు కొరియా వంటి దేశాల ఆటగాళ్లతో కుస్తీ పడ్డాను. నా చివరి మ్యాచ్ ఇరానియన్ రెజ్లర్తో జరిగింది, నేను గెలిచి బంగారు పతకాన్ని సాధించాను. బంగారు పతకం గెలిచిన తర్వాత నేను చేసిన మొదటి కాల్ నా కోచ్ సందీప్కి. నేను మొదట భోండ్వేకు ఫోన్ చేసి, ఆపై నా తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అందించాను, వారు ఫోన్లో ఏడవడం ప్రారంభించారు. ఇప్పుడు ఒలింపిక్స్లో పాల్గొనడమే నా కల" అని ఆయన అన్నారు.

# భారత్ స్క్వాడ్: ఛెత్రి లేడు



బంగ్లాదేశ్తో జరిగే అసంబద్ధమైన ఆసియా కప్ క్వాలిఫయర్స్ మ్యాచ్కు భారత ఫుట్బాల్ జట్టు ప్రధాన కోచ్ ఖలీద్ జమీల్ బుధవారం 23 మంది ప్రాబబుల్స్ను ప్రకటించారు మరియు టాలిస్మాన్ స్ట్రైకర్ సునీల్ ఛెత్రి పేరు జాబితాలో లేదు. ఈ మ్యాచ్ నవంబర్ 18న ఢాకాలో జరగాల్సి ఉంది. గత నెలలో మార్గోవాలో సింగపూర్తో జరిగిన మ్యాచ్లో (1-2) ఓడిపోయిన తర్వాత 2027లో సౌదీ అరేబియాలో జరగనున్న ప్రధాన టోర్నమెంట్లో బెర్త్ కోసం భారత్ ఇప్పటికే పోటీలో లేదు. గురువారం బెంగళూరులో ప్రారంభమయ్యే జాతీయ శిబిరానికి తరువాత మరిన్ని మంది ఆటగాళ్లను చేర్చే అవకాశం ఉందని తెలిసింది.

## నిర్మాతగా నాకు ఎంతో సంతృప్తిని కలిగించిన "ది గర్ల్ ఫ్రెండ్" - అల్లు అరవింద్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహి స్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ - నిర్మాతగా ఎన్నో సినిమాలు చేశాను, చేస్తున్నాను. సినిమాల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించాను. అందులో దాపరికం లేదు. అయితే "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ద్వారా నేను సంపాదించాలనుకున్నది డబ్బు కాదు. సంతృప్తి. ఈ సినిమా నిర్మించాననే విషయం ఎంతో సంతృప్తినిస్తోంది. మనకు తెలిసిన కొన్ని చెప్పలేని నిజాలను సినిమా మాధ్యమం ద్వారా చెప్పాలి అనే ఫీల్ ఈ కథ విన్నప్పుడు కలిగింది. రాహుల్ లాంటి సున్నిత మనస్కుడు, కమిటెడ్ పర్సన్ మాత్రమే ఇలాంటి సినిమాను రూపొందించగలరు. ఆయన కథ చెబుతున్నప్పుడు ఎంత ఉద్వేగంతో చెప్పారో, సినిమాను కూడా అంతే బాగా తెరకెక్కించారు. ఎన్ని పాటలున్నాయి, ఎన్ని జోక్స్ ఉన్నాయి, ఎంత ఎంటర్ టైన్ మెంట్ ఉంది అని చూసే సినిమా కాదిది. అలా చూస్తే ఈ సినిమా చేయలేం. మన అక్క, చెల్లి, పిన్ని వాళ్ల మనసుల్లో ఏముంటుంది, ఎలాంటి కోర్కెలు ఉంటాయి అనుకుని మూవీ చూడాలి. ది గర్ల్ ఫ్రెండ్ కాకుండా మరో టైటిల్ ఈ సినిమాకు చెప్పమంటే నీ జీవితమంతా నేనే అని చెప్పాలి. అమ్మాయి అబ్బాయి తమ జీవిత భాగస్వామి గురించి ఇలాగే అనుకుంటూ అతి సున్నితంగా సాగే ఈ సినిమా చివరకు అతి ఘాటుగా ముగుస్తుంది. ఈ సినిమా చూశాక చాలామంది ఆ రాత్రి నిద్రపోరు. అంతగా ఈ మూవీ వారిని వెంబడిస్తుంది. ప్రతి ఫ్యామిలీలో ప్రతి పర్సన్ ఈ మూవీలోని కథతో రిలేట్ అవుతారు. తమకు కాకున్నా తమకు తెలిసిన వారికి ఇలా జరిగింది అనుకుంటారు. ఈ సినిమాకు రేటింగ్ ఇవ్వడానికి క్రిటిక్స్ కూడా ఇబ్బంది పడతారు. రశ్మిక మంచి నటి అని తెలుసు. ఈ సినిమాలో జీవించేసింది. దీక్షిత్ పర్ ఫార్మెన్స్ చూసి ఇతను తెలుగులో స్థిరపడతాడు, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించాలి అనిపించింది. వెంటనే నా సినిమాలో చేస్తున్నావు అంటూ చెక్ ఇచ్చాను. ఏ సీన్ చూసినా ఇంతకంటే బాగా చేయలేం అనేంతగా దీక్షిత్ పర్ ఫార్మ్ చేశాడు. విద్య, ధీరజ్ మంచి ఫ్రెండ్స్. ధీరజ్ ను వాళ్ల నాన్న నాకు పరిచయం చేశాడు. ఇండస్ట్రీలో నిర్మాతగా అంత సులువు కాదు అతనే తెలుసుకుంటాడు అనుకున్నా కానీ ఇలా మా గీతా సంస్థతో కలిసి సినిమాలు చేస్తాడని అనుకోలేదు. విద్య నా కూతురు లాంటిది. నా దగ్గరే పెరిగింది. ఈ రోజు మా గీతా ఆర్ట్స్ ను సొంతం చేసుకుంది. ధీరజ్, విద్య, వాసు, ఎస్ కేఎన్..ఇలా నేను ఎంకరేజ్ చేసిన వాళ్లంతా మాతో కలిసి సినిమాలు చేస్తూ గీతా ఆర్ట్స్ ను పచ్చగా ఉంచుతున్నారు. మీడియా కూడా ఈ సినిమాను ఒక బాధ్యతగా ఫీలై ప్రమోట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## మోనాలిసా కథానాయికగా 'లైఫ్' ప్రారంభం



కుంభమేళాలో పూసలమ్ముతూ విశాలమైన కనులతో సోషల్ మీడియా ద్వారా అందరినీ ఆకట్టుకున్న మోనాలిసా తెలుగులో కథానాయికగా మారింది. సాయిచరణ్ హీరోగా వెంగమాంబ క్రియేషనర్స్ బేనర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి లైఫ్ అని టైటిల్ ఫిక్స్ చేశారు. నిర్మాత అంజన్న నిర్మిస్తున్న ఈ సినిమాకి శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్నారు. లైఫ్ సినిమా బుధవారం నాడు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా ప్రారంభమైంది. సీనియర్ నేత గుత్తా సుఖేందర్ రెడ్డి పూజతో లైఫ్ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు సురేష్ క్లాప్ కొట్టగా, నిర్మాత డీఎస్ రావ్ కెమెరా స్విచ్ఛాన్ చేయగా శివన్నారాయణ గౌరవ దర్శకత్వం వహించారు. మోనాలిసా మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు రావడం చాలా ఆనందంగా వుంది. నాతో తెలుగు సినిమా చేయడం చెప్పలేని ఆనందంగా ఉంది. ఇప్పుడు తెలుగు రాదు కానీ తెలుగు త్వరలో నేర్చుకుంటా, హీరోయిన్‌గా చేస్తున్న లైఫ్ సినిమా అందరికీ మంచి లైఫ్ ఇస్తుందని భావిస్తున్నాను. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు.

## యువ హీరోలు ముఖ్య అతిథులుగా ప్రేమిస్తున్నా ప్రీ రిలీజ్

వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో మద్రి రవికుమార్ నిర్వాహణలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లుగా నటించారు. ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను చిత్ర యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులలతో పాటు యువ హీరోలు పూరి ఆకాష్, రోషన్ కనకాల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో



రోషన్ కనకాల మాట్లాడుతూ... ఒక సినిమా విడుదల తేది వరుకు వచ్చింది అంటే దాని వెనక ఉన్న కష్టాలు నాకు తెలుసు. ప్రేమిస్తున్నా అందరి ఆశీస్సులతో నవంబర్ 7న విడుదల కానుంది, సాత్విక్ నటన చాలా బాగుం టుంది, డెబ్యూ హీరోలా కాకుండా బాగా చేసాడు. మూవీ యూనిట్ అందరికి బెస్ట్ విషెస్ తెలిపారు. పూరి ఆకాష్ మాట్లాడుతూ... హీరో సాత్విక్ తనకు తమ్ముడిలాంటివాడని, చిన్నప్పటి నుండి సాత్విక్ చైల్డ్ యాక్టర్‌గా ఎదిగి, ఇప్పుడు హీరోగా తన మొదటి సినిమా చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని చెప్పారు. సాత్విక్ ఎన్నో ఆడిషన్లు ఇచ్చి, తన సొంత కష్టం మీద ఎదిగాడని, అతను ఒక నిజమైన నటుడని ప్రశంసించారు. 'ప్రేమిస్తున్నా' టీజర్, పాటలు చూసినప్పుడు సాత్విక్ నటన సినిమాకు ప్రధాన ఆకర్షణ అని, అతని నటన కోసమే సినిమా చూడాలనిపిస్తుందని అన్నారు. దర్శకుడు భనుకి, నిర్మాత కనకదుర్గారావుకి ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రేమిస్తున్నా చిత్రం నుండి ఇటీవల సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నా, మరియు చిత్ర ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు.

## డాల్బీ ఆట్మాస్ సౌండ్ తో స్టన్నింగ్ గా 'శివ'



కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులని తిరగ రాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4కె డాల్బీ ఆట్మాస్ లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ సమ క్షంలో శివ రీరిలీజ్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో కింగ్ నాగార్జున, దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ పాల్గొన్నారు. అద్భుతమైన 4కె విజువల్స్, డాల్బీ ఆట్మాస్ సౌండ్ తో ట్రైలర్ అదిరి పోయింది. ప్రతి సీన్‌లో టెన్షన్, ఎమోషన్ ఆడియన్స్‌ని కట్టిపడేసింది. ట్రైలర్ చివర్లో నాగర్జున సైకిల్ చైన్ లాగిన సీన్ గూస్బంప్స్ క్రియేట్ చేసింది. శివ మ్యాజిక్‌ని 4కె డాల్బీ ఆట్మాస్‌లో థియేటర్స్‌లో చూడాలనే ఎక్సయిట్మెంట్ ట్రైలర్ మరింతగా పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కింగ్ నాగార్జున మాట్లా డుతూ... ఎంతో ప్రేమతో వచ్చిన మీ అందరికీ థాంక్యూ. ఈ సినిమాని మీ నాన్నగారు, అమ్మగారు థియేటర్స్‌లో చూసుంటారు. వాళ్ళందరికీ థాంక్యూ. ఇప్పుడు అదే ప్రేమతో మీరు వచ్చారు. మీకు థాంక్యూ. అందరికంటే నా మిత్రుడు రామ్ గోపాల్ వర్మకి థాంక్యూ. 36 ఏళ్ల క్రితం నాతో శివ సినిమా తీసి నన్ను పెద్ద స్టార్‌ని చేశారు. పొద్దున్నే సినిమా చూశాను. స్టన్నింగ్ గా అనిపిం చింది. రాము దాదాపు 6 నెలలు చాలా ప్రేమతో ఇష్టపడి ప్రతి సౌండ్ ట్రాక్ ని మళ్లీ ఒరిజినల్ సినిమా చేసినట్టుగా, ఒక మైల్ స్టోన్ గా నిలబెట్టాలని చాలా అద్భుతంగా డిజైన్ చేశాడు. సినిమా చాలా అవుట్ స్టాండింగ్‌గా వచ్చింది. ఇప్పటికి కూడా అంతే స్టన్నింగ్ గా అనిపించింది. ఇప్పుడు ఎందుకు ఇలాంటి సౌండ్ డిజైన్ తో నేను చేస్తున్న సినిమాలు రావడం లేదనిపించింది.

## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో శ్రీవిష్ణు

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీవిష్ణు కథానాయకుడిగా ప్రొడక్షన్ నెం. 39 ని అధికారికంగా ప్రకటించింది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సన్నీ సంజయ్ రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు."ప్రతి యువకుడి కథ"(The Story of Every Youngster) అనే అద్భుతమైన ట్యాగ్ లైన్‌తో ఆవిష్కరించ బడిన ఈ అనౌన్స్ మెంట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా యొక్క ఆలోచనాత్మక మరియు భావోద్వేగాలతో కూడిన ప్రపంచంలోకి ఈ పోస్టర్ ప్రేక్షకులను తీసుకొని వెళుతుంది. తనదైన వినోదాత్మక నటనతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా, అన్ని రకాల భావోద్వేగాలను గొప్పగా పలికించగల సామర్థ్యమున్న నటుడిగా పేరుగాంచిన శ్రీ విష్ణు, ఈ సినిమాలో మరో చిరస్మరణీయ పాత్రకు ప్రాణం పోసేందుకు సిద్ధంగా ఉన్నారు. 'అనగనగా'తో ఓటీటీలో అరంగేట్రం చేసి విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు సన్నీ సంజయ్, మరో గొప్ప కథతో రాబోతున్నారు. సున్నితమైన భావోద్వేగాలతో నిండిన, రోజువారీ జీవితాన్ని నిర్వచించే నిశ్శబ్ద సంఘర్షణలు, ఆశలు మరియు సంతృప్తిలను అన్వేషించే కథతో మరోసారి ప్రేక్షకుల మనసు దోచుకోబోతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రంగా నిర్మిస్తున్నాయి. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం. 39గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా, ఆకర్షణీయమైన కథాకథనాలతో ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించనుంది.



## ప్రణవ్ మోహన్ లాల్ 'డీయస్ ఈరే'

ప్రణవ్ మోహన్ లాల్ కథానాయకుడిగా నటించిన సినిమా 'డీయస్ ఈరే'. మిస్టరీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందింది. 'భూత కాలం', 'భ్రమయుగం' ఫేమ్ రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ సంస్థలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్ శశికాంత్ నిర్మించారు. తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేస్తోంది. మలయాళంలో అక్టోబర్ 31న 'డీయస్ ఈరే' విడుదలైంది. నవంబర్7న పెయిడ్ ప్రీమియర్లతో తెలుగు వెర్షన్ విడుదల చేస్తున్నారు. నవంబర్8న రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తి స్థాయిలో సినిమా విడుదల కానుంది. 'డీయస్ ఈరే' తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. 'డీయస్ ఈరే'ట్రైలర్ చూస్తే... ఓ విలాసవం తమైన భవంతి కనిపిస్తుంది. అందులో ఓ వ్యక్తి మహిళ హెయిర్ క్లిప్ పట్టుకుని కూర్చుంటాడు. ఆ తర్వాత వింత గొంతు ఒకటి వినబడుతుంది. 'ఆకాశం... భూమి... భూడిద అవ్వగా, లోకం కన్నీళ్ల భయంతో నిండుతుంది' అని ట్రైలర్ ముగిసింది. కథ ఏమిటి? అనేది రివీల్ చేయకుండా హారర్, థ్రిల్స్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. మలయాళంలో 'డీయస్ ఈరే'కు సూపర్ హిట్ టాక్ వచ్చింది. వసూళ్లతో పాటు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. కమల్ హాసన్ 'పుష్పక విమానం', 'నాయకుడు' నుంచి ధనుష్ 'రఘువరన్ బీటెక్' వరకు తెలుగులో శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేసిన పరభాషా సినిమాలు భారీ విజయాలు సాధించడంతో పాటు విమర్శ కుల - ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి. ఆ కోవలో 'డియస్ ఈరే' కూడా చేరుతుందని చెప్పవచ్చు.



## 'పెద్ది' ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా మూవీ 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పాత్రకు ప్రాణం పోసేందుకు రామ్ చరణ్ అద్భుతంగా ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఫస్ట్ గ్లింప్స్ పాన్ ఇండియా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్ సింగిల్- చికిరి చికిరి ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ ప్రోమో, దర్శకుడు బుచ్చిబాబు సానా, అకాడమీ అవార్డు విన్నింగ్ కంపోజర్ ఎ.ఆర్. రెహమాన్ పట్ల తనకున్న అభిమానాన్ని, గౌరవాన్ని పంచుకుంటూ, పాట సందర్భాన్ని వివరిస్తూ ప్రారంభమవుతుంది. కొండల మధ్య నివసించే హీరో, ఒక అమ్మాయిని చూసిన వెంటనే ఉప్పొంగే భావోద్వేగం సంగీతంగా, సంబరంగా వెలువడుతుందని సందర్భాన్ని వివరించారు. హీరో అమ్మాయిని 'చికిరి' అని పిలుచుకో వడం ఈ పాటకు ప్రాణం అయింది. రెహమాన్ సృష్టించిన హై వోల్టేజ్ బీట్‌లకు అనుగుణంగా రామ్ చరణ్ తన సిగ్నేచర్ మాస్ డాన్స్ స్టైల్, ఎనర్జీ తో అదరగొట్టారు. ఈ పాటలో చరణ్ హుక్‌స్టెప్ క్షణాల్లో వైరల్ అయ్యింది. నవంబర్ 7న విడుదల కాబోతున్న 'చికిరి చికిరి' లిరికల్ వీడియో కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కాన్సెప్ట్ వీడియోతోనే ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెరిపోయింది. రెహమాన్ సంగీతం, చరణ్ స్టెప్స్, బుచ్చిబాబు మార్క్‌తో ఈ ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 'రాంబాయి నీ మీద నాకు..' సాంగ్ లాంచ్

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను



వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సినిమా నుంచి 'రాంబాయి నీ మీద నాకు..' లిరికల్ సాంగ్ ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్, భూమా మౌనిక చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ - నా కెరీర్‌లో 2.ఓ ఈటీవీ విన్‌లో ఉస్తాద్ అనే షోతో స్టార్ట్ అయ్యింది. ఆ తర్వాత భైరవం, మిరాయ్ లాంటి హిట్ సినిమాలు దక్కాయి. మంచి కంటెంట్‌తో మూవీస్, షోస్ చేస్తూ ఈటీవీ విన్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ గురించి నాకు తెలుసు. రెండేళ్లుగా ఈ టీమ్ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కోసం కష్టపడుతున్నారు. ఒక పల్లెటూరిలో జరిగిన యదార్థ ఘటన ఈ సినిమా. జరగకూడని ఘటన అది. ఇటీవల లిటిల్ హార్ట్స్ అనే ఎంటర్ టైనింగ్ మూవీ చేశారు. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కూడా లైట్ మూవ్ మెంట్స్‌తో వెళ్తూ హెవీ ఎమోషన్‌తో పూర్తవుతుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. అన్ని అవార్డ్స్ ఈ సినిమాకు వస్తాయి. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా సక్సెస్ మీట్‌కు వచ్చి డీటెయిల్డ్‌గా మాట్లాడుతా. జీవితంలో కష్టపడతా, ఎవరినీ మోసం చేయను, బాగా చూసుకుంటా అనే మాటను మౌనికకు ఇచ్చాను. మీరూ మిమ్మల్ని నమ్మి మీతో వచ్చిన వారి చేయిని జీవితంలో వదిలిపెట్టకండి. ఒక ప్రేమ జంటకు జరిగిన అన్యాయాన్ని ఒక ఊరు ఊరంతా బయటకు రాకుండా తొక్కిపెట్టిందంటే అది ఎంత దారుణమైన విషయమో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా రిలీజ్ అయ్యాక డైరెక్టర్ సాయిలుకు బెదిరింపు కాల్స్ వస్తాయి. అప్పుడు నీకు సపోర్ట్‌గా నేనుంటా. ఇలాంటి పాయింట్‌ను డైరెక్టర్ సినిమాగా చేశాడంటే అతనికి హ్యాట్సాఫ్. ఇలాంటి మంచి సినిమాను థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయండి అన్నారు.

## ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌తో "చిరంజీవ" - అనిల్ రావిపూడి

రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఆహా ఒరిజినల్ ఫిల్మ్ "చిరంజీవ". ఈ చిత్రంలో కుషిత కల్లపు హీరోయిన్‌గా నటించింది. డ్రీమ్ లైన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాహుల్ అవుదొడ్డి, సుహాసినీ రాహుల్ నిర్మించారు. అభినయ కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ నెల 7వ తేదీ నుంచి చిరంజీవ సినిమా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ సినిమా ప్రెస్ ప్రీమియర్ షో, ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్



రావిపూడి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ - చిరంజీవ మూవీ కాన్సెప్ట్ గురించి అభి చెప్పాడు. చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. అభి నాకు గౌతమ్ ఎస్ ఎస్ సీ సినిమా టైమ్ నుంచి తెలుసు. ఆ సినిమాలో మంచి రోల్ చేశాడు. నేను అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేశాను. ఆ మూవీ తర్వాత మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. యాక్టర్స్ ను బాగా ఇమిటేట్ చేస్తుంటాడు. కందిరీగ సినిమాకు తెలంగాణ యాసలో డైలాగ్స్ రాసేందుకు అభి హెల్ప్ చేశాడు. అదిరే అభిగా జబర్దస్త్ తో తెలుగు ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు దర్శకుడిగా మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా. రాజ్ తరుణ్ కు కూడా ఈ సినిమా కమ్ బ్యాక్ కావాలని కోరుకుంటున్నా. చిరంజీవ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

## 'జిగ్రీస్' మీరేలే సాంగ్

కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మౌంట్ మెరు పిక్చర్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్ "జిగ్రీస్". హరిష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తాజాగా మీరేలే సాంగ్ లాంచ్ చేశారు. సయ్యద్ కమ్రాన్ ఈ సాంగ్ ని ఫ్రెండ్ షిప్ మెలోడీగా కంపోజ్ చేశారు.



హరీష్ రెడ్డి ఉప్పుల రాసిన లిరిక్స్ ఫ్రెండ్స్ మధ్య ఎమోషన్ ప్రజెంట్ చేశాయి. ఏక్‌నాథ్ వోకల్స్ సాంగ్ ని మరింత టచ్చింగ్ గా మార్చింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ గా అందరికీ కనెక్ట్ అవుతుంది. జిగ్రీస్ ఫ్రెండ్షిప్, క్రేజీ అడ్వెంచర్స్, హిలేరియస్ రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈశ్వరాదిత్య డీవోపీ, కమ్రాన్ మ్యూజిక్, చాణక్య రెడ్డి ఎడిటర్. జిగ్రీస్ నవంబర్ 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·